# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 261 | మంగళవారం 16-09-2025 | పేజీలు : 12 | వెల-3










# మానవీయ కోణంలో పని చేయండి...

# క్షేత్ర స్థాయిలో పర్యటించండి

**డబుల్ ఇంజిన్ సర్కార్.... డబుల్ డిజిట్ గ్రోత్**

**వారసత్వ ఆస్తులను ఆక్రమించే వాళ్ల ఆటలు కట్టించాలి**

**జీఎస్టీ సంస్కరణల ఫలాలు అందరికీ అందాలి**

**నాలుగో కలెక్టర్ల కాన్ఫరెన్స్ తొలి రోజు సమావేశంలో సీఎం దిశా నిర్దేశం - కొత్తగా నియమితులైన కలెక్టర్లకు ప్రజల తరపున అభినందనలు తెలిపిన సీఎం చంద్రబాబు నాయుడు**

**అమరావతిచీఫ్ బ్యూరో, సెప్టెంబర్ 15:** "కలెక్టర్లు, అధికారులు మానవీయ కోణంలో ఆలోచించి నిర?యాలు తీసుకోవాలి. ఆఫీసులో కూర్చొని పేపర్ మీద చూస్తే అంతా చక్కగా ఉంటుంది.. సవ్యంగానే కన్పిస్తుంది. క్షేత్ర స్థాయిలో పర్యటించాలి. వాస్తవాలు గ్రహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. సచివాలయంలోని ఐదో బ్లాకులో సోమవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన రెండు రోజుల కలెక్టర్ల కానారేన్స్ ప్రారంభం అయింది. తొలి రోజున వివిధ అంశాలపై చర్చించారు. జిల్లాల్లో ప్రగతి, సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్షించడంతో పాటు... కేటగిరీల వారీగా శాఖలపై సీఎం సమీక్షించారు. లాజిస్టిక్స్, ఇన్రాౖ స్వఛారేధ్ర, సర్కులర్ ఎకానమీ వంటి అంశాలపై చర్చించారు. సూపర్ సిక్స్, పీ4 అమలు వంటి అంశాల అమలు ఏ విధంగా జరుగుతున్నాయోననే అంశాన్ని కలెక్టర్లకు వివరించారు. నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని, అలాగే జీఎస్డీపీ గ్రోత్ వంటి అంశాలపై సీఎం దిశా నిర్దేశం చేశారు. ఈ సందరరేగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...'

## రోడ్లపై గుంతలు ఉండకూడదు

**గ్రామీణ రహదారులకు కనెక్టివిటీ పెంచాలి**

**కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు ఆదేశం**

**డిసెంబరు కల్లా గుంతల రహిత రోడ్లు: కృష్ణబాబు**

వర్షాకాలంలో కూడా రోడ్లపై గుంతలు ఉండకూడదని సీఎం చంద్రబాబు అధికారులకు నిర్దేశించారు. ఒక వేళ గుంతలు పడితే.. అదే రోజు పూడ్చాలని ఆదేశించారు. రహదారుల పరిస్థితిపై కలెక్టర్ల సదస్సులో సమీక్ష సందరరేగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో రహదారుల పసులు ఏవీ ఆగకూడదని



## చరిత్ర చెరిపేస్తే చెరగదు: విడదల రజని

**ఐదు మెడికల్ కాలేజీలపై మాజీ మంత్రి విడదల రజని ట్వీట్**

**రెండు సంవత్సరాల క్రితం కాలేజీలు ప్రారంభమయ్యాయని వెల్లడి**

**ఇది జగన్ తీసుకున్న చారిత్రక నిర్ణయుమన్న మాజీ మంత్రి**





**బస్తాకు రూ.800 ప్రోత్సాహకం ఇస్తాం**

**అధికారుల పంథా మారనందునే సమస్య**

**యూరియా నియంత్రణపై రైతుల్లో అవగాహన పెంచాలి**

**అవసరమైతే డోర్ డెలివరీ చేస్తాం**

**త్వరలో విధివిధానాలు ఖరారు**

**తురకపాలెం లాంటి ఘటనలు జరక్కూడదు**

**కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి నిర్దేశం**

## యూరియా వదిలేయండి

రాష్ట్రంలో యూరియా కొరత లేనేలేదని సీఎం చంద్రబాబు తేల్చిచెప్పారు. అవసరమైతే డోర్ డెలివరీ చేద్దామన్నారు. అధికార పగ్గాలు చేపట్టాక అన్ని శాఖల్లోనూ అనుసరించాల్సిన విధానపరమైన మార్పులపై స్పష్టత ఇచ్చానని.. కానీ యూరియా విషయంలో అధికారులు తమ పంథా మార్చుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టర్ల సదస్సులో ఆయనీ అంశంపై ప్రత్యేకంగా మాట్లాడారు. అన్ని శాఖలూ గాడిలో పడ్డాయని.. యూరియా సరఫరాపై మాత్రం ముందస్తు ప్రణాళికలు, చర్యలు అమలు చేయకపోవడం వల్ల సమస్యలొచ్చాయని చెప్పారు. యూరియా వినియోగాన్ని తగ్గించేందుకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని.. రైతుల్లో అవగాహన పెంచాలని సూచించారు. 'యూరియా వాడని రైతులకు బస్తాకు రూ.800 చొప్పున ప్రోత్సాహకం ఇస్తాం. పీఎం ప్రణామ్ కింద రాష్ట్రానికి ఇచ్చే సబ్సిడీని రైతులకు ఇచ్చేద్దాం. విధివిధానాలను త్వరలో ప్రకటిస్తాం. రబీ నుంచి ఈ-క్రాప్ విధానం తప్పకుండా అమలు కావాలి. ఈ విధానం ద్వారా ఇప్పటి నుంచే ఎవరెవరు.. ఎంతెంత పంట వేస్తున్నారో గుర్తించి.. అవసరమైన యూరియాను సరఫరా చేద్దాం' అని చెప్పారు. ప్రజలు తినే రకాలనే పండించేలా రైతుల్లో అవగాహన కల్పించాలని.. డిమాండ్-సరఫరాకు తగిన పంటలు పండించేలా కలెక్టర్లు చొరవ తీసుకోవాలని సూచించారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక

**కవిత కొత్త వ్యూహం.. బరిలో మాజీ ఎమ్మెల్యే?**

**మాగంటి గోపీనాథ్ మృతితో జూబ్లీహిల్స్‌కు ఉపఎన్నిక**

**రేసులోకి కవిత.. సొంత అభ్యర్థిని నిలబెట్టే యోచన**

**జాగృతి తరపున విష్ణువర్ధన్ రెడ్డి పోటీ చేసే అవకాశం**

**విష్ణుతో కవిత భేటీ.. అరగంటకు పైగా మంతనాలు**

**దసరా వేడుకలకే ఆహ్వానించానన్న విష్ణు. రాజకీయ భేటీ కాదని వెల్లడి**

**బతుకమ్మ పండుగనాడు కొత్త పార్టీ ప్రకటనపై ఊహాగానాలు**



తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తి రేపుతున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్‌కు గురైన మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ ఎన్నికపై పూర్తిస్థాయిలో ద ృష్టి సారించినట్లు తెలుస్తోంది. తన సత్తా చాటేందుకు ఈ ఉపఎన్నికను వేదికగా



## రోజుకు లక్ష మంది

**మహిళలతో రద్దీగా ఉన్న ఒంగోలు బస్టాండ్**

**ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న మహిళల సంఖ్య ఇదీ..**

**అనూహ్య ఆదరణతో దూసుకెళుతున్న 'స్త్రీ శక్తి'**

**35 శాతం నుంచి 65శాతంకు పెరిగిన మహిళా ప్రయాణికులు- నెలరోజుల్లో సంస్థకు రూ.11.20 కోట్ల ఆదాయం - ఉచిత ప్రయాణంలో సిబ్బందికీ అవమానాలు**

### పెరిగిన మహిళా ప్రయాణికులు

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకం ప్రారం భమై సరిగ్గా నెల అవుతోంది. నాడు పల్లె ముఖం ఎరుగని బస్సులు ఇప్పుడు స్త్రీశక్తి పుణ్యమా అని ఊరూరా తిరుగు తున్నాయి. జిల్లాలో మొత్తం 485 బస్సులు నడుపుతుండగా, అందులో 325 'స్త్రీ శక్తి'కి కేటాయించారు. దీంతో పల్లె వెలుగు, ఆల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్,డీలక్స్‌బస్సులకు మరింత డిమాండ్ ఏర్పడింది. రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు ఉచితంగా

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల్లో స్త్రీశక్తి దూసుకెళుతోంది. గతంలో అంతంతమాత్రంగా ఉండే మహిళా ప్రయాణికుల సంఖ్య నేడు రెట్టింపు అయింది. ఈ ఏడాది ఆగస్టు 15న ముఖ్యమంత్రి

## ఎన్నికల సంఘం ప్రధాని మోదీ చేతిలో బందీ అయింది: షర్మిల



**ఎన్నికల సంఘం ప్రధాని మోదీ నియంత్రణలో పనిచేస్తోందన్న వైఎస్ షర్మిల**

**ఈసీ పూర్తిగా బీజేపీ ఎన్నికల ఏజెంట్‌గా మారిపోయిందని తీవ్ర ఆరోపణ**

**కర్ణాటక, మహారాష్ట్రలలో జరిగిన ఓట్ల అవకతవకలను ప్రస్తావించిన షర్మిల**

# రోడ్లపై గుంతలు ఉండకూడదు

ఆర్అండ్‌బీ అధికారులకు స్పష్టం చేశారు. గ్రామీణ రహదారుల నుంచి జాతీయ రహదారులకు, అర్బన్ రోడ్లకు, జిల్లా రోడ్లకు కనెక్టివిటీ పెంచాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖను ఆదేశించారు. రాష్ట్రంలోని రహదారుల పరిస్థితిపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష?బాబు.. ఈ ఏడాది డిసెంబరుకల్లా రాష్ట్రంలోని అన్ని రహదారులను గుంతల రహితంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. దీనిపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. 'రాష్ట్రంలో ఇప్పటికే రూ.860 కోట్ల వ్యయంతో 19,000 కిలోమీటర్ల రోడ్లను గుంతల రహితంగా మార్చాం. మరో 5,946 కిలోమీటర్ల రోడ్లను గుంతల రహితంగా మార్చడానికి రూ.500 కోట్లు మంజూరు చేశాం. రాష్ట్రవ్యాప్తంగా 4,223 కి.మీ. మేర రోడ్లు దారుణంగా దెబ్బతిన్నాయి. వాటిని బాగుచేయడానికి రూ.2వేల కోట్లు అవసరం' అని వివరించారు. వర్షాకాలంలో రోడ్లపై గుంతలు పూడ్చడానికి ఎకోఫిక్స్ విధానం ఉపయోగిస్తున్నామని, దీంతో గుంతలు పూడ్చితే వర్షాలకు కొట్టుకుపోకుండా ఉంటాయన్నారు. జాతీయ రహదారుల నిర్మాణానికి ఎక్కడెక్కడ భూసేకరణ సమస్యలున్నాయో.. వాటిపై దృష్టి సారించాలని కలెక్టర్లకు సూచించారు.

**గిరిజన ప్రాంతాలకు రోడ్డు కనెక్టివిటీ: శశిభూషణ్‌కుమార్**

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ మాట్లాడుతూ.. రోడ్డు కనెక్టివిటీ లేక ఇబ్బందిపడుతున్న గిరిజన ప్రాంతాలకు 'అడవి తల్లి బాట' కార్యక్రమంలో రోడ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. ఉపాధి హామీ పథకం ద్వారా 63.60 లక్షల మందికి పని కల్పించామని, ఈ పథకానికి రూ.6,057.84 కోట్లు వెచ్చించామన్నారు. రాష్ట్రంలో 22,514 పశుసంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.

**ఏడాదిలోగా నాలుగు పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు పూర్తి: కృష్ణబాబు** రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట, కాకినాడ గ్రీన్‌ఫీల్డ్ పోర్టులను ఏడాదిలోగా పూర్తిచేస్తామని మౌలిక సదుపాయాల కల్పన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష?బాబు వెల్లడించారు. అలాగే జువ్వలదిన్నె, నిజాపట్నం, మచిలీపట్నం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్లను కూడా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. రామాయపట్నం పోర్టు పనులు 71.90 శాతం పూర్తయ్యాయన్నారు. వచ్చే ఏడాది మే నాటికి మూలపేట పోర్టు, డిసెంబరు నాటికి మచిలీపట్నం పోర్టు, కాకినాడ పోర్టు పనులు పూర్తిచేస్తామని వెల్లడించారు. ఇక ఈనెల 25 నాటికి జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ దాదాపు 98 శాతం పూర్తవుతుందన్నారు.

నిజాంపట్నం, మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్లను ఏడాది మార్చి నాటికి, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్‌ను వచ్చే ఏడాది జనవరి నాటికి పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రానికే తలమానికంగా నిలవనున్న భోగాపురం అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టును వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తి చేసే లక్ష్యంతో నిర్మాణ పనులు శరవేగంగా చేపడుతున్నామని కృష?బాబు వెల్లడించారు.

ఇప్పటికే 86.06 శాతం మేర పనులు పూర్తయ్యాయని చెప్పారు. రాజమండ్రి, కర్నూలు, కడప, తిరుపతి ఎయిర్‌పోర్టులను విస్తరిస్తున్నామని చెప్పారు. కుప్పం, దగదర్తి, పలాస విమానాశ్రయాలను నిర్మించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు.

### జూబ్లీహిల్స్ ఉపఎన్నిక: కవిత కొత్త వ్యూహం..

## బరిలో మాజీ ఎమ్మెల్యే?

మలుచుకోవాలని భావిస్తున్న ఆమె, తెలంగాణ జాగృతి తరపున సొంత అభ్యర్థిని బరిలోకి దించేందుకు సిద్ధమవుతున్నారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే పి.విష?వర్ధన్ రెడ్డి సోమవారం కవితతో భేటీ కావడం ఈ ఊహాగానాలకు మరింత బలాన్నిచ్చింది. దాదాపు అరగంటకు పైగా సాగిన ఈ సమావేశంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పోటీ సహా పలు కీలక రాజకీయ అంశాలపై వీరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. జాగృతి నుంచి విష?వర్ధన్ రెడ్డిని బరిలోకి దించే విషయం దాదాపు ఖరారైందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే, ఈ భేటీ అనంతరం విష?వర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ఇది కేవలం మర్యాదపూర్వక భేటీ మాత్రమేనని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి ఆలయంలో జరిగే దసరా వేడుకలకు కవితను ఆహ్వానించడానికే తాను కలిశానని, దీనికి రాజకీయాలు ఆపాదించవద్దని ఆయన కోరారు. మరోవైపు, బీఆర్ఎస్ నుంచి బహిష్కరణకు గురైన తర్వాత తనకంటూ ప్రత్యేక రాజకీయ వేదికను ఏర్పాటు చేసుకునే పనిలో కవిత నిమగ్నమైనట్లు తెలుస్తోంది. ఈ ఏడాది బతుకమ్మ పండుగ సందర్భంగా ఆమె తన కొత్త పార్టీ పేరును ప్రకటించే అవకాశాలు ఉన్నాయని కూడా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే తన రాజకీయ భవిష్యత్తుకు తొలి అడుగుగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికను ఆమె ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్‌కు ఉపఎన్నిక అనివార్యమైంది. త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుండటంతో ప్రధాన పార్టీలు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్నాయి. అధికార కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్, అంజన్ కుమార్ యాదవ్ టికెట్ ఆశిస్తుండగా, బీఆర్ఎస్ నుంచి దివంగత మాగంటి గోపీనాథ్ అర్ధాంగి సునీత పోటీ చేయడం దాదాపు ఖాయమైంది. జీహెచ్ఎంసీ ఎన్నికల ముందు సత్తా చాటాలని బీజేపీ సైతం బలమైన అభ్యర్థి కోసం వెతుకుతోంది. ఇప్పుడు కవిత కూడా తన అభ్యర్థిని నిలబెడితే జూబ్లీహిల్స్ పోరు మరింత రసవత్తరంగా మారనుంది.

## మూత్ర సంబంధ వ్యాధులపై వైద్య పరిశోధనలు



రాష్ట్రంలో మూత్ర సంబంధిత వ్యాధులు నియంత్రణకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) ఏపీ శాఖ నడుం బిగించింది. దీనికోసం అమెరికాకు చెందిన ఇఫ్పైటీ రిసెర్చ్ సెంటర్‌తో కీలక ఒప్పందం కుదుర్చుకున్నట్టు ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గార్లపాటి నందకిశోర్ తెలిపా రు. గుంటూరులోని ఐఎంఏ హాల్‌లో సోమవారం జరిగిన కార్యక్రమం లో డాక్టర్ నందకిశోర్, ఇఫ్పైటీ రిసెర్చ్ సెంటర్ సీఈవో డాక్టర్ సందీప్ నాదెండ్ల ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. డాక్టర్ నందకిశోర్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా దీర్ఘకాల యూరిన్ ఇనెక్షన్లతో బాధపడుతున్న 300 మంది నుంచి మూత్ర నమూనాలు సేకరించి అత్యంత ఖరీదైన అతి సూక్ష్మస్థాయి మాలిక్యులర్ పీసీఆర్ పరీక్షలు, వివిధ మందుల యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ సంబంధ పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా చేసే పరిశోధనల్లో ఈ ఇనెక్షన్లను ఏ యాంటీబయాటిక్స్ పూర్తిగా నియంత్రిస్తాయో తెలుస్తుందన్నారు. ఇఫ్పైటీ రిసెర్చ్ సెంటర్ సీఈవో డాక్టర్ సందీప్ నాదెండ్ల మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో అత్యాధునిక వైద్య పరీక్షలు, పరిశోధనలు చేస్తున్నట్లు తెలిపారు.

## నడుస్తూ రోడ్డుపైనే కుప్పకూలి..

అప్పటిదాకా కాలేజీలో శ్రద్ధగా పాఠాలు విని ఇంటికి బయల్దేరిన డిగ్రీ విద్యార్థిని.. నడుస్తూ నడుస్తూనే రోడ్డుపై కుప్పకూలింది. వెంటనే ఆస్పత్రికి తరలించగా ఆమె గుండెపోటుతో మరణించినట్టు వైద్యులు నిర్ధారించారు. అందరి నీ విస్మయానికి గురిచేసిన ఈ ఘటన ఎన్టీఆర్ జిల్లా నందిగామలో సోమవారం జరిగింది. అనాసాగరం గ్రామానికి చెందిన మాగం నాగమణి(18) నందిగామలోని ఒక ప్రైవేటు కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతోంది. సాయంత్రం కళాశాల నుంచి ఇంటికి వెళ్లే క్రమంలో సీఎం రోడ్డులో స్నేహితురాలితో కలిసి నడుచుకుంటూ వెళ్తు న్న ఆమె ఉన్నట్టుండి కుప్పకూలిపోయింది. దీంతో అక్కడున్న వారు ఆమెను వెంటనే స్థానిక ప్రభు త్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆమె మరణించినట్టు నిర్ధారించిన వైద్యులు ఆమెకు గుండెపోటు వచ్చినట్టు చెప్పారు. నాగమణి మృతి పట్ల అధ్యాపకులు, తోటి విద్యార్థులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమెకు ఎటువంటి అనారోగ్య సమస్యలు లేవని చెప్పారు. కాలేజీకి బయల్దేరే ముందు గ్యాస్ సమస్య అనిచెప్పి టాబ్లెట్ వేసుకుని వచ్చిందని, సాయంత్రం వరకూ బాగానే ఉందని తెలిపారు.



# రోజుకు లక్ష మంది

చంద్రబాబునాయుడు లాంఛనంగా ప్రారంభించిన ఉచిత ప్రయాణ పథకానికి అనూహ్య ఆదరణ లభిస్తోంది. ప్రకాశం రీజియన్‌లో ఆర్టీసీకి ఆర్థిక పుష్టి లభిస్తున్నప్పటికీ మరోవైపు పెరుగుతున్న ప్రయాణికుల దృష్ట్యా బస్సుల సంఖ్య, సిబ్బంది కొరత వేధిస్తోంది. నిన్న మొన్నటి వరకు పల్లె ముఖం ఎరుగని పల్లె వెలుగు బస్సులు ఇప్పుడు ఊరూరా తిరిగేస్తున్నాయి. ఆర్టీసీకి స్త్రీశక్తి కలిసొచ్చింది. రీజియన్ పరి?ధిలో ఈనెల రోజుల్లో 25లక్షల 24వేల మంది మహిళలు ప్రయాణించినట్లు సంస్థ అధికారులు వెల్లడిస్తున్నారు. రోజుకు సుమారు లక్ష మంది ఊరూరా ప్రయాణిస్తున్నారని సమాచారం. రీజియన్ పరిధిలో రోజుకు 2.3లక్ష కిలోమీటర్లు అన్ని బస్సులు నడపగా, కేవలం స్త్రీ శక్తికి కేటాయించిన బస్సులే 1.30 లక్షల కిలోమీటర్లు ప్రయాణించినట్లు తెలుస్తోంది. దీంతో నెల రోజుల్లో ఆర్టీసీకి రూ.11.20 కోట్ల మేర ఆదాయం లభించింది. పథకం మరింత సమర్థవంతగా అమలుకు అదనపు బస్సులు, సిబ్బంది పెంపు అవసరంగా కనిపిస్తోంది. ప్రయాణించవచ్చని ప్రభుత్వం ప్రకటించడంతో గతంతో పోల్చుకుంటే ఈ నెల రోజుల్లో మహిళా ప్రయాణికుల సంఖ్య రెట్టింపు అయింది. గతంలో ఆర్టీసీ బస్సుల్లో 35శాతం మంది మహిళలు మాత్రమే ప్రయాణించారు. ఇప్పుడు వారి సంఖ్య రెట్టింపు అయింది. ఈనెల రోజుల గణాంకాలను పరిశీలిస్తే మహిళాప్రయాణికులు65శాతం పెరగ్గా, పురుషులు 35 శాతం మాత్రమే ప్రయాణించినట్లు అర్థమవుతుంది.

**రూ.11.20 కోట్లు ఆదాయం** ప్రకాశం రీజియన్‌లో ఒంగోలు, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, పొదిలి డిపోలు ఉన్నాయి. వాటి పరిధిలోని 866 గ్రామాలకు అనుసం ధానంగా 20 బస్ స్టేషన్లు ఏర్పాటయ్యాయి. అలాగే 484 ఆర్టీసీ బస్సులు ఉండగా వాటిలో 95 అద్దె ప్రాతిపదికన (హయ్యర్) నడుస్తున్నాయి. ఈ బస్సులన్నీ సుమారు రోజుకు 2లక్షల కిలోమీటర్లు ప్రయాణికుల కోసం రాకపోకలు సాగిస్తున్నాయి. వాటిలో 1.5 లక్షల మంది రాకపోకలు సాగిస్తున్నాయి. వాటిలో 1.5 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. ఇంతకముందు ప్రకాశం రీజియన్‌కు రోజుకు రూ.77.51 లక్షల ఆదాయం వస్తుండగా,నెలకు రూ.23.25 కోట్లు అన్నివర్గాల ప్రజల నుంచి లభించేది. అందులో అత్యధిక శాతం మంది పురుషులే ఉండేవారు. ఉచిత ప్రయాణం పథకంతో అందులో సగం మందికిపైగా మహిళలు కావడంతో వారికి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందించడంతో 325 స్త్రీశక్తి బస్సుల ద్వారా రూ.11.20 కోట్లు ఆదాయం లభించింది. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నప్పటికీ వారికి జీరో టికెట్ కొడతారు. అందుకు సంబంధించిన నగదును ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లిస్తుంది. తద్వారా సంస్థకు ఆదాయం లభిస్తుంది.

**ఆర్టీసీ సిబ్బందికీ అవమానాలు..!** స్త్రీశక్తి పథకం ద్వారా కేటాయించిన బస్సుల్లో ఉచిత ప్రయాణంలో అనేక సమస్యలు, ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా సిబ్బందికి అవమానాలు తప్పడం లేదు. సీట్ల కోసం కొట్లాటలు. మాటల యుద్ధాలే జరుగుతున్నాయి. దీంతో సర్దిచెప్పేందుకు సిబ్బందికి ఇబ్బందులు తప్పడం లేదు. మరోవైపు ఆ బస్సులో ప్రయాణించే పురుషులకు సీటు లేక నిలబడి ప్రయాణించాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. కొందరు మహిళలు ఆ బస్సు మాకే కేటాయించారు, మీరు దిగిపోండని అవగాహన లేకుండా మాట్లాడుతుతున్నారు. పథకం అమలు వివరించే క్రమంలో మహిళ ప్రయాణికులు ప్రవర్తిస్తున్న తీరు మరింత ఆవేదన కలిగిస్తున్నదని సిబ్బంది వాపోతున్నారు. అంతేకాకుండా నిర?యించిన స్టాప్‌లోనే బస్‌ను ఆపుతున్న క్రమంలో తాము చెప్పిన చోట ఆపాలని పట్టుబడుతున్నారు. అలా వీలుకాదని కండక్టర్ చెప్పే క్రమంలో కొందరు మహిళల ఇష్టారీతిన మాట్లాడటం మరింత బాధిస్తోందని, స్త్రీ శక్తి బస్సుల్లో డ్యూటీ చేయలేమని కొందరు సిబ్బంది తేల్చిచెబుతున్నారు.

## ఎన్నికల సంఘం ప్రధాని మోదీ చేతిలో బందీ అయింది: షర్మిల

కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) పనితీరుపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడాల్సిన ఎన్నికల సంఘమే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతిలో బందీగా మారిందని, బీజేపీకి ఎన్నికల ఏజెంట్‌గా పనిచేస్తోందని ఆమె తీవ్రంగా విమర్శించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం ప్రజలంతా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన ఈసీ, పూర్తిగా బీజేపీ ప్రయోజనాల కోసం పనిచేస్తోందని షర్మిల ఆరోపించారు. కేవలం ఎన్నికల సంఘమే కాకుండా సీబీఐ, ఈడీ, ఆదాయపు పన్ను శాఖ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలన్నీ ప్రధాని మోదీ గుప్పిట్లో ఉన్నాయని, ఆయన ఆదేశాల మేరకే పనిచేస్తున్నాయని విమర్శించారు. ఈ వాస్తవాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ ప్రజల ముందు ఉంచారని, ఇది నేటి భారత ప్రజాస్వామ్య దుస్థితికి నిదర్శనమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తన ఆరోపణలకు బలం చేకూరుస్తూ, దేశంలో జరుగుతున్న ఓట్ల అవకతవకలకు సంబంధించి కొన్ని ఉదాహరణలను ఆమె ప్రస్తావించారు. కరా?టకలోని మహాదేవపుర నియోజకవర్గంలో ఏకంగా లక్ష దొంగ ఓట్లను నమోదు చేశారని, అవన్నీ నకిలీ ఫోటోలు, పేర్లు, చిరునామాలతో సృష్టించినవేనని ఆమె ఆరోపించారు. అదేవిధంగా, మహారాష్ట్ర ఎన్నికల సమయంలో పోలింగ్ చివరి గంటలో, అంటే సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్య, అనూహ్యంగా 60 లక్షలకు పైగా ఓట్లు పోల్ అయ్యాయని, ఆ ఓట్లు ఎవరు వేశారో చెప్పడానికి ఈసీ వద్ద ఎలాంటి ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్ లేదని ఆమె దుయ్యబట్టారు. ఎన్నికలకు కేవలం ఐదు నెలల ముందు కోటికి పైగా కొత్త ఓట్లు నమోదు కావడం వెనుక పెద్ద కుట్ర ఉందని షర్మిల అనుమానం వ్యక్తం చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను ఉద్దేశపూర్వకంగా తొలగిస్తూ, వారికి అనుకూలంగా దొంగ ఓట్లను చేర్చడం ద్వారా ఎన్నికల సంఘం పక్షపాతంగా వ్యవహరిస్తోందని ఆమె మండిపడ్డారు. ఈ ఓట్ల చోరీపై రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్త పోరాటానికి సిద్ధమైందని తెలిపారు. ఈ పోరాటంలో భాగంగా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా సంతకాల సేకరణ ఉద్యమాన్ని చేపడుతున్నట్లు ప్రకటించారు. సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 15 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, ప్రజలందరూ ఇందులో పాల్గొని తమ మద్దతు తెలియజేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

### శరన్నవరాత్రి ఉత్సవాలకు ద్రాక్షారామలో రాట ముహూర్తం

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో ఈనెల 22 నుంచి జరగనున్న దేవీశరన్నవరాత్రి ఉత్సవ ఏర్పాట్లకు ఆది వారం శాస్త్రోక్తంగా రాట ముహూర్తం జరిపారు. ఉదయం ఆలయ ఈవో అల్లు వెంకట దుర్గాభవానీ, సత్యంవాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, కృష?కుమారి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. 10.58 గంటలకు రాట ముహూ ర్తం చేశారు. ఆలయ అర్చకులు, వేదపండిత బృందం కార్యక్రమం జరిపించారు.

## మానవీయ కోణంలో పని చేయండి... క్షేత్ర స్థాయిలో పర్యటించండి



'కొత్తగా నియమితులైన కలెక్టర్లకు ప్రజలు, క్యాబినెట్ తరపున శుభాభినందనలు. కలెక్టర్లు తమను తాము నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రధాని, సీఎం తర్వాత కలెక్టర్లే అత్యంత కీలకమైన వ్యక్తులు. జిల్లా రూపు రేఖల్ని మార్చటంలో వారిదే ప్రధాన బాధ్యత. ప్రభుత్వం రూపొందించిన విధానాలను సక్రమంగా అమలు చేసేది కలెక్టర్లే. సీఎస్, డీజీపీల నుంచి క్షేత్రస్థాయి వరకూ సరైన వ్యక్తి సరైన చోట ఉండాలనే లక్ష్యంతో నియమాకాలు చేశాం. అన్ని కోణాల్లో ఆలోచించి ఎమ్మెల్యేల అభ్యర్థుల ఎంపిక, కేబినెట్ కూర్పు చేశాం. అదే తరహాలో సమర్థులైన వారి కోసం కలెక్టర్ల పోస్టింగులు చేపట్టాం. దీనికి అనుగుణంగా పని చేయాలి. మంచి పేరు తెచ్చుకునేలా కలెక్టర్లు పని చేయాలి. పని తీరు చక్కగా ఉన్నవాళ్లను నేను ఎప్పుడూ మార్చలేదు. ప్రభుత్వం అందించే సేవలన్నిటిలోనూ సంతృప్త స్థాయే కొలమానం అవుతుంది. సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలకు ఎంతటి ప్రాధాన్యం ఇస్తారో... శాంతి భద్రతల విషయంలో కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలి. ఇక్కడ పని చేసిన అధికారులు ఆర్బీఐ లాంటి సంస్థలకు వెళ్లారు. నేను అధికారులకు పూర్తిగా సపోర్ట్ అందిస్తాను. కానీ విఫలమైతే మాత్రం కఠినంగానే నిర?యాలు తీసుకుంటా. కలెక్టర్ల సదస్సు కొత్త ట్రెండ్‌ను సృష్టించాలని కోరుతున్నాను." అని సీఎం చెప్పారు.

**ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యత మాది... మీది** "ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని అమలు చేస్తున్నాం. అందరినీ సాధికారిత దిశగా నడిపిస్తామని చెప్పిన హామీని విశ్వసించే ఎన్డీఏ కూటమికి 94 శాతం స్ట్రైక్ రేట్ ఇచ్చారు. సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచి సంక్షేమం అమలు చేస్తామని చెప్పాం. కలెక్టర్లు, అధికారులు ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలి. చెప్పినట్టుగా సూపర్ సిక్స్‌ను సక్సెస్ చేశాం. దేశంలోనే అతిపెద్ద సంక్షేమ పథకం పెన్షన్లు. 64 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్ ఇస్తున్నాం. తల్లికి వందనం ద్వారా చదువుకునే ప్రతి విద్యార్థికి ఆర్థిక సాయం చేస్తున్నాం. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు వెళ్లే పరిస్థితులు వచ్చాయి. ఉచిత బస్సు అమలు చేయలేమని కొందరు విమర్శించారు. కానీ స్త్రీశక్తి పథకం సక్సెస్ అయింది. 50 శాతం మహిళల్ని వంటింటికే పరిమితం చేస్తే వారి శక్తియుక్తులు వృథా అవుతున్నాయి. రాష్ట్రాభివృద్ధికి మహిళా శక్తి కీలకం. ఉచిత బస్సు ప్రయాణం-స్త్రీశక్తి పథకం ఆర్థిక వ్యవస్థలో చాలా మార్పు తెస్తుంది. పథకం అమలు తర్వాత 90 శాతం మేర ఆర్టీసీలో ఆక్యుపెన్సీ పెరిగింది. ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలుపుతున్నా. దీపం2 పథకం ద్వారా ఏడాదికి ఉచితంగా 3 సిలిండర్లు ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ ద్వారా మొదటి విడతలో రూ.7 వేలు ఇచ్చాం. ఆటో డ్రైవర్లకు కూడా రూ.15 వేలను అక్టోబరు 1 తేదీన ఇస్తాం. సమాజంలోని అన్ని వర్గాలకూ అవకాశాలు రావాలి... ప్రతిఫలాలు అందాలి. గతంలో గడ్డు పరిస్థితుల్లో ఉన్న రాయలసీమ... ఇప్పుడు కోనసీమతో సమానంగా ఉంది. రాయలసీమలో డ్రిప్ ఇరిగేషన్ లాంటి విధానాలతో సమర్థనీటి నిర్వహణ ద్వారా మంచి ఫలితాలు సాధించాం. పట్టిసీమతో డెల్టాలో వాడే కృషా?నీటిని పొదుపు చేసి శ్రీశైలం ద్వారా రాయలసీమకు నీళ్లు ఇవ్వగ



# యూరియా వదిలేయండి

**మెడికల్ కాలేజీలపై రాజకీయం** పీపీపీ విధానంలో చేపట్టే మెడికల్ కాలేజీల్లో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే కొనసాగుతాయని సీఎం స్పష్టంచేశారు. 10 మెడికల్ కళాశాలలకు రూ.4,950 కోట్లు వ్యయమవుతుందని, గత పాలకులు కేవలం 5 శాతం నిధులే ఖర్చు పెట్టారని.. ఇప్పుడు వాటి నిర్మాణం పూర్తికి రూ.4 వేల కోట్ల వరకూ అవసరమవుతాయని వివరించారు. దీనిపై కొందరు రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజా ప్రయోజనం కోసం పీపీపీలే ఉత్తమ విధానమని స్పష్టంచేశారు. గతంలో 650 మెడికల్ సీట్లు మాత్రమే ఉండేవని, తాను ముఖ్యమంత్రి అయ్యాక 1282 మెడికల్ సీట్లు తేగలిగామని చెప్పారు. రాష్ట్రంలో తురకపాలెంలాంటి ఘటనలు జరుగకుండా చూసుకోవాల్సిన బాధ్యత కలెక్టర్లపై ఉందన్నారు. ఈ ఘటన కచ్చితంగా మానవ తప్పిదమేనని.. ఎక్కడా నీటి కాలుష్యం జరగడానికి వీల్లేదని, ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిజిటల్ హెల్త్ రికార్డులతో పాటు సంజీవని ప్రాజెక్టు చేపడుతున్నామన్నారు. మొదట చిత్తూరు జిల్లాలో, తర్వాత రాష్ట్రం మొత్తం అమలు చేసేలా కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. యూనివర్సల్ హెల్త్ కార్డు గేమ్ చేంజర్‌గా మారుతుందని చెప్పారు.

**ఆక్వా రైతుల రిజిస్ట్రేషన్ తప్పనిసరి..** ఆక్వా రంగాన్ని ఆదుకునేందుకు అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు సీఎం చెప్పారు. అమెరికా సుంకాల నేపథ్యంలో ఈ రంగం సంక్షోభంలో పడకుండా చూడాలని కేంద్రానికి లేఖలు రాశానని తెలిపారు. రాష్ట్రంలో 5 లక్షల ఎకరాల్లో ఆక్వా సాగు ఉండగా, రైతులకు యూనిట్ విద్యుత్ రూపాయిన్నరకే ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. రాయితీ విద్యుత్ కోసం జోన్, నాన్‌జోన్‌గా విభజించారని, ఆక్వా రైతుల రిజిస్ట్రేషన్ నెలరోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. పౌల్ట్రీ వ్యర్థాలను ఇష్టానుసారం పడేయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థూల ఉత్పత్తిలో కీలకమైన పాలు, గుడ్లు, మాంసానికి మూలమైన పశుసంవర్ధకంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అర్బన్ ప్రాంతాలను మినహాయించి, 157 నియోజకవర్గాల్లో ఒక్కో యూనిమల్ హాస్టల్ నిర్మించాలని సూచించారు. గోశాలల నిర్మాణంతో పశు సంపద రాష్ట్రానికి రిటర్న్ గిఫ్ట్ ఇస్తోందని చెప్పారు. పశుదాణా ఉత్పత్తిని డ్వాక్రా గ్రూపులకు అనుసంధానం చేస్తే మంచి ఆదాయం వస్తుందని.. ఈ దిశగా ఆలోచన చేయాలని కలెక్టర్లకు సూచించారు. చర్చలో వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు కూడా పాల్గొన్నారు.

**రైతు సేవా కేంద్రం స్థాయి నుంచే డ్యాష్ బోర్డులు** వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక ప్రగతికి ప్రధాన ముడి సరుకని.. ఈ ప్రాథమిక రంగానికి కలెక్టర్లు అత్యంత ప్రాధాన్యమివ్వాలని వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ సూచించారు. ఇందుకోసం రైతుసేవా కేంద్రం స్థాయి నుంచే డ్యాష్ బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో చెప్పారు. ఉద్యానవనాలు ప్రస్తుతం 30 శాతం ఉన్నాయని.. 50 శాతానికి తీసుకెళ్తే రాష్ట్రానికి, రైతులకు ఆదాయం పెరుగుతుందని తెలిపారు. పాడి పరిశ్రమ గణనీయమైన వృద్ధి నమోదు చేస్తోందని.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి మూడు నెలల్లో పాల ఉత్పత్తి 36.34 లక్షల టన్నుల నుంచి 37.26 టన్నులకు పెరిగిందన్నారు. రొయ్యల ఎగుమతిపై అమెరికా సుంకాలు 60 శాతం వరకు ఉన్నాయని.. ప్రస్తుత సవాళ్లను అధిగమించేలా ప్రత్యామ్నాయాలను అన్వేషిస్తున్నామని తెలిపారు. రబీకి యూరియా కొరత అనే మాటే ఉండకుండా చేస్తామని.. యూరియా సరఫరాపై కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేయాలని చెప్పారు.

### చరిత్ర చెరిపేస్తే చెరగదు: విడదల రజని

వైసీపీ హయాంలో రాష్ట్రంలో ప్రారంభించిన ఐదు ప్రభుత్వ మెడికల్ కాలేజీల అంశంపై మాజీ మంత్రి విడదల రజని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "చరిత్ర చెరిపేస్తే చెరగదు" అంటూ ఆమె ఎక్స్ వేదికగా ఒక పోస్ట్ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో తీసుకున్న కీలక నిర?యాలను, సాధించిన ప్రగతిని ప్రజల ముందు ఉంచే ప్రయత్నం చేశారు. సరిగ్గా రెండేళ్ల క్రితం, అంటే 2023 సెప్టెంబర్ 15న, వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒకేసారి ఐదు ప్రభుత్వ వైద్య కళాశాలలను చారిత్రాత్మక రీతిలో ప్రారంభించుకున్నామని తెలిపారు. విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల పట్టణాల్లో ఈ కళాశాలలు ప్రారంభమైనట్లు తన పోస్టులో పేర్కొన్నారు. ఈ మెడికల్ కాలేజీల ఏర్పాటును కేవలం విద్యా సంస్థల ప్రారంభోత్సవంగా చూడకూడదని విడదల రజని అభిప్రాయపడ్డారు. "ఇవి కేవలం కాలేజీలు కావు.... రాష్ట్ర ప్రజల ఆరోగ్య భవిష్యత్తు కోసం వైఎస్ జగన్ తీసుకున్న చారిత్రక నిర?యం.. ఇది వైసీపీ ముద్ర" అని ఆమె తన పోస్టులో స్పష్టం చేశారు. ఈ కళాశాలల ఏర్పాటు వెనుక జగన్ దార్శనికత ఉందని ఆమె కొనియాడారు.

# కర్నూల్‌లో గంజాయి రవాణా ముఠా అరెస్ట్







**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు: జిల్లాలో గంజాయి రవాణా ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. కర్నూలు %×ఎ% టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి ఉల్లంఘనలకు వ్యతిరేకంగా చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో ఈ ఘనత నమోదైంది. సబ్ డివిజన్ డీఎస్పీ జె. బాబు ప్రసాద్ నేతృత్వంలో, కల్లూరు తహసిల్దార్ శ్రీ ఆంజనేయులు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద బళ్లారి చౌరస్తా ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద పోలీసులు కొందరు యువకులను అదుపులోకి తీసుకున్నారు. ముఠా సభ్యులు ఒడిశా–ఆంధ్రప్రదేశ్ సరిహద్దు నుంచి పెద్ద మొత్తంలో గంజాయిని కర్నూలుకు రవాణా చేస్తున్నట్లు సమాచారం రావడంతో, పోలీస్ విచారణ వేగవంతం చేశారు. తెల్లవణి టయోటా గ్లాంజా (%ఆూ 40 చీ% 3258) కారులో ప్రయాణిస్తున్న ఐదుగురిపై పోలీసులు అనుమానం నెలకొనడంతో కారును డ్రైవర్లు బలవంతంగా ఆపి తనిఖీ చేశారు.

**20 కేజీ గంజాయి, కారు సీజ్** విచారణలో వారు అరకు నుంచి వచ్చినట్టు వెల్లడించగా, ఇంకా లోతుగా దర్యాప్తు చేయగా కారు డోర్లలో ప్లాస్టిక్ రాపర్లలో చుట్టిన 20 కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సుమారు రూ. 80,000 రూపాయలకు గంజాయిని కొనుగోలు చేసి, ఒక్కో పాకెట్ రూ. 500 చొప్పున అమ్ముకుని మొత్తంగా రూ. 4 లక్షలు సంపాదించుకోవాలనే ఉద్దేశంతో ముఠా సభ్యులు కర్నూలుకు వచ్చినట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా పోలీసులు టయోటా గ్లాంజా కారును సీజ్ చేశారు. ఈ కేసులో ఐదుగురు యువకులు అరెస్ట్ అయ్యారు. వారు:– మీనుగ నరేంద్ర (మాదన్న నగర్, పంచలింగాల, కర్నూలు)– నల్లగొట్టి ఉమేష్ చంద్ర (ధర్మపేట, కర్నూలు) – సిరిగిరి మృత్యుంజయ రెడ్డి (ఎస్ఎస్ నగర్, జిల్లా కోర్టు సమీపం, కర్నూలు) – షేక్ మహమ్మద్ ఆరిఫ్ (ఎస్బీఐ కాలనీ, కర్నూలు)

**– పగిద్యాల చాకలి గోవర్ధన్ (కొత్తపేట, కర్నూలు)**

**తల్లిదండ్రులకు పోలీసుల విజ్ఞప్తి** పిల్లల కదలికలపై తల్లిదండ్రులు నిఘా ఉంచాలని, ఎవరైనా గంజాయికి అలవాటు పడుతున్నారని కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అప్పుడు వారికి మానసిక కేంద్రాల్లో చికిత్స అందించగలామని పోలీసులు తెలిపారు. పిల్లల భవిష్యత్తును కాపాడేందుకు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# విద్యారంగంలో మైలురాయి – ఐజేకే ఇంజనీరింగ్ అకాడమీ

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు: ఇంజనీరింగ్ విద్య అంటే కేవలం పుస్తకాలకే పరిమితం కాదని, అది భవిష్యత్తుకు బలమైన పునాది కావాలని %×జీఖ% ఇంజనీరింగ్ అకాడమీ నమ్ముతుంది. అందుకే, గత ఏడేళ్లుగా వేలమంది విద్యార్థుల కలలకు రూపం ఇస్తూ, వారికి సరైన మార్గదర్శనం అందిస్తున్న ఈ అకాడమీ ఇప్పుడు కొత్త బ్యాచ్‌లతో మరింత ఉత్సాహంగా ముందుకు వచ్చింది. ఇంజనీరింగ్ విద్యలో అత్యధిక పాస్ రికార్డు సాధించిన ఈ సంస్థ, విద్యార్థుల విజయమే తన విజయంగా భావిస్తుంది. నాణ్యమైన శిక్షణతో అదుతేమైన ఫలితాలు 9001:2015 గుర్తింపు పొందిన ఈ అకాడమీ, కేవలం చదువు మాత్రమే కాదు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తుంది. %జుజజు%-2026 మరియు %+ూజు%-2026 వంటి ప్రతిష్టాత్మక పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందిస్తోంది. ఇంజనీరింగ్, డిప్లొమా, ఇంటర్ విద్యార్థులకు అన్ని సబ్జెక్టులలో సులభమైన పద్ధతుల్లో ట్యూషన్లు బోధిస్తుంది. క్లిష్టమైన సబ్జెక్టులను సైతం విద్యార్థులకు అర్థమయ్యేలా చెప్పడంలో ఈ అకాడమీకి ప్రత్యేక గుర్తింపు ఉంది. బహుముఖ నైపుణ్యాల పెంపుదల అకాడమీ కేవలం అకడమిక్ అంశాలకే పరిమితం కాకుండా, విద్యార్థులను పరిశ్రమలకు సిద్ధం చేసేలా శిక్షణ ఇస్తుంది. అందులో భాగంగా, సాఫ్ట్‌వేర్ కోర్సులైన కంప్యూటర్ సైన్స్, సివిల్ ఇంజనీరింగ్ కోచింగ్, అలాగే %××-జీజుజు, చీజుజు% వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలకు కోచింగ్ అందిస్తోంది. అంతేకాకుండా, విద్యార్థుల పర్సనాలిటీ డెవలప్‌మెంట్ కోసం స్పోకెన్ ఇంగ్లీష్, రీజనింగ్, ఆప్టిట్యూడ్ వంటి కీలకమైన అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. ఇండస్ట్రియల్ ట్రైనింగ్ మరియు ఇంటర్న్‌షిప్స్‌లో సహాయం చేయడం ద్వారా, విద్యార్థులకు థియరీతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను కూడా అందిస్తోంది.

**విజయాల బాటలో విద్యార్థులు** అకాడమీ విద్యార్థులు ఇప్పటికే వంటి దేశంలోనే అగ్రగామి విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొంది తమ సత్తా చాటారు. ఈ విజయం, ఈ అకాడమీ అందిస్తున్న నాణ్యమైన శిక్షణకు నిదర్శనం. యువత భవిష్యత్తును తీర్చిదిద్దడంలో %×జీఖ% ఇంజనీరింగ్ అకాడమీ ఒక కీలక పాత్ర పోషిస్తోంది. మరిన్ని వివరాల కోసం, ఆసక్తిగల విద్యార్థులు మరియు తల్లిదండ్రులు నేరుగా అకాడమీని సందర్శించవచ్చు లేదా ప్రకటనలో ఇచ్చిన ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

# కర్నూలులో అరుదైన డబుల్ గుండె ఆపరేషన్ విజయవంతం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** గుండె ఆపరేషన్ అనే మాట విన్నప్పుడే చాలామందిలో భయం పుట్టుకొస్తుంది. ముఖ్యంగా వయసు ఎక్కువగా ఉంటే ఆ భయం మరింత రెట్టింపు అవుతుంది. అలాంటి పరిస్థితిలో ఒకేసారి గుండెకు రెండు ఆపరేషన్లు చేయాల్సి వస్తే అది డాక్టర్లకు, రోగికి, కుటుంబానికి పెద్ద సవాలే. అయితే కర్నూలులోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వైద్యులు అలాంటి సవాలను విజయవంతంగా ఎదుర్కొన్నారు.

**రోగి పరిస్థితి క్లిష్టం** లక్ష్మీపురం గ్రామానికి చెందిన 66 ఏళ్ల హుస్సేన్ పీరా గారి గుండెలో మూడు రక్తనాళాలు పూర్తిగా మూసుకుపోయాయి. అంతేకాకుండా ఆయనకు గుండె ఆర్టిక్ వాల్వ్ కూడా దెబ్బతింది. ఈ రెండు సమస్యలను ఒకేసారి పరిష్కరించకపోతే ప్రాణాపాయం తప్పదనే పరిస్థితి ఏర్పడింది. సాధారణ పరిస్థితిలో చూడగానే ఏమాత్రం ఆలస్యం చేయలేని అత్యవసర శస్త్రచికిత్సే ఇది.

**ఆపరేషన్‌లో సవాళ్లు** ఆయార్టిక్ వాల్వ్ తీవ్రమైన కాల్సిఫికేషన్‌కి గురైంది. దానిని తొలగించే సమయంలో గుండె ఆగిపోవడం లేదా హార్ట్ బ్లాక్ వచ్చే ప్రమాదం ఉంది. అలాంటి పరిస్థితి వస్తే వెంటనే పేస్ మేకర్ అమర్చాల్సి రావచ్చు. అంటే ఇది మూడో ఆపరేషన్ అవుతుంది. ఇలాంటి క్లిష్టతల కారణంగా చాలా మంది డాక్టర్లు కూడా వెనకడుగు వేయడం సహజమే.

**వైద్యుల విజయం** కానీ కర్నూలు ప్రభుత్వాసుపత్రి వైద్యులు వెనుకాడలేదు. కాలు నుంచి రక్తనాళాలు తీసి గుండెకు బైపాస్ చేయడమే కాకుండా, పాడైన వాల్వ్ స్థానంలో కొత్త వాల్వ్‌ను ప్రతిష్టించారు. అదృష్టవశాత్తూ పేస్ మేకర్ అవసరం రాలేదు. శస్త్రచికిత్స తర్వాత కొన్ని రోజులు రోగి పరిస్థితి క్లిష్టంగానే ఉన్నా, చివరికి విజయవంతంగా కోలుకున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యంగా ఇంటికి డిశ్చార్జ్ అయ్యారు.

**ప్రభుత్వ సేవల ప్రాధాన్యం** ఇలాంటి హై రిస్క్ ఆపరేషన్లు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చేయాలంటే భారీ ఖర్చు అవుతుంది. కొన్నిసార్లు నష్టమని భావించి ప్రైవేట్ ఆసుపత్రులు చేయడానికి కూడా నిరాకరిస్తాయి. అయితే ఎన్టీఆర్ వైద్య సేవల కింద ప్రభుత్వ ఆసుపత్రి ఈ ఆపరేషన్‌ను పూర్తిగా ఉచితంగా చేసింది. శస్త్రచికిత్స తర్వాత జీవితం పొడవునా వాడాల్సిన మందులు కూడా ప్రభుత్వం ఉచితంగా అందించనుంది.

**జనహిత దిశగా కలిసికట్టుగా** ప్రస్తుతం ఆరోగ్యరంగంలో 90% మంది ప్రైవేట్ ఆసుపత్రులపైనే ఆధారపడుతున్నారు. కానీ సామాజిక న్యాయం కోసం ప్రభుత్వ రంగం బలంగా నిలబడాలి. పేదవారికీ కష్టసమయంలో ప్రాణరక్షణ కల్పించే కేంద్రాలుగా ప్రభుత్వ ఆసుపత్రులు నిలుస్తూనే ఉండాలి. ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగం కలిసి పనిచేసినప్పుడే ప్రజలకు సమగ్ర ఆరోగ్య సేవలు అందించగలుగుతాయి. డాక్టర్ చింతా ప్రభాకర్ రెడ్డి %మీా వీజష్ట హృదయ, ఊపిరితిత్తుల శస్త్రచికిత్స నిపుణులు ప్రభుత్వ సర్వజన



వైద్యశాల, కర్నూలు

# అన్నదాన పథకానికి విరాళాలు



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో నిత్యం భక్తుల కోసం అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి భక్తులు విరాళాలు అందజేశారు. సోమవారం మహానంది మండలం మసీదుపురం గ్రామానికి చెందిన తెదేపా నాయకులు, మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి రూ.10,116 వేలు విరాళంగా ఆలయ పర్యవేక్షకులు నీలకంఠరాజుకు అందజేశారు. అదేవిధంగా నంద్యాలలోని నూనెపల్లెకు చెందిన రమాదేవి రూ.10,116 అందజేశారు. విరాళంగా అందజేసిన దాతలను అభినందించి, బాండులను, స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

## డోన్ కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ నిధులు రూ. 6 లక్షలు మంజూరు .



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం, డోన్ పట్టణంలోని 7 వ వార్డులో ఉన్న సి హెచ్ సి భవనం తక్షణ మరమ్మత్తుల కోసం ఎంపీ ల్యాండ్స్ నిధులు రూ. 6 లక్షలు మంజూరు చేస్తున్నట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి సోమవారం తెలిపారు. ఈ మేరకు నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అవసరమైన పరిపాలన అనుమతులు కూడా ఇవ్వడం జరిగిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. 2024-25. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ., 18వ ఎల్ ఎస్, నంద్యాల పార్లమెంటరీ నియోజకవర్గం-2024-25 సంవత్సరానికి పరిపాలనా అనుమతి ప్రకారం ప్రతిపాదించబడిన పనుల జాబితా–ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని, సంబంధిత ఇంజనీర్లు సకాలంలో పనులు పూర్తి చేయాలని, పనులు నాణ్యతగా చేయాలని ఎంపీ కోరారు.

# కర్నూలులో దారుణం: కీర్తి స్కూల్ గోడ కూలి విద్యార్థి మృతి







**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు నగరం సోమవారం ఉదయం విషాదంలో మునిగిపోయింది. కవాడి గేరిలోని కీర్తి హై స్కూల్ గోడ ఒక్కసారిగా కూలిపోవడంతో ఓ నర్సరీ విద్యార్థి మృతి చెందగా, మరో పది మందికి పైగా చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. చిన్నారి మృతి వార్త తెలిసిన క్షణాలు తల్లిదండ్రుల్లో కన్నీటి సుడిగుండం రేపాయి.

**పనిష్మెంట్‌కు నిలబెట్టగా విషాదం** ఆలస్యంగా స్కూల్‌కు వచ్చిన విద్యార్థులను యాజమాన్యం శిక్షగా క్లాస్‌రూమ్ బయట గోడ పక్కన నిలబెట్టింది. అదే సమయంలో గోడ కూలిపడంతో రాఖీబి (5), ఖాజా మొహిద్దిన్ కుమారుడు అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. మరో విద్యార్థి ప్రశాంత్ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. గాయపడ్డ పది మంది చిన్నారులను స్థానికులు, పోలీసులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

**తల్లిదండ్రుల ఆవేదన**

**స్కూల్ వద్ద ఉద్రిక్తత** ఘటనతో స్కూల్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. "స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం మా పిల్లల ప్రాణాలను బలి తీసుకుంది" అంటూ తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాదు తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు ప్రారంభించాయి.

**శిథిలావస్థలోనే క్లాసులు** స్థానికుల ఆరోపణల ప్రకారం, స్కూల్ భవనం శిథిలావస్థలో ఉన్నా యాజమాన్యం పట్టించుకోలేదని అన్నారు. పాఠశాల గోడలకు ఆనుకుని ఉన్న విద్యుత్ వైర్లు కూడా పెద్ద ప్రమాదకర పరిస్థితి సృష్టించాయని, సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకోలేదని వారు మండిపడ్డారు.

**విద్యార్థి సంఘాల విమర్శలు** సిపిఎం, సిఐటియు, విద్యార్థి సంఘాలు ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనలు చేపట్టాయి. "విద్యాశాఖ నిర్లక్ష్యం వల్లే ఈ దారుణం జరిగింది. లాభాలకే ప్రాధాన్యం ఇచ్చే యాజమాన్యం, బాధ్యతలేమీ లేని అధికారులు కలసి చిన్నారులను బలిచేసారు" అని మండిపడ్డారు.

**మంత్రి టీజీ భరత్ స్పందన** ఘటనపై రాష్ట్ర మంత్రి టీజీ భరత్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చిన్నారి మృతి తమకెంతో బాధ కలిగించిందని, గాయపడిన వారికి క్షేమ చికిత్స అందించాలంటూ వైద్యులను ఆదేశించినట్టు తెలిపారు. బాలుడి కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

**కఠిన చర్యలే డిమాండ్** ఓ చిన్నారి అమూల్య ప్రాణం కోల్పోయిన తర్వాత కూడా స్కూల్ యాజమాన్యం ఎలాంటి స్పందన ఇవ్వకపోవడంపై తల్లిదండ్రులు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "ఇలాంటివి ఆగాలంటే నిర్లక్ష్యపు యాజమాన్యాలపై కఠిన శిక్షలే పరిష్కారం" అని గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

## టీడీపీ నేత పలుచాని మృతికి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి సంతాపం.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం తూర్పు ప్రాతకోటకు చెందిన టీడీపీ నేత , బైరెడ్డి వర్గం పలుచాని రాజశేఖర్ రెడ్డి (72) ఆదివారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సోమవారం తూర్పు ప్రాతకోటకు వెళ్లి ముఖ్య అనుచరుడిగా ఉన్న పలుచాని రాజశేఖర్ రెడ్డి భౌతిక శరీరానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, మృతుడి భార్య కళావతమ్మ, కూతుళ్లు స్వర?లత, శ్రీలక్ష్మిలను బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఓదార్చి, సానుభూతి తెలిపారు. పలుచాని రాజశేఖరరెడ్డి మృతి టీడీపీకి, తనకు తీరనిలోటని, ఆయన కుటుంబానికి తన సహకారం ఎల్లపుడు ఉంటుందని బైరెడ్డి భరోసా ఇచ్చారు.

## రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలని పిలుపునిచ్చిన ఎస్ డి పి ఐ( సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ) నంద్యాల జిల్లా నాయకులు.

**నంద్యాల అసెంబ్లీ పరిధిలోని పంచాయితీ మరియు వార్డు నాయకులతో సమావేశమై ఏ ఏ వార్డులలో, పంచాయతీలలో పోటీ చేయాలి మరియు అభ్యర్థులు ఎవరు ఉండాలే అనే దానిపై చర్చ నిర్వహించిన నాయకత్వం.**

**పల్లె వెలుగు నంద్యాల.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ నాయకులు హుస్సేన్ పీరా ముఖ్యఅతిథిగా పాల్గొని నంద్యాల అసెంబ్లీ పరిధిలోని నాయకుల మరియు కార్యకర్తల నుండి స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడానికి దరఖాస్తులు స్వీకరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు అతావుల్లా ఖాన్ మాట్లాడుతూ సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా దేశవ్యాప్తంగా ఒక ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీగా ఉదవించి ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ ముందుకు సాగుతుందని, అదేవిధంగా నంద్యాలలో కూడా గత 15 సంవత్సరాలుగా ఎన్నో రకాలుగా ప్రజా శ్రేయస్సు కోసం, ప్రజల సమస్యల కోసం నిరంతరం గళమెత్తుతూ ముందుకు సాగుతుందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు ఎస్డిపిఐ పార్టీ అభ్యర్థులను బలపరిచి, గెలిపించి మున్సిపాలిటీలకు, పంచాయతీలకు పంపిస్తే ఇంకా ఎక్కువగా ప్రజా శ్రేయస్సు కోసం పార్టీ పనిచేస్తుందని తెలిపారు. హుస్సేన్ పీరా మాట్లాడుతూ నంద్యాల అసెంబ్లీ పరిధిలోని వార్డు, పంచాయతీ నాయకులు మరియు కార్యకర్తలకు ఈరోజు స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడానికి దరఖాస్తులు స్వీకరించామని, ఈ దరఖాస్తుల పై చర్చించి అర్హులైన అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రకటిస్తామని పేర్కొన్నారు. నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాస్ హుస్సేన్ మాట్లాడుతూ నంద్యాల పరిధిలోని చాలా వార్డులలో మరియు మేజర్ పంచాయతీలలో పోటీ చేయడానికి పార్టీ సిద్ధంగా ఉందని పార్టీ నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. నంద్యాల అసెంబ్లీ అధ్యక్షులు వి హనీఫ్ మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం పనిచేసే మరియు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేసె ఎస్డిపిఐ పార్టీని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపించాలని ప్రజలకు కోరారు. ఈ సమావేశంలో అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మక్బూల్ బాషా, అసెంబ్లీ నాయకులు ఈశ్వర్ రెడ్డి,సులేమాన్, మాజీద్ ఖాన్,రిజ్వాన్ ఆలం, సుల్తాన్, కరిముల్లా పాల్గొన్నారు.



## ఘనంగా మిల్టన్ గ్రామర్ హైస్కూల్‌లో హిందీ దివస్, ఇంజనీర్స్ డే వేడుకలు

**ఆదోని రూరల్ పల్లె వెలుగు సెప్టెంబర్ 15** స్థానిక మిల్టన్ గ్రామర్ హైస్కూల్‌లో హిందీ దివస్ మరియు ఇంజనీర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సి.హెచ్. రమేష్ బాబు మాట్లాడుతూ సెప్టెంబర్ 14న దేశ అధికార భాష హిందీగా గుర్తించబడిన విషయాన్ని గుర్తు చేశారు. ఉత్తర భారతదేశంలో హిందీ విస్తృతంగా మాట్లాడబడుతుందని, 1949లో రాజ్యాంగ సభ హిందీని అధికార భాషగా ప్రకటించిందని వివరించారు.

పాఠశాల ప్రిన్సిపాల్ నాగరాజు మాట్లాడుతూ భారతదేశంలో 40 శాతం పైగా ప్రజలు హిందీని మాట్లాడుతున్నారని, కబీర్, తులసీదాస్, ప్రేమ్చంద్ వంటి మహనీయులు హిందీ భాషను అభివృద్ధి చేసి, ప్రపంచానికి పరిచయం చేశారని తెలిపారు. హిందీని చాలామంది "నేషనల్ లాంగ్వేజ్" అని పొరపాటుగా అనుకుంటారని, కానీ అది "ఆఫీషియల్ లాంగ్వేజ్" మాత్రమేనని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదే విధంగా ఇంజనీర్స్ డే సందర్భంగా రమేష్ బాబు భారతదేశ మహనీయ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితం, కృషి గురించి విద్యార్థులకు వివరించారు. రోడ్లు, భవనాలు, ఆనకట్టల నిర్మాణం వంటి ఇంజనీరింగ్ రంగంలో ఆయన ముందుచూపుతో చేసిన సేవలు విశేషమని తెలిపారు. ప్రిన్సిపాల్ నాగరాజు మాట్లాడుతూ నీటి నిల్వ, పంటల సాగు విషయంలో విశ్వేశ్వరయ్య చేసిన ఆలోచనలు నేటికీ ప్రస్తుతానికీ ప్రాముఖ్యమున్నవని పేర్కొన్నారు. నేడు ఉపయోగిస్తున్న ఫ్యాన్స్, మొబైల్ ఫోన్లు, కార్లు, కంప్యూటర్లు వంటి సాంకేతిక పరికరాల వెనుక ఇంజనీర్ల కృషి ఉందని గుర్తుచేశారు. విశ్వేశ్వరయ్య కు 1955లో భారతరత్న పురస్కారం లభించిందని తెలిపారు. ఈ సందర్భంగా సీఈఓ శ్రీ బి. వెంకటేశ్వర్ హిందీ దివస్, ఇంజనీర్స్ డే ప్రాముఖ్యతను వివరించారు. సుశీల, లావణ్య, మెహ్రూనీస తదితరులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.



# ఆళ్లగడ్డ అమ్మవారిశాలలో 22 నుండి ఘనంగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు...

## అందరి సహకారంతో ఉత్సవాల నిర్వహణకు భారీ ఏర్పాట్లు.. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేవిశెట్టి హరీష్ బాబు



**ఆళ్లగడ్డ ప్రతినిధి, సెప్టెంబర్ 15పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారి శాలలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఈ ఏడాది అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేవిశెట్టి హరీష్ బాబు తెలిపారు. స్థానిక అమ్మవారి శాలలో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. ఈనెల 22 నుండి అక్టోబర్ మూడో తేదీ వరకు శరన్నవరాత్రి ఉత్సవాలు జరుపుతున్నట్లు తెలిపారు. ఈ ఏడాది విశేషంగా 11 రోజులపాటు అమ్మవారి ఉత్సవాలు రావడం జరిగిందన్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిశాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో, కటౌట్లతో అలంకరించినట్లు తెలిపారు. ఈ సందరరేగా ఆర్యవైశ్య సంఘ నాయకులు, కమిటీ సభ్యులు దసరా పండుగ ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. శరన్నవరాత్రి ఉత్సవాల వివరాలను మీడియాకు వెల్లడించారు. ఈనెల 22న ఆశ్వీజ శుద్ధ పాడ్యమి సోమవారం శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి అలంకారం, 23న శ్రీ అన్నపూరా? దేవి అలంకారం, 24న శ్రీ గాయత్రీ దేవి అలంకారం, 25న శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకారం, 26న్న తోట ఉత్సవం, శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి అలంకారం, 27న శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారం, 28న శ్రీ శారదా దేవి అలంకారం, 29న మూలా నక్షత్రం శ్రీ సరస్వతీ దేవి అమ్మవారి అలంకారం, 30న శ్రీ దుర్గాష్టమి పర్వదినం సందరరేగా శ్రీ మహిషాసుర మర్దిని దేవి అలంకారం, అక్టోబర్ 1న శ్రీ దుర్గాదేవి అలంకారం, 2న దసరా సందరరేగా శ్రీ విజయలక్ష్మి దేవి అలంకారం, 3న పాన్పు సేవ అలంకారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

తమిళనాడు చెందిన అలంకార నిపుణులు కే సౌందర్య రాజన్ ఆధ్వర్యంలో అమ్మవారికి నిత్య అలంకరణ ఉంటుందని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేవి శెట్టి హరీష్ బాబు తెలిపారు. గ్రామోత్సవ రోజున విశేష బాణసంచాతో పాటు, ప్రతినిత్యం సాంస్కృతిక కార్యక్రమాలు, చండీ హెూమ కార్యక్రమం లోక కళ్యాణార్థం ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు హరీష్ బాబు తెలిపారు. ఆర్యవైశ్య సంఘం, దసరా పండుగ కమిటీ, అవోపా, శ్రీ వాసవి మహిళా సంఘం, శ్రీ వాసవి యువజన సంఘం, శ్రీ వాసవి సేవాదళ్ సభ్యుల సహాయ సహకారాలతో ఈ ఏడాది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దసరా ఉత్సవాల ముగింపు సందరరేగా ఆలయావరణలో చక్రస్నానం నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు హరీష్ బాబు వివరించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారి ఉత్సవాలను తిలకించి శ్రీ వాసవాంబ అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆర్యవైశ్య సంఘ నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు బైసాని రవి ప్రకాష్, టంగుటూరి ప్రసాదరావు, ఉపాధ్యక్షులు పేరూరు విజయ్ కుమార్, నిచ్చెన మెట్ల రామయ్య, గుండా నాగ ప్రదీప్, అలవాల శివ చరణ్, ప్రధాన కార్యదర్శి సూరే గోవిందరాజులు, సహాయ కార్యదర్శి చాటకొండ పోలయ్య, లగిసటి సుబ్రహ్మణ్యం, గంగిశెట్టి వెంకటేశ్వర్లు, కోశాధికారి రేపాకుల శ్రీనివాసులు, పువ్వడి సురేంద్ర కుమార్, జూటూరు మోహన్ రావు, ఉప కోశాధికారి గాదంశెట్టి గణేష్, దొంతు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ సోయా బీన్స్ విత్తనాల వల్ల నష్టపోయిన రైతును ఆదుకోవాలి...






**పల్లె వెలుగు దినపత్రిక గడివేముల** వెలుగోడు మండలం మహా గుజరాత్ సీడ్స్ కంపెనీ వారి ఎం.జి 351 సోయా బిన్స్ విత్తనాల వల్ల వెలుగోడు మండలం వేల్పనూరు గ్రామానికి చెందిన కౌలు రైతు బ్రహ్మయ్య నకిలీ విత్తనాల వల్ల నష్టపోయారని తెలిసి అఖిల భారత రైతు కూలీ సంఘం నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు బి ఆనంద్ ఆదివారం పంట పొలాలను పరిశీలించడం జరిగింది. ఈ సందరరేగా బి ఆనంద్ మాట్లాడుతూ ఆరుగాలం ఎండనక వాననక కష్టపడి పంటను పండించే రైతులు ఏటా. ఏటా నకిలీ విత్తనాల వల్ల నష్టపోతున్నారని వీటిని అరికట్టడంలో అగ్రికల్చర్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు .వేల్పనూరు గ్రామానికి చెందిన కౌలు రైతు బ్రహ్మయ్య 18 ఎకరాలు భూమిని కౌలు తీసుకొని వేల్పనూరు గ్రామ కాపరుస్తులైన పరమేశ్వర్ రెడ్డి ద్వారా మహా గుజరాత్ సీడ్స్ కంపెనీ వారి ఎం.జి 351 సోయాబీన్స్ విత్తనాలు కొనడం జరిగింది. ఒక ప్యాకెట్ 25 కేజీలు చొప్పున ఉన్న 35 బ్యాగులను కొనడం జరిగింది. పంట వేసి నాలుగు నెలలు అవుతున్న ఇంతవరకు ఒక కాయ కూడా కాయ లేదు 18 ఎకరాల భూమికి మునుగుత్తగా ముందే కౌలు డబ్బులు ఇవ్వడం జరిగింది. వీటితోపాటు విత్తనాల ఖర్చు. మందుల ఖర్చు మొత్తం 20 లక్షల దాకా పెట్టుబడి పెట్టినాడని అప్పు ద్వారా తెచ్చిన ఈ డబ్బులు ఏ రకంగా కట్టాలని మరింత క ృంగిపోతూ నాకు ఆత్మహత్య శరణమని రైతు మా ముందర ఆవేదన వ్యక్తం చేశారన్నారు. కావున నకిలీ విత్తనాలు సప్లై చేసిన మహా గుజరాత్ సీడ్స్ కంపెనీ వారిపై మరియు ఎటువంటి బిల్లులు ఇవ్వకుండా ఎటువంటి లైసెన్స్ లేకుండా రైతులకు మాయమాటలు చెప్పి నకిలీ విత్తనాలు సప్లై చేసిన పరమేశ్వర్ రెడ్డి పై నంద్యాల జిల్లా కలెక్టర్ గారు. మరియు అగ్రికల్చర్ అధికారి జెడి గారు వెంటనే చర్యలు తీసుకొని కౌలు రైతు బ్రహ్మయ్యను ఆదుకొని పంట నష్టపరిహారం ఇప్పించాలని లేనియెడల రైతాంగాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధపడతామని ఆయన హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలీ సంఘం మండల నాయకులు ఎస్ చాంద్ బాషా. రైతు బ్రహ్మయ్య .అతని భార్య. పందు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి అర్జీదారుడు సంతృప్తి చెందాలి

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 23 ఫిర్యాదులు




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో సమస్య తెలిపిన ప్రతి అర్జీదారుడు సంత ృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 23 అర్జీలు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష?, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# క్రిటికల్ కేర్ యూనిట్ పనులను వేగవంతం చేయండి:

## జీజీహెచ్ సూపరింటెండెంట్ ఆదేశం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల (జీజీహెచ్) లో నిర్మాణంలో ఉన్న క్రిటికల్ కేర్ యూనిట్ (సీసీయూ) పనులను వేగంగా పూర్తి చేయాలని ఆసుపత్రి అడిషనల్ డీఎంఈ, సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు ఆదేశించారు. రోగులకు అత్యవసర సమయాల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ సీసీయూ చాలా ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. సోమవారం ఏపీఎంఎస్ఐడీసీ ఇంజనీర్లు మరియు కాంట్రాక్టర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన పనుల పురోగతిపై సమీక్షించారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, ఆధునిక ప్రమాణాలతో సీసీయూను నిర్మించాలని సూచించారు. సివిల్ వర్క్‌తో పాటు, విద్యుత్ వ్యవస్థ, ఆక్సిజన్ లైన్లు, సెంట్రల్ మానిటరింగ్ సిస్టమ్‌తో సహా అన్ని మౌలిక సదుపాయాలను సకాలంలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ యూనిట్ పూర్తయితే అత్యవసర స్థితిలో ఉన్న రోగులకు తక్షణ వైద్య సేవలు అందుతాయని, దీనిని నిరీ?త గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూపరింటెండెంట్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆసుపత్రిలోని ఇతర ఉన్నతాధికారులు, ఏపీఎంఎస్ఐడీసీ ఇంజనీర్లు మరియు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలో గోడ కూలి విద్యార్థి మృతి

## ఎంపీ బస్తిపాటి నాగరాజు దిగ్భ్రాంతి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో గోడ కూలి విద్యార్థి మృతి చెందిన ఘటనపై ఎంపీ బస్తిపాటి నాగరాజు తీవ్ర దిగ్గారేతి వ్యక్తం చేశారు. ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థి ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఆయన అన్నారు. మ ృతి చెందిన విద్యార్థి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడిన ఇతర విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు ఎంపీ సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావ ృతం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. పాఠశాల యాజమాన్యాలు భద్రతా ప్రమాణాలను పాటించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

# మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై ఉద్యమించాలి

## మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు . నిర్మల




**ఆదోని రూరల్ పల్లె వెలుగు సెప్టెంబర్ 15** దేశంలోనూ, రాష్ట్రంలోనూ మహిళలపై నిత్యం జరుగుతున్న దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలు లాంటి అఘాయిత్యాలపై మహిళలందరం కలిసి ఐక్యమై ఉద్యమించాలని అఖిలభారత ప్రజాతంత్రమహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు %ూ% నిర్మల పిలుపునిచ్చారు. సోమవారం ఆదోనిలో మహిళా సంఘం మహాసభలు జరిగాయి. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన %ూ%.నిర్మల మాట్లాడుతూ మహిళలకు అన్ని విధాల రక్షణ కల్పిస్తామని మాటలు చెబుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల భద్రత విషయంలో తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇందువల్లనే మహిళలపై రోజురోజుకీ దాడులు దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డకు 1500 రూపాయలు ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని, పొదుపు సంఘాల రుణాలను రద్దు చేయాలని, మహిళా అభ్యున్నతికి తగినన్ని నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఆదోనిలో మహిళా ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సౌకర్యాలు మరియు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ మహాసభలో మహిళా సంఘం జిల్లా నాయకురాలు పిఎస్ సుజాతమ్మ. పాండవగల్ గ్రామ సర్పంచ్ కె ఉమాదేవి, మాజీ కౌన్సిలర్ పిఎస్. ముత్తమ్మ, ఆర్ మక్బూల్ బాను, బి పద్మ కే మునెమ్మ, పి. దస్తగిరమ్మ, కిష్టమ్మ, తిక్కమ్మ, మహేంద్రమ్మ, నాగమ్మ, జయలక్ష్మి, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

# చుట్టపు చూపుగా వస్తుంటారు బుట్టా రేణుక

## 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి పునాది వేసింది బీవీనే

## సూపర్ సిక్స్ పథకాలను ఓర్వలేక అసత్య ఆరోపణలు

## మధు బాబు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు

## అభివృద్ధి,సంక్షేమం గురించి చర్చకు వైసీపీ సిద్ధమా టీడీపీ నాయకులు

**ఎమ్మిగనూరు, పల్లె వెలుగు సెప్టెంబర్ 15** ఎమ్మిగనూరు నియోజకవర్గం అభివ ృద్ధికి కేరాఫ్ అడ్రస్ బీవీ కుటుంబం అని,ప్రజలను ఎవరినీ అడిగిన చెబుతారని,ఎమ్మిగనూరులో జరుగుతున్న అభివ ృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ ఇంచార్జి బుట్టా రేణుక వారి,పార్టీ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడి అపద్దాలకు కేరాఫ్ గా నిలుస్తున్నారు అని పట్టణ టీడీపీ అధ్యక్షుడు మాచాని మహేష్ అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో వారు విలేఖర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చుట్టపు చూపులగా బుట్టా రేణుక నెలకు ఒక్కసారిఎమ్మిగనూరుకు వచ్చి మీడియా ముందు కనబడుతున్నారని విమర్శించారు.2014-2019 మధ్య ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి స్వర్గీయ బీవీ మోహన్ రెడ్డి కల ఎమ్మిగనూరులో 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చాలనది.ఆయన కలను నిజం చేయాలని ఆనాటి ముఖ్యమంత్రి ఇప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎమ్మిగనూరుకు వంద పడకల ఆసుపత్రి శిలాఫలకు ఆవిష్కరణ చేసి భూమి పూజ చేశారన్నా విషయాన్ని వైఎస్ఆర్సిపి నాయకులు మరిచిపోయి మాట్లాడుతున్నారు అని అన్నారు. వైసిపి ప్రభుత్వ హాయంలో ప్రాణవాయువు కింద 25 లక్షలతో ఆక్సిజన్ మిషన్ ఏర్పాటు చేసిన వారం రోజులకేవ ఆక్సిజన్ పైపు చెడిపోతే మరమ్మత్తులు చేయించలేకపోయారు.మీ ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాన్ని మళ్లీ మీరే గుర్తు చేసుకుంటున్నారు.మీరు కేవలం కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాల మీద అసూయతో మాట్లాడుతున్న మాట ఇది అని అన్నారు.ప్రచార ఆరాటోలకే బుట్టా ఫౌండేషన్ అభివ ృద్ధికి కాదు అని అన్నారు.ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివ ృద్ధికి ముందుంటున్నాను అని చెప్పుకునే బుట్టా రేణుక ఎంపీ గా ఉంటూ నాగలదిన్నె గ్రామాన్ని దత్తత తీసుకొని గ్రామంలోఎంత అభివ ృద్ధి చేశారో చెప్పాలి అని అన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నీటి సమస్యను తీర్చడానికి ప్రతి గ్రామంలో వాటర్ గ్రిడ్, జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ తాగునీటి పైప్లైన్ ఏర్పాటు చేసిన ఘనత ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి కి కూటమి ప్రభుత్వానికి దక్కుతుంది అని అన్నారు. మాజీ కౌన్సిలర్ మధుబాబు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు లేదంటే నీకు గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్ష,ప్రధాన కార్యదర్శిలు కల్లీముల్లా,దామా నరసింహులు,హెచ్.డి.సి మెంబర్అంబేద్కర్,నాయకులు మల్లెల అల్ ఫ్రెడ్ రాజు,నరసప్ప, విజయలక్ష్మిలు పేర్కొన్నారు.



# ఘనంగా శ్రీ రవీంద్ర భారతి పాఠశాల యందు హిందీ భాషవేడుకలు



**గడివేముల మండలం, నంద్యాల జిల్లా:-** శ్రీ రవీంద్ర భారతి పాఠశాల యందు హిందీ భాషా దినోత్సవ వేడుకలు పాఠశాల యాజమాన్యంవారు సుబ్బారాయుడు, రాఘవేంద్ర అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు యాజమాన్యం వారు మాట్లాడుతూ అధిక సంఖ్యలో మాట్లాడేభాష హిందీ భాషఅని పలకడానికి సులభంగా అందరికి అర్ధమయ్యేభాష హిందీ భాష అని ప్రతిఒక్కరు కూడా హిందీ భాషను ప్రోత్సహించాలని పేర్కొన్నారు అనంతరం పాఠశాల హిందీ ఉపాధ్యాయులురాలు జ్యోతి మాట్లాడుతూ1949లో సెప్టెంబర్ 14న రాజ్యాంగ పరిషత్ లో హిందీ భాషను జాతీయ భాషగా గుర్తించినట్లు చెప్పారు. అప్పటినుండి హిందీ దివస్ వేడుకలు నిర్వహించుకున్నట్లు చెప్పారు. ఈ సందరరేగా విద్యార్థులు హిందీ ఉపాధ్యాయురాలును శాలువా పూలమాతో సన్మానించారు తదనంతరం విద్యార్థులకు హిందీ భాష దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ వ్యాచారచన పోటీలు వక ృత్వ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు అలాగే నంద్యాల రావుస్ కాలేజీ హిందీ అధ్యాపకులు ఫరిద్ వితరణ చేసిన హిందీ పుస్తకాలు పంపిణీ చేశారు తధానంతరం విద్యార్థులు వివిధ సాంస ృతిక కార్యక్రమంలో పాల్గొన్నారు అలాగే పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం వారు సుబ్బారాయుడు, రాఘవేంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంశీక ృష? పాఠశాల ఉపాధ్యాయ బ ృందం, విద్యార్థులు పాల్గొన్నారు

# కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌కు భారీగా ఫిర్యాదులు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఏకంగా 81 ఫిర్యాదులు ఎస్పీ కార్యాలయానికి వచ్చాయి. వీటిని స్వీకరించిన ఎస్పీ, ప్రతి సమస్యపైనా విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందరరేగా మాట్లాడిన ఆయన, ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసం చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉద్యోగాలు కేవలం పోటీ పరీక్షలలోని ప్రతిభ ఆధారంగానే లభిస్తాయని, డబ్బులు ఇస్తే ఉద్యోగాలు ఇప్పిస్తామనే వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని హెచ్చరించారు.

**వచ్చిన ఫిర్యాదులలో కొన్ని ముఖ్యాంశాలు:** ఉద్యోగ మోసం: ఎమ్మిగనూరుకు చెందిన కొండయ్య తన భార్యకు ఎస్బీఐలో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి రూ. 5 లక్షలు మోసం చేశారని ఫిర్యాదు చేశారు. సైబర్ మోసం: డిజిటల్ అరెస్టు పేరుతో ఫోన్ చేసి, నకిలీ వారెంట్ పంపి రూ. 8.4 లక్షలు కాజేసినట్లు కర్నూలుకు చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేశారు. భూ వివాదాలు: కొందరు సర్వేయర్లు తమ భూమిని ఆక్రమించుకోవడానికి హద్దురాళ్లను తొలగించారని పత్తికొండకు చెందిన పెద్దహుల్తెన్న ఎస్పీకి విన్నవించారు. పంట నష్టం: తన కంది పంటను ముగ్గురు వ్యక్తులు నాశనం చేశారని ఉలిందకొండకు చెందిన ప్రవీణ్ కుమార్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ట్రాక్టర్ మోసం: ట్రాక్టర్ కోసం షూరిటీ ఇస్తే, తీసుకున్న వ్యక్తి మోసం చేసి వాహనంతో పరారయ్యాడని సుదర్శన్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. ప్రజల నుంచి వచ్చిన ఈ ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, పలువురు సీఐలు పాల్గొన్నారు.



# శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి

**సెలవు దినాల్లో తరగతులు నిర్వహించిన శ్రీ చైతన్య పాఠశాలపై విచారణ చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలి. డి ఎస్ ఎఫ్, ఆర్ పి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘాలు డిమాండ్. సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం. సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ వినతిపత్రం ఇచ్చిన విద్యార్థి సంఘాల నాయకులు. తక్షణమే విచారణ చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్.**

ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 15



ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి డి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ ఆర్ పి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బాలు మాట్లాడుతూ పాఠశాల ముందు ఫీజుల పట్టిక బహిరంగంగా వేయాలి. అలాగే స్కూల్ ఫీజు యూనిఫామ్ ఫీజు బుక్స్ ఫీజు ఎంత తీసుకుంటున్నారో అనే విషయం పైన తక్షణమే విచారం చేయాలి, అలగే ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ చైతన్య పాఠశాల  సెలవు దినాల్లో తరగతులు నడుపుతున్న కూడా ప్రభుత్వ జిల్లా విద్యా శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ఇవాళ అనేక రకాలుగా సెలవు దినాల్లో కూడా చదువు పేరుతో విద్యార్థులకు చదువుల పేరుతో ఒత్తిడి చేస్తూ చైతన్య పాఠశాల లో సెలవు దినాల్లో కూడా తరగతులు కొనసాగించడం చాలా దారుణం, కావున విద్యార్థులకు చదువు అనే ఒత్తిడి లేకుండా విద్యార్థులకు చదువుతోపాటు ఆరోగ్యం ఆలాగే విద్యార్థులు ఒత్తిడికి గురై సూసైడ్ చేసుకునే అవకాశాలు ఉన్నాయి. అని, డీఎస్ఎఫ్,

ఆర్ పి ఎస్ ఎఫ్విద్యార్థి సంఘంగా కోరుతున్నాము అలాంటి ఒత్తిడి విద్యార్థులకు లేకుండా చూడాల్సిన అవసరం విద్య అధికారులకు ఎంతైనా ఉందని ఈ సందరరేగా గుర్తు చేస్తున్నాం లేనిపక్షంలో డీఈవో కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మరొక్కసారి జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ నాయకులు గిడ్డయ్య వినోద్ సూరి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీయుపి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన వైద్య బృందం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 16: బండి ఆత్మకూరు లోని కుమ్మరి కుంటలో ఉన్న ఎంపీపీ పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బ ృందం సోమవారం సందర్శించారు. సంచార చికిత్స ప్రోగ్రాంలో భాగంగా ఎంపీ యూపీ పాఠశాలను సందర్శించి అక్కడి వసతులను గురించి వైద్యాధికారి సవిత విచారించారు. పాఠశాలలో పిల్లల ఆరోగ్య పరిస్థితులు ఎలా ఉన్నాయి, వారికి ఎక్కడ వైద్య పరీక్షలు చేస్తున్నారు అన్న విషయాలను గురించి సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ రెడ్డిని వైద్యాధికారి సవిత ప్రశ్నించి విచారించారు. మెనూ ప్రకారంగా పిల్లలకు సోమవారం ఎటువంటి ఆహారాన్ని అందించారని కూడా అడిగారు. ఆలు కర్రీ అన్నం ఉడికించిన గుడ్డు చిక్కిలను ఇవ్వడం జరిగిందని ప్రధాన ఉపాధ్యాయుడు సుధాకర్ రెడ్డి వైద్యాధికారికి వివరించారు. ప్రతి గురువారం ఐరన్ పోలిక్ యాసిడ్ ఇవ్వాలని ఆయనకు సూచించారు. తరువాత పాఠశాలకు సంబంధించిన వంటగదిని కూడా వైద్యాధికారి పరిశీలించారు. తర్వాత అంగన్వాడి సెంటర్ ను సందర్శించి అక్కడి పరిస్థితులను గురించి అంగన్వాడీ టీచరు సునీతను వైద్యాధికారి అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి సెంటర్ లో ఎంతమంది పిల్లలు ఉన్నారు వారికి మెనూ ప్రకారం భోజనాలు పెడుతున్నారా లేదా అన్న విషయాలపై ఆరా తీశారు. పిల్లలు వయసుకు తగినట్టు బరువు ఉన్నారా, తూకాలు వేస్తున్నారా లేదా?పిల్లలు ఆరోగ్యంగా ఉన్నారా?  అన్న విషయాలను కూడా అంగన్వాడీ టీచర్ ని అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రత గురించి పిల్లలతో ప్రత్యక్షంగా మాట్లాడి విచారించారు.. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ లక్ష్మీదేవమ్మ, ఎం ఎల్ హెచ్ పి బాల సుబ్బమ్మ, ఏఎన్ఎం పుష్పలత, ఆశా వర్కర్లు నాగలక్ష్మి,అరుణ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆదర్శ పాఠశాలను వైద్య సిబ్బంది సందర్శించారు. విద్యార్థులకు వండిన ఆహారాన్ని వైద్యాధికారి సవిత పరిశీలించారు.

# చంద్రబాబు అమరావతి మాదిరిగా... నంద్యాల మెడికల్ కాలేజి గ్రాఫిక్స్ కాదు.... ఇది మాజీ ముఖ్యమంత్రి జగన్ కట్టించినదే ...





## -మాజీ ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి

నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 15 .పల్లె వెలుగు  వైఎస్సార్సీపీ అధికారంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసేందుకు ఆడుగులు వేసి అధికారంలో ఉన్న కాలంలోనే 5 మెడికల్ కళాశాలను సెప్టంబర్ నెల 15వ తేది 2023 సంవత్సరం అట్టహాసంగా ప్రారంభించి నేటికి సరిగ్గా రెండు సంవత్సరాలు కావస్తున్నది. దిగ్విజయంగా మూడవ సంవత్సరం మెడికల్ అడ్మిషన్ల ప్రక్రియను ప్రభుత్వం చేపడుతున్నది. ఇది వాస్తవం కాదా? ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రాఫిక్స్ తో అమరావతిని స ృష్టించినట్లు మాజీ మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న 5 మెడికల్ కళాశాలలను గ్రాఫిక్స్ చేయలేదని, ఇందుకు నిలువెత్తు సాక్షాలుగా నంద్యాల మెడికల్ కళాశాల ఉందని ఇది వాస్తవమని నిజాలు చారిత్రక నిర్మాణాలు కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత కళ్లకు కనిపించలేదా అని నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష హెూమంత్రి చేసిన అసత్యపు ప్రచారంపై తీవ్రంగా మండిపడ్డారు. ఈ మేరకు వాస్తవాలను, నిజానిజాలను ప్రజలకు కూటమి ప్రభుత్వ నేతలకు తెలియజేసేందుకు సోమవారం నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రాగణంలో కళాశాల ఎదురుగా మీడియా సమావేశం నిర్వహించి నిజాలను నిగ్గు తెల్చారు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష.ఈ సందరరేగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష మాట్లాడుతూ.....మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని, దశల వారిగా 5మెడికల్ కళాశాలను సెప్టంబర్ నెల 15వ తేది నాటికి నంద్యాల మెడికల్ కళాశాలతో సహా మచిలీపట్నం, ఏలూరు, రాజమహేంద్రవరం, విజయనగరంలో అట్టహాసంగా ప్రారంభించడం జరిగిందన్నారు. నేటికి ఈ మెడికల్ కళాశాలలు ప్రారంభించి 2 సంవత్సరాలు పూర్తి అయ్యాయని, అలాగే ఈ విద్యాసంవత్సరంలో 3వ సారి అడ్మిషన్ల ప్రక్రియకూడా ప్రారంభించి పూర్తి కావస్తుందని తెలిపారు. చారిత్రక ఆధారాలు ఉన్నవాటిని కూడా కాదని రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వార నంద్యాల మరియు ఇతర నాలుగు ప్రాంతాలలో నిర్మించిన మెడికల్ కళాశాలల ఆనవాళ్లు లేవని మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాయ చేశాడని మంత్రాలు వేస్తాడని హాస్యాస్పద వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందని



అన్నారు. చంద్రబాబు నాయుడు మాదిరి అమరావతిని గ్రాఫిక్స్ లో చూపించినట్లు నంద్యాల మెడికల్ కళాశాలను చూపడం సాధ్యం కాదని.. ఒక్కసారి చారిత్రక మెడికల్ కళాశాల నిర్మాణాలను కళు పెట్టుకుని చూడాలని వాస్తవాలను, నిజానిజాలను తెలుసుకొని మాట్లాడాలని మంత్రి అనిత చేసిన అసత్యపు ఆరోపణలపై తీవ్రంగా మండిపడ్డారు. నంద్యాల మెడికల్ కళాశాలకు అనుమతులు రావడానికి మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, నాటి జిల్లా కలెక్టర్ ఎంతో ప్రయత్నాలు చేసి చివరకు మెడికల్ కళాశాలను ప్రారంభించామని గర్వంగా చెబుతున్నామన్నారు. టీడీపీ నాయకులు మెడికల్ కళాశాల అనుమతులు రాకుండా కోర్టులలో కేసులు వేశారని అయినా అనేక సార్లు కోర్టుల వెంట తిరిగి మెడికల్ కళాశాలను సాధించామన్నారు. ఈ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 150 మంది వైద్య విద్యార్థులు, రెండవ సంవత్సరంలో 150 మంది వైద్య విద్యార్థులు అలాగే ఈ విద్యా సంవత్సరంలో 150 మంది వైద్య విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. నంద్యాల మెడికల్ కళాశాలకు చెందిన మహేష్ అనే ప్రథమ సంవత్సరం చదివిన విద్యార్థి యూనివర్సిటీ టాపర్ గా నిలిచాడన్నది చారిత్రాక సాక్షం అని నంద్యాల మెడికల్ కళాశాల ఎంతో గర్వకారణంగా నిలిచిందన్నారు. ఎన్.ఎం.సీ అనుమతులతో ప్రారంభించిన కళాశాలకు సంబంధించి ప్రస్తుతం నిర్మిస్తున్న భవనాలను నేటికీ కూటమి ప్రభుత్వం పూర్తి చేయలేదని, అలాగే పులివెందులలో మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తి అయినా కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు, కూటమి ప్రభుత్వం తమకు మెడికల్ కళాశాలకు అనుమతులు వద్దని అడ్మిషన్ల ప్రక్రియ రద్దు చేయమని ఎన్.ఎం.సి కి ఉత్తరాలు పంపారని తెలిపారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పీపీపీ విధానంలో నిర్వహించాలని కూటమి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు విధానాలు లోపభూయిష్టమైనదని ఆరోపించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పెండింగ్లో ఉన్న అన్ని నిర్మాణాలను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కూటమి నేతలు నంద్యాల మెడికల్ కళాశాలను ఒక్కసారి టచ్ చేసి చూడాలని ఇది గ్రాఫిక్స్ తో చూపించారా... లేదా అన్న వాస్తవాలు తెలుస్తాయని పేర్కొన్నారు. అనంతరం వారు కళాశాలలోకి వెళ్లి అధికారులతో మాట్లాడి, అటు తర్వాత రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందరరేగా మెడికల్ కళాశాల ఆవరణంలో ఉన్న డా.వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర మార్కెడ్ అధ్యక్షుడు పీపీ నాగిరెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్ని సా, వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీపీ మధు సూధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, మాజీ పీఏ.సి.ఎస్ చైర్మన్ రామసుబ్బారెడ్డి, వైఎస్సార్సీపీ వివిధ విభాగాల నాయకులు రసూల్ ఆజాద్, రమణ, ప్రతాప్ రెడ్డి, బసవేశ్వర రెడ్డి, శివయ్య, కారు రవికుమార్, దేవనగర్ బాష, జాకీర్ హుసేన్, గన్నీకరీం, సోహేల్ రాణా, సాయిరాంరెడ్డి, మునయ్య, లక్ష్మీనారాయణ, కిరణ్, షేక్ రహంతుల్లా, భాస్కర్ రెడ్డి, యూసఫ్, కాల్వనాగరాజు, పార్థసారథి, కౌన్సిలర్లు, క ృష?మోహన్, మేస చంద్రశేఖర్, సాధిక్, సమ్మద్, ఆరిఫ్ నాయక్, తమీమ్, మజీద్, అబ్దుల్ కరీం, మురళి, షేక్ తోహిద్,రామచంద్రుడు,చింత శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గం

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రహదారిపై ధర్నా కార్యక్రమం.**



ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 15 పట్టణ శివారు ఆరెకల్ గ్రామ సమీపంలో నిర్మిస్తున్న ప్రభుత్వ మెడికల్ కళాశాలకు ప్రైవేటీకరణ చేయడం దుర్మార్ధమని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి శశిధర్ ఆవేదన వ్యక్తం చేశారు సోమవారం ప్రవేటీకరణను వ్యతిరేకిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల రహదారిపై ధర్నా నిర్వహించడం జరిగింది ప్రభుత్వం గ్రామీణులకు మెరుగైన వైద్య సేవలను అందించాలన్న ఉద్దేశంతో ఆదోనిలో ప్రభుత్వ వైద్య కళాశాలలను ఏర్పాటు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కళాశాల పనులను నిలిపివేసి పీపీపీ(పబ్లిక్ ప్రైవేటు పార్టనర్షిప్) పద్ధతిలో కొనసాగించడానికి క్యాబినెట్ తీర్మానం చేయడం అన్యాయమన్నారు. ప్రైవేటీకరణతో పేదలకు వైద్యం అందే పరిస్థితి ఉండదని ప్రభుత్వమే వైద్య కళాశాలను నడపాలని డిమాండ్ చేశారు. పీపీపీ విదానాన్ని రద్దు చేయకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# 266 మంది రైతులకు యూరియా పంపిణీ

దొర్నిపాడు సెప్టెంబర్ 15 పల్లె వెలుగు న్యూస్

మండల కేంద్రమైన దొర్నిపాడుసహకార సంఘం నందు సోమవారం సీ,ఈ,వో , బేగ్ఆధ్వర్యంలో 130మంది రైతులకు యూరియాపంపిణీ చేశారు ,ఈ సందరరేగా సీఈవో మాట్లాడుతూ 266బస్తాల యూరియాను 130 మంది రైతులకు పంపిణీ చేసినట్లు ఆయనతెలిపారు, నానో యూరియా ,నానో డీఏపీ, కావాల్సిన రైతులకు అందుబాటులో ఉన్నారు ,ఈ కార్యక్రమంలో సహకార సంఘం సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# ఈర్నపాడు లో పారిశుద్ధ్య పనులు

## పల్లె వెలుగు వార్తకు స్పందన





బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 15: మండల పరిధిలో ఉన్న ఈర్నపాడు గ్రామంలో పారిశుద్ధ్య పనులను చేపట్టారు. అధ్వానంగా ఈర్నపాడు రహదారులు శీర్షికన సోమవారం పల్లె వెలుగులో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. ఈ మేరకు గ్రామంలో పారిశుద్ధ్య పనులను చేపట్టే పనులకు కోను కొన్నారు. గ్రామపంచాయతీ సర్పంచి గొల్ల వెంకట లక్ష్మమ్మ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి సుజాత పారిశుద్ధ్య పనులను చేయించారు. గ్రామంలోని తెలుగుపేట, మెయిన్ బజార్, బస్టాండు, సచివాలయము, బిల్డింగులు, యాదవుల బజార్లు, తదితర ప్రాంతాలలోని వీధులలో బ్లీచింగ్ పౌడర్ ను చల్లించారు. మురికి కాలువలలో పేరుకొని పోయి ఉన్న చెత్తాచెదారాన్ని ఎత్తి వేయించారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఈ విషయాన్ని వెలుగులోకి తెచ్చిన పల్లె వెలుగు పత్రికకు గ్రామస్తులు క ృతజ్ఞతలు తెలియజేశారు.

# నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన విద్యుత్ ఉద్యోగులు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 16 : తమ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు నంద్యాల సర్కిల్ డివిజన్ ఈ ఆర్ సి ఇచ్చిన పిలుపుమేరకు విద్యుత్ ఉద్యోగులు సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 6న జాయింట్ యాక్షన్ కమిటీ ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లినప్పటికీ ప్రయోజనం లేకుండా పోవడంతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని జాయింట్ ఆక్షన్ కమిటీ పిలుపునిచ్చింది. ఈ పిలుపు మేరకు బండి ఆత్మకూరులో పనిచేస్తున్న విద్యుత్ కార్మికులు సోమవారం నల్ల బ్యాడ్జీలను ధరించి విధులకు హాజరై తమ నిరసనను తెలిపారు. ఈనెల 17, 18 తేదీలలో మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఆందోళన తెలుపుతామని 19,  20 తేదీలలో రిలే నిరాహార దీక్షలు చేపడతామని విద్యుత్ సిబ్బంది పేర్కొన్నారు 22న ర్యాలీ ఏర్పాటు చేసి అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వాలని జాయింట్ ఆక్షన్ కమిటీ నిర?యించింది. బండి ఆత్మకూరు విద్యుత్ కార్యాలయం ఎదుట ట్రాన్స్ కో అసిస్టెంట్ ఇంజనీర్ కంబగిరి తోపాటు లైన్ మెన్లు వెంకటయ్య, శ్రీనివాసులు రాంపుల్లయ్య, అసిస్టెంట్ లైన్మెన్లు ఇస్మాయిల్, చంద్రశేఖర్ , హుస్సేనయ్య, తోపాటు షమివుల్లా,  శ్రీధర్  లు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై తమ నిరసన వ్యక్తం చేశారు.

# ఘనంగా మోక్షగుండం జయంతి వేడుకలు.

పాణ్యం, సెప్టెంబర్ 15, పల్లె వెలుగు: జాతీయ ఇంజనీర్స్ డే సందరరేగా సోమవారం మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకను మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ జయచంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి నివాళులర్పించారు. శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ శాంతి రాముడు, డైరెక్టర్ అశోక్ కుమార్, వివిధ విభాగాల హెచ్వోడీలు అధ్యాపకులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## విగ్రహం ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి
### ఆలూరు శాసనసభ్యులు బుసినే విరుపాక్షి.



**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 15** ఈరోజు ఆలూరు నియోజకవర్గం ఆలూరు మండలం మణేకుర్తి గ్రామంలో కొన్ని రోజుల కిందట కురువ ల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ భక్త కనకదాసు విగ్రహం పగలకొట్టిన వారిని కఠినంగా శిక్షించాలి అన్నారు.శాసనసభ్యులు తనవంతుగా 20వేల రూపాయలు శ్రీ శ్రీ శ్రీ భక్త కనకదాసు నూతన విగ్రహం కూర్చోపెట్టడానికి కురువ పెద్దలకు ఇవ్వడం జరిగింది.ఆలూరు శాసనసభ్యులు బుసినే విరుపాక్షి మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం మణేకుర్తి గ్రామంలో శ్రీ భక్త కనకదాసు విగ్రహం పగలకొట్టడం చాలా నీచమైన పని అన్నారు.ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో అనవసరంగా గొడవలు స ృష్టించకండి.ఏదైనా సమస్య ఉంటే కూర్చొని మాట్లాడాలి తప్ప, ఇలా విగ్రహం పగలకొట్టడం మంచి పద్ధతి కాదన్నారు.నేను కూడా డి.ఎస్.పి తో ఫోన్లో మాట్లాడుతూ నిందుతుల వెంటనే అరెస్ట్ చేయాలని అన్నారు.గ్రామాల్లో ఎవరు కూడా లేనిపోని అపోహాలు నమ్మి గొడవలు చెయ్యదు.నేను కూడా నా లెటర్ తో కలెక్టర్ మేడం విగ్రహం ఇప్పుడు ఉన్న చోటే పెట్టాలని వినతిపత్రం ఇస్తాను అన్నారు.వైస్సార్సీపీ పార్టీ అధికారం ఉన్నపుడు విగ్రహాలు పగలకొట్టడం అనేది ఎక్కడ జరగలేదు అని అన్నారు.విగ్రహం పగలకొట్టిన నిందుతులను వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేంద్ర రెడ్డి,వైస్సార్సీపీ మండల కన్వీనర్, జడ్పీటీసీ,ఎంపీపీ,సర్పంచ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,జిల్లా కార్యవర్గ సభ్యులు,తాలూకా కార్యవర్గ సభ్యులు,మండల కార్యవర్గ సభ్యులు,వైస్ ఎంపీపీ లు ఎంపీటీసీ లు,కో కన్వీనర్,వైస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు, బి వి ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## పట్టణంలో వర్షకాలంలో దోమల నియంత్రణకై ప్రత్యేక చర్యలు చేపట్టాలి..... సిపిఎం ....ఆదోని.



ఆదోని పట్టణంలోని అన్ని వార్డులలో దోమల నియంత్రణకై మున్సిపల్ అధికారులు ప్రత్యేకమైన నివారణ చర్యలు చేపట్టాలని సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, తిప్పన్న, పట్టణ కమిటీ సభ్యులు వెంకటేశులు, వీరేష్ ,నాగరాజు, వెంకటేష్,మోహన్ తదితరులు మున్సిపల్ కమిషనర్ క ృష? గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. మీరు మాట్లాడుతూ పట్టణంలో ఈ మధ్యకాలంలో కురిసిన భారీ వర్షాలకు పట్టణంలోని అన్ని వార్లలో ప్రధాన రోడ్లు, వీదులు,కాలనీల్లో మురికి కుంటలుగా మారాయి. అన్ని వార్డులలో ప్రజలపై దోమలు దండయాత్ర చేస్తున్నాయి. దీంతో పట్టణ ప్రజలపై దోమలు దండయాత్ర చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో డయేరియా, మలేరియా, డెంగ్యూ లాంటి సీజనల్ వ్యాధులతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని వారు తెలిపారు. సీజనల్ వైరల్ వ్యాధులతో ప్రజలు వైద్యం కొరకు ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉందని వారు తెలిపారు. కావున దోమల నియంత్రణకై మున్సిపల్ అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టణములో ఫాగింగ్, హైపోద్రవాన్ని, బ్లీచింగ్ పౌడర్ లాంటివి రెగ్యులర్ గా కాలనీలలో ఏర్పాటు చేయాలని వారు కోరారు.

## ఆస్పత్రి నిర్మించిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

### నిర్మించిన ఆరు సంవత్సరాలకి ఆసుపత్రి శిథిలావస్థకు.
### భవనాన్ని నాసిరకంగా నిర్మించి ప్రజల ప్రాణాలతో చెలగాటం.
### ఆలూరు శాసనసభ్యులు బుసినే విరుపాక్షి.

**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 15** ఈరోజు





ఆలూరు నియోజకవర్గం ఆలూరు మండలం కమ్మరచేడు గ్రామంలో ప్రభుత్వ అస్పత్రిని తనిఖీ చేసిన ఆలూరు శాసనసభ్యులు బుసినే విరుపాక్షి అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం 2015లో స్టార్ట్ చేస్తే 2018 లో ఆస్పత్రి ని ప్రారంభించారు.ఆస్పత్రి భవనం నిర్మించిన 6సంవత్సరాలకే ఇలా అవడం చాలాదురద ృష్టకరమన్నారు.ప్రభుత్వ డాక్టర్ ఆస్పత్రి భవనంలో ఒక రూమ్ ను పరిశీలించిన 2 నిమిషాలలో భవనంపై భాగ%శీ% పెచ్చులు ఊడి పడినాయి.కమ్మరచేడు చుట్టుపక్కల గ్రామ ప్రజలందరికీ ఇక్కడ వైద్యం చేపించుకోవాలన్నా భయమేస్తుంది అని అన్నారు.డాక్టర్స్ మరియు నర్సులు బిక్కు బిక్కు మంటూ వైద్యం అందిస్తున్నారు.ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడుతున్న కూటమి ప్రభుత్వం, ప్రజాల ప్రాణాలు అంటే లెక్క లేదన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం ఉన్నప్పుడు సచివాలయాలు ఎంత బాగా కట్టించారో చూడండి ఒకసారి అని అన్నారు.టీఎంహెచ్ఓ ఇప్పటికైనా స్పందించి ఆస్పత్రికి వచ్చి చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేంద్ర రెడ్డి, మల్లికార్జున రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ అనిల్ కుమార్ రెడ్డి, వైస్సార్సీపీ మండల కన్వీనర్, జడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు,తాలూకా కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు,వైస్ ఎంపీపీ లు ఎంపీటీసీ లు, కో కన్వీనర్, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, బి వి ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## సాఫ్ట్వేర్ ప్రోగ్రామింగ్ భాషలపై సమగ్ర శిక్షణా కార్యక్రమం




**పాణ్యం,సెప్టెంబర్15, పల్లె వెలుగు:** సాంకేతిక ప్రగతిని దశలవారీగా అనుసరించి, విద్యార్థుల ఆదర్శవంతమైన కెరీర్ నిర్మాణానికి సహకరించే ఉద్దేశంతో శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల, నంద్యాలలో కోడ్ టాంత్రా సంస్థ సహకారంతో సాఫ్ట్వేర్ ప్రోగ్రామింగ్ భాషల్లో నైపుణ్యం అనే సమగ్ర శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన ఛాయలో ప్రావీణ్యం సాధించే విధంగా రూపొందించారు. కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం ఈ కార్యక్రమ సభలో మాట్లాడుతూ,ప్రస్తుత ప్రణాళికల్లో అత్యుత్తమ సాంకేతిక పాఠ్యాంశాలను చేర్చడం ఎంతో ముఖ్యమని,ప్రోగ్రామింగ్ భాషలపై నైపుణ్యం సంపాదించడం ద్వారా యువతకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు విద్యార్థులు స ృష్టించుకుంటారని తెలిపారు.విద్యార్థుల విద్యాభ్యాసాన్ని పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దటంలో ఇది మార్గదర్శకం అవుతుందని ఆయన తెలిపారు.డీన్ సిడిసి దేవిడ్ సుకీర్థి కుమార్ ఈ కార్యక్రమ శిక్షణ ఒక సుదీరె ప్రయాణంలో కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు.శ్రీమ లహరి ప్రోగ్రామింగ్ భాషలను నేర్చుకోవడంలో భయపడాల్సిన అవసరం లేదు,సరైన పద్ధతిలో, సులభమైన ఉదాహరణలతో ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చి,విద్యార్థులలో ప్రోగ్రామింగ్ పట్ల రూచి పెంపొందించడమే మా ప్రధాన లక్ష్యం అని తెలిపారు.ఎన్. షరీఫ్ ప్రతి సాంకేతిక రంగం ప్రాక్టికల్ జ్ఞానాన్ని కోరుకుంటుంది. ఈ శిక్షణ ద్వారా తమకు అవసరమైన నైపుణ్యాలు అందుకొని,వారు తాము కోరుకునే సంస్థల్లో స్థిరపడగలుగుతారు.ఇది వారి కెరీర్లో బలమైన పునాది అవుతుందని అని అన్నారు.కళాశాల నిర్వాహకులు ఈ శిక్షణా కార్యక్రమం విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, సాంకేతిక నైపుణ్యాభివ ృద్ధి,పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా రూపొందిన ప్రోగ్రామింగ్ పాఠ్యాంశాల ప్రకారం ఉన్నత స్థాయి నైపుణ్యంతో విద్యార్థులను సంపూర?ంగా సిద్ధం చేస్తుందని, భవిష్యత్తులో వారు దేశీయ, విదేశీ పరిశ్రమల్లో మంచి విజయాలు సాధిస్తారని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఉల్లాస్ అక్షర ఆంధ్ర.. వాలంటరీ టీచర్స్ శిక్షణ కార్యక్రమం,,,,




**నందవరం ,పల్లె వెలుగు సెప్టెంబర్ 15** ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వాలంటర్ టీచర్స్ మహిళలకు అక్షరాస్యత డిజిటల్, అక్షరాస్యత స్థానిక నందవరం మండల కేంద్రంలో శ్రీ శక్తి భవనం నందు శిక్షణ కార్యక్రమం డిఆర్డిఏ ఏపీఎం రాఘవేంద్ర ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధికారి డిప్యూటీ ఎంపీడీఓ సందీప్ కుమార్, కర్నూలు జిల్లా వయోజన విద్యా అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రతాప్, సూపర్వైజర్ నేమిలయ్య, ఈ కార్యక్రమానికి హాజరయ్యారు . అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ మాట్లాడుతూ నందవరం మండలం నందు మొత్తం 11541 మంది మహిళలు నిరక్షరాశులను గ ఉన్నారని వారిని అక్షరాసులుగా చేయడం జరుగుతుందని చెప్పడం జరిగినది.ఈ సంవత్సరం 3660 మందిని టార్గెట్ గా తీసుకోవటం జరిగింది. ఒక వాలెంటరీ టీచర్స్ కీ 10 మంది నిరక్షారాస్యులను ఇవ్వడం జరిగింది. అదేవిధంగా వాలంటరీ టీచర్స్ కు మీ గ్రామాలలో మీకు ఇచ్చిన టార్గెట్ ప్రకారము1 వాలంటరీ టీచర్ పదిమందికి చదువు చెప్పాలని మండలంలోని చదువురాని నిరక్షరాశులకు చదవడం రాయడం చిన్నచిన్న లెక్కలు చేయడము వంటివి నేర్పించాలని అదేవిధంగా, ఆర్థిక అక్షరాస్యత,డిజిటల్ అక్షరాస్యత గురించి చెప్పడం జరిగినది.ఈ కార్యక్రమానికి హాజరైన మండల డిప్యూటీ ఎంపీడీవో సందీప్ కుమార్ మాట్లాడుతూ వాలంటరీ టీచర్స్ ను ఉద్దేశించి మీకు కేటాయించిన పదిమందికి మీరు చదువు చెప్పాలని చదువు యొక్క ఆవశ్యకతను గురించి వివరించి చెప్పారు. మండలం నందు ఉల్లాస అక్షరాంధ్ర కార్యక్రమం ఒక యజ్ఞంలో జరగాలని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెప్పడం జరిగినది అదేవిధంగా ప్రభుత్వ పథకాలు వాటి గురించి వివరించి చెప్పారు.ప్రతిరోజు సాయంత్రం ఒక గంట పాటు చదువు చెప్పాలని చెప్పారు చదువు నేర్చుకున్న నిరక్షరాశుల మహిళలకు మార్చిలో ఎన్ఐఓఎస్ పరీక్ష ఉంటుంది ఆ పరీక్షలో ఉత్తీరు?లైన వారికి సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మండల డిఆర్డిఏ ఏపీఎం రాఘవేంద్ర మాట్లాడుతూ గ్రామాలలో నిరక్షరాశులయిన స్త్రీలకు చదువు నేర్పించాలని ఏ ఇంటిలో స్రీ చదువుకున్నదో ఆ ఇల్లు సిరి సంపదలతో మరియు నాగరికతతో ఉంటుందని చెప్పారు అదే విధంగా మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలని చెప్పడం జరిగినది ప్రతి పిల్లవాడు పాఠశాలలో ఉండాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## కీర్తి హై స్కూల్ గోడ సంకెతంతో విద్యార్థి మృతిబీ విద్యార్థి సంఘాలు ఆందోళన



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు నగరంలోని ఓల్డ్ సిటీ ప్రాంతంలో ఉన్న కీర్తి హై స్కూల్ గోడ కూలిపోవడంతో యూకేజీ చదువుతున్న ఒక విద్యార్థి మ ృతి చెందటం, మరికొందరు గాయపడటం రాష్ట్ర విద్యాశాఖలో తీవ్ర చర్చలకు కారణం అయ్యింది. ఈ విషాద ఘటన విద్యార్థి సంఘాల ఆగ్రహాన్ని రేకెత్తించి, వారు పాఠశాల ముందు శాంతియుత ఆందోళన నిర్వహించారు. ఆందోళనలో బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ బాబు, రాయలసీమ విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ కోనేటి వెంకటేశ్వర్లు, పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు రమణ కుమార్, ఆర్.ఎస్.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మహేష్ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు. విద్యార్థి ప్రముఖుడు ఆనంద్ బాబు తెలిపారు, "ఈ ఘటన పాఠశాల భవనాల భద్రతపై ఉన్న నిర్లక్ష్యాన్ని తేల్చి చూపుతోంది. విద్యార్థుల ప్రాణ భద్రతకు తగిన చట్టపరమైన చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలి."

**విద్యార్థులు ముఖ్యంగా ఈ డిమాండ్లను బయటపెట్టారు:** – మ ృతి చెందిన చిన్నారి కుటుంబానికి తగిన ఎక్స్గ్రేషియా ప్రకటించాలి.– గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలి.– కీర్తి హై స్కూల్ సహా కర్నూలు నగరంలోని అన్ని పాఠశాలల భవనాల భద్రత సర్వే చేసి తక్షణ చర్యలు చేపట్టాలి.– నిర్లక్ష్యం కారణమైన వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలి.ఈ ఘటనపై ప్రభుత్వం విద్యార్థుల ప్రాణ భద్రతపై అత్యున్నత ప్రాధాన్యత ఇచ్చి కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పురోగమన అధికారుల స్పందన కోసం వేచి చూస్తున్నారు.

## పట్టణంలో వర్షకాలంలో దోమల నియంత్రణకై ప్రత్యేక చర్యలు చేపట్టాలి
### సి పి ఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం.



**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 15** ఆదోని పట్టణంలోని అన్ని వార్డులలో దోమల నియంత్రణకై మున్సిపల్ అధికారులు ప్రత్యేకమైన నివారణ చర్యలు చేపట్టాలని సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, తిప్పన్న, పట్టణ కమిటీ సభ్యులు వెంకటేశులు, వీరేష్ ,నాగరాజు, వెంకటేష్,మోహన్ తదితరులు మున్సిపల్ కమిషనర్ క ృష? వినతిపత్రం ఇవ్వడం జరిగింది. మీరు మాట్లాడుతూ పట్టణంలో ఈ మధ్యకాలంలో కురిసిన భారీ వర్షాలకు పట్టణంలోని అన్ని వార్లలో ప్రధాన రోడ్లు, వీదులు,కాలనీల్లో మురికి కుంటలుగా మారాయి. అన్ని వార్డులలో ప్రజలపై దోమలు దండయాత్ర చేస్తున్నాయి. దీంతో పట్టణ ప్రజలపై దోమలు దండయాత్ర చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో డయేరియా, మలేరియా, డెంగ్యూ లాంటి సీజనల్ వ్యాధులతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని వారు తెలిపారు. సీజనల్ వైరల్ వ్యాధులతో ప్రజలు వైద్యం కొరకు ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉందని వారు తెలిపారు. కావున దోమల నియంత్రణకై మున్సిపల్ అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టణములో ఫాగింగ్, హైపోద్రవాన్ని, బ్లీచింగ్ పౌడర్ లాంటివి రెగ్యులర్గా కాలనీలలో ఏర్పాటు చేయాలని వారు కోరారు.

## రైతు కుటుంబంలో మెరిసిన ఆణిముత్యం
### డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ ఉత్తీర్ణత సాధించిన స్వప్న
### నా కష్టానికి ఫలితం దక్కింది
### నా తల్లిదండ్రుల కల నెరవేరింది



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు సెప్టెంబర్ 15** ఆదోని నియోజకవర్గం లోని పెద్ద హరివాణం గ్రామం చెందిన స్వప్న ఈరోజు వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ లో ఉత్తీర?త సాధించింది రైతు కుటుంబంలో మెరిసిన ఆణిముత్యం స్వప్న. నా తల్లిదండ్రుల కష్టపడి చదివించినందుకు నేను కష్టపడి చదివి ఉద్యోగంలో ఉత్తీర?త సాధించింది వివరాలు లోకి వెళితే ఆదోని నియోజకవర్గం లోని పెద్ద హరివాణం గ్రామానికి చెందిన కోటేకల్ విశ్వనాథ్, కోటికల్ శాంతమ్మ మధ్యతరగతి వ్యవసాయ కుటుంబానికి చెందినవారు వీరికి ముగ్గురు సంతానము మొదటి కుమారుడు కే శ్రీకాంత్ డిగ్రీ వరకు చదివి మధ్యలోనే చదువు మానేశాడు రెండవ అమ్మాయి స్వప్న చిన్నప్పటి నుంచి సదువుపై ఆసక్తి ఉండి కష్టపడి చదివి ఉద్యోగం సాధించింది మూడవ కుమారుడు కె సోమశేఖర్ ఇంటర్ వరకు చదివి మధ్యలో మానేశాడు. కోటికల్ విశ్వనాథ్ ఇద్దరు కుమారులు చదువు మానేయడంతో ఒకానొక కూతురు స్వప్నను ఎలాగైనా కష్టపడి వ్యవసాయం చేస్తూ కూలి పని పోతూ స్వప్నను చదివించాడు తల్లిదండ్రులు కష్టం చూసి స్వప్న కూడా కష్టపడి చదివి ఈరోజు వెలువడిన ఫలితాల్లో ఉద్యోగం సాధించింది

**నా తల్లిదండ్రుల కోరిక నెరవేరింది**

**కష్టపడి చదివితే దేన్నైనా సాధించవచ్చు**

**స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం స్వప్న** మా తల్లిదండ్రుల కోరిక నెరవేరిందని నేను కూడా కష్టపడి చదివి ఉద్యోగం సంపాదించిన నాకు ఈ రోజు ఒక సంతోషమన్నారు స్పోర్ట్స్ కోట కింద స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ జాబ్ రావడం చాలా సంతోషం అన్నారు కష్టపడి చదివితే దేనినైనా సాధించవచ్చు అని ఆమె అన్నారు స్వప్న పల్లె వెలుగు ప్రతినిధి తో మాట్లాడుతూ నేను ఒక మధ్య తరగతి వ్యవసాయ కుటుంబంలో జన్మించిన నని నా తల్లిదండ్రులు కష్టపడి చదివించినందుకు నేను కూడా కష్టపడి ఈ ఉద్యోగం వచ్చిందన్నారు. మా తల్లిదండ్రులు, మా అన్న, మా తమ్ముడు వ్యవసాయ పనులు చేస్తూ కూలి పనులు చేస్తూ నన్ను కష్టపడి చదివించారన్నారు

## ఆదోని జిల్లా చేయాలి (ఎడిజేయు )జర్నలిస్టుల డిమాండ్




**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 15** ఆదోని డివిజన్లో ఆంధ్రప్రదేశ్ డెమొక్రటిక్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మగ్దుంబాష ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆదోని జిల్లాగా రూపకల్పన చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ సబ్ కలెక్టర్ మెమొరాండం సమర్పించారు. జర్నలిస్టులు మాట్లాడుతూ ఆదోని జిల్లాగా ఏర్పాటైతే అభివ ృద్ధి అవకాశాలు పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రజల సౌకర్యార్థం జిల్లాగా చేయాలని, ఈ మేరకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ముందు జాగ్రత్తగా వ్యాధి నిరోధక టీకాలు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 15 :** పశువులకు గాలికుంటు వ్యాధులు సోక కుండా ముందు జాగ్రత్త చర్యగా వ్యాధి నిరోధక టీకాలు వేసేందుకు పశు వైద్య సిబ్బంది చర్యలు తీసుకుంటూ ఉన్నారు. ఈ మేరకు కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేసి ఆయా గ్రామాలలో రైతులు పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేసుకునేందుకు సిద్ధంగా ఉండాలని పశు వైద్య సిబ్బంది పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం బండి ఆత్మకూరులో వైద్యాధికారి అనూష ఆధ్వర్యంలో వి ఏ పాపిరెడ్డి, ఆహేలు జయశ్రీ, అర్జున్, సతీష్, శివ శంకర్ రెడ్డి గోపాల మిత్రలు శంకర్, శ్రీనివాస్ రెడ్డిలు పశువులకు పశు వైద్య కేంద్రం వద్ద వ్యాధి నిరోధక టీకాలను వేశారు సింగవరం గ్రామంలో పశువైద్యాధికారి జోష? ఆధ్వర్యంలో పారా సిబ్బంది భాష, సాయి చందు, గోపాలమిత్ర చంద్రశేఖర్ తదితరులు పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 105 ఫిర్యాదులు.

## విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేస్తాం. జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపీఎస్.

**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 15-09-2025) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపీఎస్ ఫిర్యాదిదారుల నుంచి 105 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందఠరేగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిరీ?త గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.



**ఫిర్యాదులలో కొన్ని.** 1). నా భర్త 15 నెల క్రితం చనిపోయినాడు – నా భర్త పేరున వున్న ఆస్తిని నాకు చెందకుండా నా మరిది, అత్త, ఆడపడుచు నన్ను ఇంటి నుండి గెంటివేసినారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని నా ఆస్తి నాకు ఇప్పించి నాకు న్యాయం చేయండని పాములపాడు మండలం వేంపింట గ్రామానికి చెందిన బి. కవిత జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 2).నేను నంద్యాల సాదిక్ నగర్ నందు షాహిన్ అనువారి ఇంటిలో బాడుగకు ఉంటున్నాను,05 లక్షలు ఇంటి ఓనర్ కు ఇచ్చి రెండు సంవత్సరాలు ఇంటి బాడుగ లేకుండా 05 లక్షలకు వడ్డీ లేకుండా ఉండే విధంగా రెండు సంవత్సరాలకు అగ్రిమెంట్ చేసుకోవడం జరిగింది. రెండు సంవత్సరాల తర్వాత ఇప్పుడు నేను ఇల్లు ఖాళీ చేస్తాను డబ్బులు ఇవ్వండని అడుగగా ఇవ్వడం లేదని కరిముల్లా జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 3).నాకు జూపాడుబంగ్లా మండలంలోని బన్నూరు గ్రామంలో రెండు ఎకరాల13 సెంట్లు పొలం కలదు. పొలం సాగు చేసుకొనుటకు దారి ఇవ్వకుండా శ్రీకాంత్ రెడ్డి అడ్డగిస్తున్నాడని దయచేసి మాకు దారి ఇప్పించి న్యాయం చేయండని పాములపాడు మండలం తుమ్మలూరు గ్రామానికి చెందిన స్వర?లత జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. వచ్చిన ఫిర్యాదులపై జిల్లా ఎస్పీ స్పందించి త్వరగా తిను సమస్యలు పరిష్కరిస్తానని బాధితులకు హామీ ఇచ్చారు.

# లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా పోరాడుదాం,సీఐటీయూ,




**గూడూరు పల్లెవెలుగు సెప్టెంబర్ 15** గూడూరు సిఐటియు మండల మహాసభ గూడూరులోని సీఐటీయూ కార్యాలయంలో సీఐటీయూ నాయకులు గుంటప్ప అధ్యక్షతన జరిగింది, ఈ మహాసభకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, బ్రిటిష్ ప్రభుత్వ కాలంలో కార్మికులు తమ హక్కుల కోసం పోరాటాలు చేసి 44 రకాల కార్మిక హక్కుల చట్టాలను సాధించుకోవడం జరిగింది, నాటినుండి కార్మికులు తమ హక్కుల కోసం అనేక పోరాటాలు చేసి తమ వేతనాలను తమ హక్కులను సాధించుకున్నారని,కానీ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశంలోని ప్రభుత్వ రంగాలను, అదాని, అంబానీ లాంటి బడా కార్పోరేట్ పెట్టుబడుదారులకు ప్రైవేటుపరం చేయడానికి కార్మిక చట్టాలు అడ్డుగా ఉన్నాయని వాటిని రద్దు చేయడానికి ప్రయత్నిస్తున్నదని, అందులో భాగంగానే 44 రకాల కార్మిక చట్టాలను రద్దుచేసి కేవలం నాలుగు లేబర్ కోడ్లను అమలు చేసి కార్మికులను కట్టు బానిసలుగా చేయడానికి కేంద్ర ప్రభుత్వం చూస్తున్నదని, లేబర్ కోడ్ ల వలన కార్మికులు తమ హక్కులన్నీ కోల్పోతారని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లను రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం అమలు చేయడానికి ప్రయత్నం చేసిందని. రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ సమావేశంలో ఎనిమిది గంటల పని విధానం కాదని 10:00 గంటల పని విధానం అమలు చేయాలని.నైట్ డ్యూటీలు మహిళలు కూడా చేయాలని,క్యాబినెట్ సమావేశం తీర్మానించిందని,ఈ తీర్మానం లేబర్ కోడ్ ల అమలులో భాగమేనని, రాష్ట్రవ్యాప్తంగా ఈ తీర్మానాన్ని కార్మికులు వ్యతిరేకించడంతో,రాష్ట్ర ప్రభుత్వం పునరాలచనలు పడిందని. అధికారంలోకి రాకముందు కార్మికులకు అన్ని రకాలుగా న్యాయం చేస్తామని చెప్పి.ఓట్లు వేయించుకొని అధికారం వచ్చినాక కార్మికుల సమస్యలు పట్టించుకోకపోగా కార్మికులను మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే కార్మికులు పెద్ద ఎత్తున ఉద్యమిస్తారని ఆయన అన్నారు,అనంతరంగూడూరు సిఐటియు మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది,గూడూరు మండల అధ్యక్షుడిగా జే,మోహన్,కార్యదర్శిగా గుంటప్ప,ఉపాధ్యక్షులుగా రాజశేఖర్,(హమాలి) మద్దిలేటి,(హమాలి) శాంతన్న,(మున్సిపల్ )సహాయ కార్యదర్శులుగా శేషమ్మ,(ఆశా) ప్రభావతి,(%రా%)రాజు (ఆటో) లతోపాటు మొత్తం 21 మందితో మండల కమిటీ ని మహాసభ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది,కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు జే,మోహన్,సుబ్బమ్మ, రాజశేఖర్,సుజాత,పద్మ,హమాలి కార్మికులు మధు,మద్దిలేటి,భూత రామాంజనేయులు, దానమన్న,మునెప్ప,వెంకటేశ్వర్లు,క ృప, ఆర్పీలు అనసూయ,ప్రభావతమ్మ, మున్సిపల్ కార్మికులు దేవపాల్,గోపాల్, రోజమని,వివో ఏలు చంద్రకళ,వెంకటేశ్వర్లు, సూరన్న,ఆశా వర్కర్ వరలక్ష్మి,స్వఛభారత్ కార్మికులు దావీదు,అయ్యన్న, మరియు అంగన్వాడి,హమాలి,ఆర్పి,మున్సిపల్,ఆశ, వివో ఏ,ఆటో,స్వఛభారత్ తదితర కార్మికులు పాల్గొన్నారు,

# దసరా ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తాం.





## ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి..

**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో ఈనెల 22 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు జరిగే శ్రీదేవీశరన్నవరాత్రి మహోత్సవాలను వైభవంగా నిర్వహిస్తామని ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సోమవారం దేవాలయంలో సంప్రదాయ బద్ధంగా ఉత్సవ ఆహ్వాన పత్రికలకు విశేష పూజలను చేసి ఈవో ఆవిష్కరించారు.అనంతరం పాత్రికేయుల మావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆలయ పూర్వపు సంప్రదాయం ప్రకారం గంగా కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వర స్వామివార్ల ఉత్సవ మూర్తులు ఈనెల 21న మహానంది నుంచి నంద్యాలలోని బ్రహ్మనందీశ్వరస్వామివార్లకు జరిగే దసరా ఉత్సవాలకు ముఖ్య కార్యకర్తగా వెళ్తారని తెలిపారు. ఈసారి11 రోజులపాటు దసరా ఉత్సవాలు జరుగుతాయన్నారు. ఈ పర్యాయం మహానందిలోని అమ్మవారి మూల విరాట్కు కూడా నిత్య అలంకారాలను చేయడం జరుగుతుందన్నారు. దసరా పండుగరోజు అమ్మవారిని ప్రత్యేకంగాశివకామేశ్వరీదేవి అలంకారం చేయనున్నట్లుగా తెలిపారు. ప్రతిరోజు సుప్రభాతసేవ, విశేష దీక్షాభిషేకాలు, అర్చనలు, అష్టవిధ మహామంగళ హారతులు, మూలమంత్ర జపాలు, సహస్ర దీపాలంకరణ సేవ, కుంకుమార్చనలు, దాతలకు, సత్కారాలు, వేదాశీర్వాదం వంటి కార్యక్రమాలు ఉంటాయన్నారు. అలాగే ప్రతిరోజు అమ్మవారిని మహానందిలో 11 రోజులపాటు రోజుకో అలంకారాలు చేస్తామన్నారు. ఇందులో 22న శైలపుత్రి దుర్గాదేవి, 23న బ్రహ్మచారిణి, 24న చంద్రఘంట, 25న కూష్మాండ, 26న స్కందమాత, 27న కాత్యాయనీ, 28న కాళరాత్రి, 29న మహాగౌరీ, అక్టోబర్ 1న కామేశ్వరీదేవి నిజరూపాలంకరణ, 2న శివకామేశ్వరీదేవి అలంకారం చేయనున్నట్లుగా వివరించారు. భక్తులకు కనువిందు చేయడానికి నిత్యం గ్రామోత్సవాలతోపాటు సాంస్క ృతిక కళా, న ృత్య ప్రదర్శనలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఏఈవో మధు, ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధరరెడ్డి, నీలంకంఠంరాజు, ప్రోటోకాల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, వేదపండితులు రవిశంకరఅవధాని, ప్రధానార్చకులు అర్జునశర్మ,ఉప ప్రధానార్చకులు జనార్ధన్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.




## మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో తాసిల్దార్ ఆఫీస్ ముట్టడి

### ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ రేణుకుంట్ల సంపత్ మాదిగ

**మొగుళ్ళపల్లి పల్లె వెలుగు ప్రతినిధి సెప్టెంబర్15** పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందక ృష? మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో అన్ని తాసిల్దార్ ఆఫీస్ లు ముట్టడి కార్యక్రమంలో భాగంగామొగుళ్లపల్లి మండల ఇంచార్జ్ రేణుకుంట్ల సంపత్ ఆధ్వర్యంలో మొగుళ్లపల్లి తహసిల్దార్ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయడం జరిగింది వికలాంగులు వ ృద్ధులు వితంతువులు అధిక సంఖ్యలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులతోని యుద్ధం చేస్తుందని 22 నెలలు నుండి పింఛన్లు పంచకపోవడం చాలా దుర్మార్గమని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పింఛన్లు పెంచి ఇవ్వాలని లేకపోతే స్థానిక ఎన్నికల్లో చిత్తుగా వ ృద్ధులు వికలాంగులు వితంతువులు ఓడిస్తారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు పింఛన్లు పెంచి ప్రభుత్వం ఆదుకోవాలని లేకపోతే దశలవారీగా ఉద్యమాన్ని ఉద ృతం చేసి సాధించేవరకు వదిలిపెట్టబోమని హెచ్చరించారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవ మందక ృష? మాదిగ ఇప్పటివరకు వికలాంగులకు వ ృద్ధులకు వితంతులకు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ ఇవ్వాలని 22 నెలలు గడుస్తున్నా ఇచ్చిన మాట ప్రకారం విస్మరించి మాట తప్పారని ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇటు సూర్యుడు అటు పొడిచిన అటు సూర్యుడు ఇటు ఉదయించిన పింఛన్లు పెంచి తీరుతామని మాట ఇచ్చి మాట తప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఇప్పటికైనా కళ్ళు తెరిచి వ ృద్ధులకు వికలాంగులకు వితంతువులకు చేనేత బీడీ కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో %వీ =ా ా% సీనియర్ నాయకులు మంద సాంబయ్య నిమ్మల భద్రయ్య జీడి సంపత్ సారంగపాణి రొంటాల రాజకుమార్ గ్రామశాఖ అధ్యక్షులు మరియు వికలాంగులు నర్సయ్య రాజయ్య పాల్గొన్నారు




# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత ను అలవర్చుకోవాలి

### మసీదులో ప్రసంగిస్తున్న మత పెద్ద మహమ్మద్ అబ్దుల్ షుకూర్ ఖాద్రి



**కోసిగి, సెప్టెంబర్ – 15 (పల్లెవెలుగు):** మండల పరిధిలోని కామన్ దొడ్డి గ్రామంలో సోమవారం నూతన సున్ని జామియా మసీదును ముస్లిం మైనారిటీ సోదరులు ఏర్పాటు చేసి ప్రారంభించారు. గ్రామ ముస్లిం మైనారిటీ ఆధ్వర్యంలో ఇమామ్ హాఫీజ్ షేక్ మహబూబ్ బాషా ఖాద్రీ అధ్యక్షతన ముస్లిం మత పెద్దలు,యువకుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందఠరేగా మత పెద్ద మహమ్మద్ అబ్దుల్ షుకూర్ ఖాద్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకొని , దైవ మార్గంలో నడవాలన్నారు. సమస్త భూ ప్రపంచాన్ని స ృష్టించిన అల్లాను ఆరాధించాలన్నారు. మన మతాన్ని ఆదరించి పరమతాన్ని గౌరవించాలన్నారు. ఎదుటి మనిషిని సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. ప్రతి ఒక్క ముస్లిం సోదరుడు కలిమా చదవడం , ప్రతిరోజు ఐదు పూటల నమాజ్ , జకాత్ , రోజా , అల్లా డబ్బును ప్రసాదిస్తే హజ్ యాత్ర వంటివి ఈ ఐదు పనులను కచ్చితంగా ప్రతి ముస్లిం చేయాలన్నారు. ఏ కష్టం వచ్చినా నష్టం వచ్చినా అల్లా ను ప్రతిరోజు జ్ఞాపకం చేసుకోవాలన్నారు. అల్లా ముందు వెనక ఎవరు లేరని , అల్లాకు రూపం లేదని భూతలమంతా అల్లా అధీనంలో ఉందన్నారు. మసీదు ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్రారెడ్డి , వైసీపీ జిల్లా కార్యదర్శి మురళీమోహన్ రెడ్డి , టిడిపి , వైసీపీ నాయకులు గ్రామ పెద్దలు ఆయా పార్టీల నాయకులు హజరైయ్యారు . అతిథులకు మైనార్టీ సోదరులు శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కామన్ దొడ్డి మసీద్ కార్యదర్శులు పాల్గొన్నారు..

## బాల అకాడమీ పాఠశాలలో ఘనంగా హిందీ భాషా దినోత్సవపు వేడుకలు.




**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల పట్టణంలోని స్థానిక పార్క్ రోడ్ సమీపంలో గల బాల అకాడమీ. పాఠశాలలో 15/09/2025 వతేదీన అనగా సోమవారం హింది బాషా దినోత్సవపు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కరస్పాండెంట్ రవీంద్ర ప్రిన్సిపల్ మాధవిలత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులు మాట్లాడుతూ హింది బాషా దినోత్సవంను ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14 న జరుపుకుంటారు. బారత జాతీయోద్యమంలో ఆఖీల భారతాన్ని జాగ ృతం చేసి, ఏకతాటిపై నడిపేందుకు హింది భాషా ఆనాడు దోహదపడినందున గాంధీజీ స్ఫూర్తితో 1949 సెప్టెంబర్ 14వ రాజ్యాంగంలోని 351వ అధికరణం 8వ షెడ్యూల్ లో హిందిని కేంద్రప్రభుత్వం అధికారభాషగా గుర్తిస్తూ పొందుపరిచారు. అప్పటి నుండి ప్రతి ఎటు ఈ రోజున హింది భాషా దినోత్సవమును జరుపుకుంటారు. అని విద్యార్థులకు అర్థమయ్యేలాగున వివరించడం జరిగినది. ఈ కార్యక్రమములో పాటశాల కరస్పాండెంట్ రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ మాధవి లత ఉపాధ్యాయునీ, ఉపాద్యాయులందరు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితునికి ఆర్థిక సహాయం.



**రుద్రవరం.పల్లె వెలుగు :** అనారోగ్యంతో బాధపడుతున్న తమ స్నేహితుని ఆదుకోవడానికి స్నేహితులు ముందుకు వచ్చి ఆర్థిక సహాయము అందజేశారు. రుద్రవరం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991– 95 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు తమతో పాటు చదువుకున్న రుద్రవరం గ్రామానికి చెందిన జంబులయ్య గత కొన్ని నెలల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అతనికి వైద్యం చేయించుకోవడానికి స్నేహితులు తామున్నామంటూ ముందుకు వచ్చి రూ 26,000 వేల నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో విజయ్ కుమార్,నాగ మద్దిలేటి (విలేకరి),క్రిష?, శివప్రసాద్ ,మొల్కా ప్రసాద్ తిరుపేలమ్మ, దస్తగిరి, వెంకటరమణ, నాగరాజు మహమ్మద్ రఫీ, నరసింగారావు, వెంకటరామిరెడ్డి ,వెంకట మహేష్, రవిశంకర్, గోపాల్, రహీమ్, వెంకట సుబ్బనారాయణ, రామ బాలి రెడ్డి,ప్రసన్న కుమార్,అబ్దుల్ ,పుల్లయ్య, దస్తగిరి (సంజీరెడ్డి)తదితరులు కలిసి ఈ సహాయాన్ని అందజేశారు.

## పెన్షన్ల పెంపు కొరకై మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో వెల్దండ తహసిల్దార్ కార్యాలయం ముట్టడి



**సెప్టెంబర్ 15 పల్లె వెలుగు దినపత్రిక:** పద్మశ్రీ అవార్డు గ్రహీత మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందక ృష? మాదిగ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర తహసిల్దార్ కార్యాలయాల ముట్టడిలో భాగంగా సోమవారం ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు వెల్దండ తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడి చేశారు. అనంతరం మండల తహసీల్దార్ కార్తీక్ కుమార్ కి దివ్యాంగ, వ ృద్ధాప్య పెన్షన్ల పెంపు కొరకు వినతి పత్రం అందజేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సుమారుగా 22 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ ఎన్నికల హామీలో ఇచ్చిన పెన్షన్లను పెంచుకోవడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి గుడిగానిపల్లి.రాజు మాట్లాడుతూ దివ్యాంగుల పెన్షన్ 4 వేల నుండి 6 వేయిలకు పెంచుతామని, వ ృద్ధుల, ఒంటరి మహిళల, బీడీ,గీత కార్మికుల పెన్షన్లు 2 వేయిల నుంచి 4 వేయిలకు పెంచుతామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోతే వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ గ్రామ అధ్యక్షులు కొప్పు. గెల్వయ్య, దూళ్ళ .పెద్దయ్య, దూళ్ళ .రామస్వామి, మంగళగిరి శ్రీను, ఎమ్మార్పీఎస్ నాయకులు రమేష్ మాదిగ, వెంకటయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ నియోజకవర్గం లో తహసీల్దార్ కార్యాలయం ముందు

### పెన్షన్దారు ల పెన్షన్ పెంచకుంటే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి కి వెంటనే రాజీనామా చెయ్యాలి ఉల్లాస్ మాదిగ



ఉల్లాస్ మాదిగ ఆధ్వర్యంలో జహీరాబాద్ తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథులు జలదంకి నరసింగరావు మాదిగ జిల్లా ఇంచార్జి గారు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు వ ృద్ధులకు వితంతువులకు చేయూత పింఛన్దారులకు 2000 నుండి 4000 వికలాంగులకు 4000 నుండి 6 వేలకు పెన్షన్లు పెంచుతామని మోసం చేసి ఈరోజు ప్రభుత్వం ఏర్పాటు చేసుకొని సుమారుగా 22 నెలలు కావస్తున్న ఇప్పటివరకు పెన్షన్లు పెంచకపోవడం సిగ్గుచేటు అన్నారు పద్మశ్రీ మందక ృష? మాదిగ గారి నాయకత్వంలో సుమారు రెండు నెలల నుండి రాష్ట్ర పెన్షన్లు లపై పెద్ద యుద్ధం జరుగుతుంది రేవంత్ రెడ్డికి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు ఇప్పటికైనా పెన్షన్లు పెంచకపోతే వెంటనే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి నుండి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ జిల్లా నాయకురాలు విజయలక్ష్మి, రామ్ శెట్టి,అహ్మద్, జైరాజ్, రాంచందర్, సుకుమార్, నిర్మల్,షాలేం తదితరులు పాల్గొన్నారు

## వెంకటాపూర్ మండల తాసిల్దార్ కార్యాలయం ముట్టడి.

### కాడపాక శ్యామ్ మాదిగ ఎమ్మెస్ పి ములుగు జిల్లా కార్యదర్శి వెంకటాపూర్ మండల ఇంచార్జ్




**ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15, ( పల్లె వెలుగు న్యూస్)** ఈరోజుములుగు జిల్లా వెంకటాపూర్ (రామప్ప)మండల తాసిల్దార్ కార్యాలయం పద్మశ్రీ మందక ృష? మాదిగ ఆదేశాల మేరకు వీహెచ్పీఎస్ వెంకటాపూర్ మండలలి అధ్యక్షులు చిగురు దేవేందర్ ఎంఆర్పిఎస్ చేయూత పెంచేదారుల ఆధ్వర్యంలో ముట్టడి మహాధర్నా చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెస్పీ ములుగు జిల్లా కార్యదర్శి వెంకటాపూర్ మండల ఇన్చార్జి కాడపాక శ్యామ్ మాదిగ మాట్లాడుతూ.రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుని హోదాలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 2000 నుండి 4,000 కు 4000 నుండి 6 వేలకు పెన్షన్ అమలు చేస్తామని మాట ఇచ్చి వ ృద్ధులు వితంతుల వికలాంగుల చేయూత పింఛన్దారుల చేత ఓట్లు వేసుకొని అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచిన ఇప్పటివరకు పెన్షన్ పెంచకపోవడం పెన్షన్ దారులను మోసం చేయడమే అవుతుందని హెచ్చరించడం జరిగింది ఈరోజు తాసిల్దారుకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈనెల 20వ తేదీన మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయంలోని కార్యదర్శులకు వినతి పత్రాలు ఇవ్వాలని పిలుపునివ్వడం జరిగింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో ఈ ఉద్యమాన్ని ఉద ృతం చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ మండల నాయకులు మెట్టు సుజాత తైనవేని సరిత ఆల్లెపు రవి రెడ్డి ధనుంజయ్ చంటి సదానందం రెడ్డి శంకర్ బిస్కుల రవి వ ృద్ధులు వితంతువులు ఇనుముల సమ్మక్క గడ్డమీది భద్రమ్మ చిట్టి సాంబయ్య పలువాల కుమార్ స్వామి సరోజన గడ్డమీది నరసమ్మ ముంజ కొమరమ్మ మైస రాజయ్య మహమ్మద్ హసీనా బేగం పుట్టపాక సమ్మక్క మెట్టు లక్ష్మి మద్దూరి కేతమ్మ మహమ్మద్ మహబూబి కోణాల సమ్మక్క జంగిలి ఐలక్క చెవుల వినోద బోడ శంకరయ్య చెవుల ఐలయ్య వేల్పుల లింగయ్య బూస శ్రీకాంత్ రెడ్డి భాగ్యలక్ష్మి గడ్డం మీది మల్లమ్మ బోడ పోచమ్మ గుర్రం భాగ్యలక్ష్మి దొమ్మటి కనక లక్ష్మి పర్వీన్ సుల్తానా బైక్ను కొమురక్క తదితరులు పాల్గొన్నారు.




## ములుగు జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి నిధులు కేటాయిస్తా

### మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్.



**ములుగు జిల్లా (ప్రతినిధి,సెప్టెంబర్ 15, (పల్లె వెలుగు న్యూస్)** ములుగు జిల్లా కేంద్రములో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణమునకు నిధులు కేటాయిస్తానని మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ హామీ ఇచ్చారు. జిల్లా కేంద్రంలో సీనియర్ జర్నలిస్ట్,మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిట్టల మధుసూదన్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా జర్నలిస్టులు సోమవారం ఎంపీ బలరాం నాయక్ ను కలిసి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి 20 లక్షలు కేటాయించాలని కోరారు. జిల్లా కేంద్రములో ప్రెస్ క్లబ్ భవనము లేకపోవడంతో జిల్లాలోని ఏజెన్సీ మండలాల జర్నలిస్టులు ఎదైనా పని మీద జిల్లా కేంద్రానికి వస్తే వారు కూర్చోవడానికి గాని, ఉండటానికి గానీ ఇబ్బందులకు గురౌతున్నారనీ, అంతేకాకుండా జిల్లా కేంద్రం జర్నలిస్టులు కూడా కుర్చోవడానికి భవనం లేకపోవడంతో అక్కడ, ఇక్కడ షాపులు, టీ కొట్టుల వద్ద నిల్చువలసిన పరిస్థితి నెలకొన్నదనీ తెలిపారు. స్పందించిన ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ జర్నలిస్టుల ఇబ్బందులను ద ృష్టిలో పెట్టుకొని ములుగు జిల్లా కేంద్రములో ప్రెస్ క్లబ్ భవనము నిర్మాణం చేపట్టుటకు తమ ఎంపీ సిడిఎఫ్ నుంచి నిధులు మంజూరు చేసి ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు జంగిలి కోటేశ్వరరావు, సుంకరి సంపత్ రావు, గుర్ల రాజు, మాట్లా సంపత్, బైకానీ నట్రాజ్, గజ్జి రాజేష్, గాదె సుమన్, వెంకన్న, స్వామి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ల ను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి. .

### పదివేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్స్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయకుంటే మరో ఉద్యమానికి సిద్ధం.

### టి.బి.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సాయికుమార్, ప్రధాన కార్యదర్శి జాగిరి రాజశేఖర్.



**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 15, (పల్లె వెలుగు)** పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ని వెంటనే విడుదల చేయాలని కోరుతూ మంచిర్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ విద్యార్థి సమాఖ్య (టీ.బి.ఎస్.ఎఫ్) ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ బహుజన విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సాయికుమార్, ప్రధాన కార్యదర్శి జాగిరి రాజశేఖర్ లు మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్కాలర్షిప్లు విడుదల చేయాలని, సంవత్సరాల తరబడి స్కాలర్షిప్ విడుదల చేయకపోవడం వల్ల ఎంతో మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, అమాయకులైనటువంటి ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ పిల్లలు పేదరికంతో ఉండడం వల్ల స్కాలర్షిప్ పై ఆధారపడి చదువుకుంటున్నారని, వారికి సమయ కాలంలో స్కాలర్షిప్ పడకపోవడం వల్ల కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులు చేస్తున్నాయని, స్కాలర్షిప్ పడలేదు కాబట్టి ఫీజులు కడితేనే మీ యొక్క సర్టిఫికెట్లు ఇస్తామని ఆంక్షలు పెట్టి విద్యార్థులను తీవ్ర ఇబ్బందుకు గురిచేస్తున్నాయని, పేద, మధ్యతరగతి కుటుంబీకులైనటువంటి విద్యార్థులు ఫీజులు కట్టలేక చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థులు ఎన్నిసార్లు మొర పెట్టుకున్న స్పందించకపోగా 18 నెలల నుండి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందని, విద్యార్థుల పట్ల చిన్న చూపు చూడడం ప్రభుత్వానికి మంచిది కాదని వారు విమర్శించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న సుమారు పదివేల కోట్ల స్కాలర్షిప్లను విడుదల చేయకపోతే, జిల్లాల వారీగా రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం విద్యార్థులను కలుపుకొని రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని జిల్లా కార్యాలయాలను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే పాషా తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్ల వ్యవసాయానికి బ్యాంకులు రూ.2148 కోట్ల రుణసాయం

**గత ఏడాది కంటే రూ.472 కోట్లు అధికంగా బ్యాంకుల బడ్జెట్టు**

**ఇందులో పంట రుణాలకు రూ. 1140 కోట్లు**

**వ్యవసాయ అనుబంధిత రంగాలకు రూ.1008 కోట్లు**

**జడ్చర్ల నియోజకవర్గంలో ఈ ఏడాది పెరిగిన పంటల సాగు విస్తీర?ం**

**తదనుగుణంగా పెరిగిన యూరియా వాడకం**

**గతేడాది ఇచ్చిన యూరియా 9 వేల మెట్రిక్ టన్నులు**

**ఇప్పటికే సరఫరా చేసిన యూరియా 9,134 మెట్రిక్ టన్నులు**

**ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడి**

**జడ్చర్ల, సెప్టెంబర్ 15: పల్లె వెలుగు** గత ఏడాది కంటే అధికంగా జడ్చర్ల నియోజకవర్గంలోని రైతులకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.2148 కోట్ల రుణాలను బ్యాంకుల ద్వారా ఇవ్వనున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. ఈ మొత్తం రుణాలలో రూ.1140 కోట్లను పంట రుణాలకు కేటాయించగా, మిగిలిన రూ.1008 కోట్లను వ్యవసాయ సంబంధిత రంగాలకు ఇస్తారని వివరించారు. నియోజకవర్గంలో గత ఏడాది వానాకాలంలో కంటే ఈ ఏడాది ఖరీఫ్ లో పంటల సాగు పెరిగిందని, దాని ప్రకారంగా యూరియా వాడకం కూడా పెరిగిందని చెప్పారు. వర్షాలు బాగా కురిసి, రైతులు ఎక్కువ విస్తీర?ంలో పంటలను సాగు చేసిన నేపథ్యంలో రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించకుండా బ్యాంకుల ద్వారా పంట రుణాలను సరళీక ృత విధానంలో అందించాలని అధికారులను కోరామని సోమవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో అనిరుధ్ రెడ్డి తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో అంటే 2024-25 లో నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన రైతులకు రూ. 1290 కోట్లను పంట రుణాలుగా అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నా, వివిధ కారణాలతో ఈ లక్ష్యంలో రూ. 867 కోట్లను మాత్రమే రైతులకు పంపిణీ చేసారని చెప్పారు. అయితే ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో రైతులకు రుణాలను సరళీక ృత విధానంలో అందించాలని, పంట రుణాలతో పాటుగా వ్యవసాయ సంబంధిత రంగాలకు, వ్యవసాయ యాంత్రీకరణకు మరింత అధికంగా రుణాలను ఇవ్వాలని కోరామని అన్నారు. గత ఏడాదిలో పంట రుణాలతో పాటుగా వ్యవసాయ అనుబంధ రంగాలకు బ్యాంకులు రూ.1676 కోట్ల రుపాయల బడ్జెట్ ను కేటాయించగా ఈ ఏడాది దానికంటే రూ.472 కోట్లు అధికంగా రూ.2148 కోట్ల బడ్జెట్ ను కేటాయించారని వెల్లడించారు. ఈ మొత్తం బడ్జెట్లో జడ్చర్ల మండలానికి రూ.1024 కోట్లు, మిడ్జిల్ మండలానికి రూ.283 కోట్లు, నవాబుపేట మండలానికి రూ.361 కోట్లు, బాలానగర్ మండలానికి రూ.190 కోట్లు, ఊర్కొండ మండలానికి రూ.186 కోట్లు, రాజాపూర్ మండలానికి రూ.102 కోట్లు చొప్పున బ్యాంకుల బడ్జెట్లో నిధులను కేటాయించడం జరిగిందని అనిరుధ్ రెడ్డి వివరించారు. అలాగే ఈ ఏడాది పంట రుణాల కోసం నియోజకవర్గం మొత్తానికి రూ.1140 కోట్లను కేటాయించగా వీటిలో జడ్చర్ల మండలానికి రూ.482 కోట్లు, మిడ్జిల్ మండలానికి రూ.166 కోట్లు, నవాబుపేట మండలానికి రూ.235 కోట్లు, బాలానగర్ మండలానికి రూ.104 కోట్లు, ఊర్కొండ మండలానికి రూ.108 కోట్లు, రాజాపూర్ మండలానికి రూ.43 కోట్లు చొప్పున ఇవ్వనున్నట్లు విపులీకరించారు.

**పెరిగిన పంటల సాగు..యూరియా వాడకం:** జడ్చర్ల నియోజక వర్గంలో గత ఖరీఫ్ సీజన్ లో కంటే ఈ ఖరీఫ్ సీజన్లో పంటల సాగు బాగా పెరిగిందని, ముఖ్యంగా వరి, మొక్కజొన్న పంటల సాగు గణణీయంగా పెరిగిందని అనిరుధ్ రెడ్డి తెలిపారు. గత సంవత్సరం వానాకాలంలో 24,773 ఎకరాల విస్తీర?ం లో మొక్క జొన్న పంట సాగు చేయటం జరిగిందని, అయితే ఈ సంవత్సరం 41,160 ఎకరాలలో మొక్కజొన్న సాగు చేయటం జరిగిందని చెప్పారు. అదే విధంగా గత సంవత్సరం వరి పంట 61,708 ఎకరాల్లో సాగు చేయగా ఈ సంవత్సరం ఇప్పటివరకు 68,069 ఎకరాలలో నాట్లు వేయటం జరిగిందన్నారు. మొక్కజొన్న, వరి పంటల్లో యూరియా వాడకం అదికంగా ఉండటంతో నియోజకవర్గంలో యూరియాకు డిమాండ్ పెరిగిందని, పెరిగిన డిమాండ్ కు అనుగుణంగా యూరియాను సరఫరా చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గత ఏడాది ఖరీఫ్ సీజన్ మొత్తానికి 9 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరిపోయిందని, అయితే ప్రస్తుతం 14 వ తేదీ నాటికే 9,134 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందించగలిగామని వివరించారు. నియోజకవర్గ రైతులకు అవసరమైన యూరియాను పూర్తి స్థాయిలో కేటాయించేలా అధికారులతో సమన్వయం చేసుకొని, జిల్లాకు యూరియా రేక్ వచ్చినప్పుడల్లా జడ్చర్లకు ఎక్కువ యూరియాను తీసుకురావడానికి క ృషి చేస్తున్నానని అనిరుధ్ రెడ్డి తెలిపారు.



## గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల ఆందోళన.

### డిమాండ్ల నెరవేరకపోతే సమ్మెకు దిగుతామని హెచ్చరిక.



**రుద్రవరం.పల్లె వెలుగు:** రుద్రవరం మండలం లో గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఇంచార్జ్ ఎంపీడీవో సుబ్రహ్మణ్యం కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పట్టించుకోకపోతే సమ్మెకు దిగుతామని ఉద్యోగులు హెచ్చరించారు. ఈ మేరకు వివిధ గ్రామాల సచివాలయాల ఉద్యోగులు మాట్లాడుతూ 2019లో నియమితులైన తమ ప్రొబేషన్ను వెంటనే డిక్లేర్ చేసి, స్కేల్ ఇవ్వాలన్నారు. దాదాపు 1.25 లక్షల మంది ఉద్యోగులు ఈ ప్రక్రియ కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రతిరోజూ 14 రకాల అదనపు బాధ్యతలు నిర్వర్తించాల్సి వస్తోందని, వీటి వల్ల పని భారం పెరిగి ఇబ్బందులు పడుతున్నామని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జీతాలు ఆలస్యంగా వస్తుండటంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అర్హత కలిగిన ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. సచివాలయ ఉద్యోగులకు బదిలీలకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు స్వతంత్ర ప్రతిపత్తి కల్పించాలని, వారికి సంబంధించిన ఫైల్స్ను ఉన్నతాధికారులు ఆమోదించాలని కోరారు. ఈ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో దశలవారీగా ఆందోళనలు చేపడతామని, ఆ తర్వాత సమ్మెకు వెళ్ళడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. ఉద్యోగుల ఆందోళనకు 15 రోజుల గడువు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ గడువులోగా ప్రభుత్వం తమ డిమాండ్లకు సానుకూలంగా స్పందించకపోతే సమ్మెకు దిగుతామని స్పష్టం చేశారు.

## విశ్వేశ్వరయ్య అందరికీ ఆదర్శం.



**మహానంది, పల్లె వెలుగు** మోక్షగుండం విశ్వేశ్వరయ్య అందరికీ ఆదర్శమని మోడల్ స్కూల్స్ రాష్ట్ర విద్యా విషయక పదరిక్షణాధికారిణి క ృష?వేణి పేర్కొన్నారు. సోమవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, పోషక ఆహారాలపై పరిశీలన చేశారు.ఈ సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆమె మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి మేధావుల విజయాలను చదువుతూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు, అధికారులు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు క ృషి చేయాల్సి ఉంటుందన్నారు.ప్రభుత్వం కార్పోరేటు దీటుగా విద్యావసతులు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యావిషయక పరరిక్షణాధికారి సలీంబాషా, ఎంఈవో రామసుబ్బయ్య, ప్రిన్సిపల్ లక్ష్మణరావు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న స్మార్ట్ ఫోన్ అప్పగిస్తున్న ఎస్ఐ బోరగాల అశోక్

### -ట్రేస్ చేసి ఫోన్ ను కనుగొన్న కానిస్టేబుల్ జ్యోతిని అభినందిస్తున్న ఎస్ఐ



**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి సెప్టెంబర్15** స్మార్ట్ ఫోన్ పోగొట్టుకున్న భూపాలపల్లికి చెందిన హరీష్ అనే వ్యక్తికి మొగుళ్ళపల్లి ఎస్ఐ బోరగాల అశోక్ సోమవారం అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. 30 వేల విలువైన తన సెల్ ఫోన్ ను భూపాలపల్లికి చెందిన హరీష్ అనే వ్యక్తి మొగుళ్ళపల్లి మండల శివారులో పోగొట్టుకుని, ఇటీవల మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన ఎస్ఐ అశోక్ కానిస్టేబుల్, సీఈఐఆర్ ఆపరేటర్ జ్యోతిని ట్రేస్ చేసి ఫోన్ ను కనుగొనాల్సిందిగా ఆదేశించారు. ఈ మేరకు స్పందించిన కానిస్టేబుల్, సీఈఐర్ ఆపరేటర్ జ్యోతి స్పందించి చాకచక్యంగా ఫోన్ ను ట్రేస్ చేసి కనుగొన్నారు. సోమవారం సెల్ ఫోన్ ను పొగోట్టుకున్న వ్యక్తికి ఎస్ఐ అందించారు. కాగా కాకచక్యంగా ఫోన్ ను ట్రేస్ చేసి కనుగొన్న కానిస్టేబుల్ జ్యోతిని ఎస్ఐ అశోక్ అభినందించారు.

## పిహెచ్సి పరిధిలోని గ్రామాల ప్రజలకు దూర భారంతో అందని వైద్యం.



ఇనుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల ప్రజలు చికిత్స కోసం నానా ఇబ్బందులు పడుతున్నారని, పి హెచ్ సి పరిధిలోని గ్రామాలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మధ్య దూరభారం వల్ల ప్రజలకు చికిత్స అందడంలేదని, అధికారులు ఆలోచించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల మధ్య దూర భారాన్ని తగ్గించాలని కోరుతూ సోమవారం జిల్లా వైద్యాధికారికి కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. కేసముద్రం మండలం లోని కొన్ని గ్రామాలు కల్వల, సప్పిడిగుట్ట, మహమూద్ పట్నం, తావుర్యాతండ, భూక్యరాం తండ, మున్సిపాలిటి పరిధిలో కలిసిన అమీనాపురం గ్రామాలకు పిహెచ్సికి మధ్య చాలా దూరం ఉందని, నెల్లికుదురు మండలం నుండి కేసముద్రం మండలంలో కలిసిన నారాయణపురం, పీక్లా తండ, క్యాంపుతండ లలోని ప్రజలకు ప్రాథమిక చికిత్స కోసం నెల్లికుదురు మండలానికి వెళ్లాల్సిన వస్తుందని డిఎంహెచ్ఓ కు వివరించారు. ప్రజల దూర భారాన్ని ద ృష్టిలో ఉంచుకొని కేసముద్రం మున్సిపాలిటి పరిధిలోని కేసముద్రం పిహెచ్సి పరిధిలోనికి మార్చి పేద ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఎయిర్ పోర్టులను తలపించేలా రైల్వేస్టేషన్ల అభివృద్ధి.





## మంచిర్యాలలో 26 కోట్ల రూపాయలతో అమృత్ భారత్ పనులు.

## కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్.

**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 15, పల్లె వెలుగు** కేంద్ర ప్రభుత్వం ఎయిర్ పోర్టులను తలపించేలా రైల్వే స్టేషన్ల అభివ ృద్ధి చేపట్టిందని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ లో వందే భారత్ 20101 నాగ్ పూర్ – సికింద్రాబాద్ రైలు స్టాపేజీని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్ శాఖ మంత్రి గడ్డం వివేకానంద, పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీక ృష?, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, శాసనమండలి సభ్యులు అంజిరెడ్డి, డి.ఆర్.ఎం. గోపాలక ృష?న్, రఘు, దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి శ్రీధర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందరరేగా కేంద్ర హొంశాఖ సహాయ మంత్రి మాట్లాడుతూ.... రైల్వే స్టేషన్లను ఎయిర్ పోర్టులను తలపించేలా తీర్చిదిద్దడం జరుగుతుందని, మంచిర్యాలలో 26 కోట్ల రూపాయలతో అమ ృత్ భారత్ అభివ ృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. 2019లో దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా 150 వందే భారత్ ట్రైన్లను ప్రారంభించడం జరిగిందని, ఒక్కొక్క ట్రైన్ విలువ 130 కోట్ల రూపాయలతో తెలంగాణ రాష్ట్రంలో 5 వందే భారత్ ట్రైన్లను నడిపించడం జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్ నుండి పూణే, హైదరాబాద్ నుండి నాందేడ్ కు వందే భారత్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 2014 ప్రణాళికలో తెలంగాణ రాష్ట్రానికి 258 కోట్లు కేటాయించడం జరిగిందని, 2025 సంవత్సరంలో 5 వేల 337 కోట్ల రూపాయల రైల్వే బడ్జెట్ కేటాయించడం జరిగిందని తెలిపారు. 80 వేల కోట్ల రూపాయలతో చేపట్టిన 40 ప్రాజెక్టులలో భాగంగా 4 వేల 300 కిలోమీటర్ల మేర రైల్వే ట్రాక్ పనులు పూర్తయ్యాయని, 42 వేల కోట్ల రూపాయల వ్యయంతో పనులు కొనసాగుతున్నాయని, రాష్ట్రంలో రైల్వే స్టేషన్ల అభివ ృద్ధి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఏ ప్రాంత అభివ ృద్ధి అయినా రైలు మార్గం, రోడ్డు మార్గం, విమాన మార్గాలతో ముడిపడి ఉంటుందని, ఆర్థిక అభివ ృద్ధిలో 11వ స్థానం నుండి 4వ స్థానంలో నిలిచామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివ ృద్ధికి 1 లక్ష 50 వేల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. దేశంలో నష్టాలలో ఉన్న రైల్వే శాఖను ప్రణాళిక ప్రకారం నడిపిస్తూ లాభాలలోకి తీసుకురావడం జరిగిందని, ప్రజల అవసరాల మేరకు స్టేషన్లలో రైళ్ల నిలుపుదల చేయడం జరుగుతుందని తెలిపారు. 3 కోట్ల 50 లక్షల రూపాయలతో మంచిర్యాలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని, తెలంగాణ రాష్ట్ర అభివ ృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ...ఈ ప్రాంతం నుండి ఉదయం వేళలో హైదరాబాద్ కు ట్రైన్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమయంలో వందే భారత్ స్టాపేజీ ఇవ్వడం సంతోషంగా ఉందని తెలిపారు. మంచిర్యాల నుండి భక్తులు శబరిమలై వెళ్లేందుకు కేరళ ఎక్స్ప్రెస్ రైలును మంచిర్యాలలో హాల్టింగ్ చేయాలని కోరారు. 10 వేల కోట్ల రూపాయలతో రామగుండం యూరియా ప్లాంట్ రీఓపెనింగ్ చేయించడం జరిగిందని, మరొక ప్లాంట్ ఏర్పాటు చేసినట్లయితే యూరియా కొరత ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







## 42 వసంతాల తర్వాత పరవాలు తొక్కిన గంగమ్మ.

## గంగమ్మకు ప్రత్యేక పూజలు చేసిన గ్రామస్తులు.

## 42 సంవత్సరాల తర్వాత చెరువు నిండింది



**శామీర్ పేట్ సెప్టెంబర్ 15 ( పల్లె వెలుగు ) ప్రతినిధి బబికాంత్** మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండలంలోని తూముకుంట మునిసిపాలిటీ పరిధిలో గల పోతాయిపల్లి పల్లి గ్రామంలో నెలకొన్న పండుగ వాతావరణం గ్రామస్తులందరూ ముఖాల్లో చిరునవ్వు 42 ఏళ్ల తర్వాత అలుగు పారిన పోతాయిపల్లి చెరువు.ఈ సందరాన్నే పురస్కరించుకొని గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, పెద్ద ఎత్తున పాల్గొని గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏట మండలంలోని అన్ని చెరువులో పాల్గొనే ఉంటాయి కానీ పోతాయి చెరువు అలుగేలటానికి 42 సంవత్సరాలు పట్టింది అంటూ గ్రామస్తులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ పోతాయపల్లి చెరువుని సందర్శించి గ్రామస్తులతో చెరువు కోసం మాట్లాడి ఆ చెరువు యొక్క చరిత్రను తెలుసుకున్నాక సంబ్రఆశ్చర్యానికి గురయ్యాడు మార్కెట్ కమిటీ చైర్మన్.ఈ కార్యక్రమంలో జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ తిగుళ్ల హరిబాబు గౌడ్,మాజీ ఉప సర్పంచ్ దేవరశెట్టి రాజు,వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడు చింతల బల్వంత్ రెడ్డి,పార్టీల నాయకులు గూడూరు మోహన్ రెడ్డి,చింతల నర్సింహా రెడ్డి,తిగుళ్ల మురళి గౌడ్,తిగుళ్ల క ృష? గౌడ్,తిగుళ్ల దర్శన్ గౌడ్,తిగుళ్ల ప్రవీణ్ గౌడ్,చింతల బాబు రెడ్డి,దేవరశెట్టి సురేందర్,దేవరశెట్టి అనిల్, కురాకుల రాజు,తదితరులు పాల్గొన్నారు.



## చెన్నూర్ నియోజకవర్గ అభివ ృద్ధి పనులపై ప్రత్యేక ద ృష్టి సారించాలి.

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ,కర్మాగార, గనులు భూగర్భశాఖ మంత్రి గడ్డం వివేకానంద.

**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 15, పల్లె వెలుగు** చెన్నూర్ నియోజకవర్గ అభివ ృద్ధి పనులపై ప్రత్యేక ద ృష్టి సారించాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీక ృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల రాష్ట్ర సమావేశ మందిరంలో పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీక ృష?, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి. సి. పి. ఎ. భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య లతో కలిసి జిల్లా అధికారులు, చెన్నూరు నియోజకవర్గ అధికారులతో అభివ ృద్ధి పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

**ఈ సందరరేగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ....** జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గ అభివ ృద్ధి పనులపై ప్రత్యేక ద ృష్టి సారించాలని, పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ సాగులో భాగంగా యూరియా పంపిణీ ప్రక్రియలో జాగ్రత్త వహించాలని, పట్టాదారులు, కౌలుదారులను గుర్తించి ప్రణాళిక ప్రకారం యూరియా అందించాలని తెలిపారు. వ్యవసాయ సాగుకు అవసరమైనంత యూరియా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, యూరియా పక్కదారి పట్టకుండా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాల కారణంగా నీట మునిగి జరిగిన పంట నష్టం సంబంధిత రైతులకు పరిహారం అందించేందుకు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ యాంత్రికరణ భాగంగా చెన్నూరు నియోజకవర్గానికి 1 వేయి 179 యూనిట్ల వ్యవసాయ పనిముట్లు కేటాయించడం జరిగిందని, వీటి వినియోగం ద్వారా రైతులకు వ్యవసాయ సాగు సులభతరం అవుతుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో సీజన్ మొత్తానికి పంట సాగుకు అవసరమైన యూరియా అందిస్తామని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని కలుపుతూ రహదారులు, అంతర్గత సి. సి. రోడ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని, ఈ క్రమంలో అవసరమైన అటవీ శాఖ అనుమతులు పొందాలని, అనుమతుల విషయంలో ఏమైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే తన ద ృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రజా ఆరోగ్య, మున్సిపల్ శాఖల ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో అమ ృత్ 2.0 పథకం కింద చేపట్టిన అభివ ృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి నీటి సరఫరా చర్యలు చేపట్టాలని తెలిపారు. నియోజకవర్గానికి మంజూరైన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, వైకుంఠదామాల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు. భీమారం మండల కేంద్రంలో చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం పనులు పూర్తయ్యాయని, ప్రారంభానికి సిద్ధం చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో తగు చర్యలు చేపట్టాలని, ఆసుపత్రులలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు వ్యాధుల వ్యాప్తిని నియంత్రించడంలో పాటించవలసిన జాగ్రత్తలను వివరించాలని తెలిపారు. దోమల వ ృద్ధిని నిరోధించడంలో భాగంగా ఆయిల్ బాల్స్, ఫాగింగ్, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని చెన్నూర్, మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీల పరిధిలో చేపట్టిన అభివ ృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం గ్రామీణ అభివ ృద్ధి శాఖ ఆధ్వర్యంలో రైతులకు పనిముట్లను అందజేశారు. ప్రధానమంత్రి క ృషి సించాయి యోజన– వాటర్ షెడ్ అభివ ృద్ధి కార్యక్రమంలో భాగంగా ఉత్పాదకత పెంపుదల క్రింద రాయితీతో వ్యవసాయ పరికరాలు 75 శాతం వాటర్ షెడ్ రాయితీ, 25 శాతం లబ్ధిదారుని వాటా కింద అందించడం జరిగిందని తెలిపారు. జైపూర్ మండలంలోని 6 గ్రామాలకు మొదటి దశలో 597 పరికరాలు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఆరోగ్య మహిళ – శక్తివంతమైన కుటుంబం కార్యక్రమం పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, వైద్యాధికారులతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. సామాజిక, ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో ప్రత్యేక వైద్య నిపుణుల ద్వారా శిబిరాలలో పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 13 రోజులపాటు 91 వైద్య శిబిరాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ చేతకాని తనంతో ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్ర

## కళ్యాణ్ నాయక్,

## బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, తెలంగాణ .

**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 15, ( పల్లె వెలుగు )**
తెలంగాణ లో రేవంత్ రెడ్డి సర్కార్ పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులను ఉన్నత విద్యను దూరం చేసే కుట్ర జరుగుతుంది. కేవలం కలెక్షన్, కమిషన్ కోసమే ప్రభుత్వం పనిచేస్తుంది. రాష్ట్రము లో విద్యారంగాన్ని పూర్తిగా నాశనం చేస్తూ శునక ఆనందం పొందడం శోచనీయం. ఫీజు రీయింబర్స్ మెంట్ రాక కళాశాల యాజమాన్యాలు కాలేజీలు నడపలేక, విద్యార్థులు ఫీజులు కట్టలేక మొరపెట్టుకుంటుంటే రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క గారు బాధ్యత రహితంగా ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ బకాయిల చెల్లింపులకు ప్రభుత్వం వద్ద నయా పైసా లేవని చెప్పడం సిగ్గు చేటు. అందాల పోటీలకు, మూసిసుందరీకరణ , ఫోర్త్ సిటీ కి కోట్లు పెట్టె ప్రభుత్వ పేద విద్యార్థులకు ఎందుకు రీయంబర్స్మెంట్ విడుదల చేయట్లేదో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి. ఎన్నికల సమయంలో మేము అధికారంలోకి రాగానే మొత్తం రీయంబర్స్మెంట్ ను చెల్లిస్తాం అని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చి రెండేళ్లు ఐనప్పటికీ 8500 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థులను ఇబ్బంది పెట్టడం దేనికి నిదర్శనం.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే కలెక్షన్లు, కమిషన్లు. ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలంటే యాజమాన్యాలు ముడుపుతు చెల్లించాల్సిందే , రేవంత్ రెడ్డి వాటా , బట్టి విక్రమార్క వాటా తేలినకే రీయంబర్స్మెంట్ విడుదల చేస్తున్నట్లు ఆరోపించారు. మీ వాటాల కోసం విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు.

వెంటనే మొత్తం ఫీజు రేయింబర్స్ మెంట్ ను విడుదల చేయాలి లేనిపక్షం లో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను, యువతను ఏకం చేసి ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.తెలంగాణ లో రేవంత్ రెడ్డి సర్కార్ పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులను ఉన్నత విద్యను దూరం చేసే కుట్ర జరుగుతుంది. కేవలం కలెక్షన్, కమిషన్ కోసమే ప్రభుత్వం పనిచేస్తుంది. రాష్ట్రము లో విద్యారంగాన్ని పూర్తిగా నాశనం చేస్తూ శునక ఆనందం పొందడం శోచనీయం. ఫీజు రీయింబర్స్ మెంట్ రాక కళాశాల యాజమాన్యాలు కాలేజీలు నడపలేక, విద్యార్థులు ఫీజులు కట్టలేక మొరపెట్టుకుంటుంటే రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క గారు బాధ్యత రహితంగా ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ బకాయిల చెల్లింపులకు ప్రభుత్వం వద్ద నయా పైసా లేవని చెప్పడం సిగ్గు చేటు. అందాల పోటీలకు, మూసిసుందరీకరణ , ఫోర్త్ సిటీ కి కోట్లు పెట్టె ప్రభుత్వ పేద విద్యార్థులకు ఎందుకు రీయంబర్స్మెంట్ విడుదల చేయట్లేదో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి. ఎన్నికల సమయంలో మేము అధికారంలోకి రాగానే మొత్తం రీయంబర్స్మెంట్ ను చెల్లిస్తాం అని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చి రెండేళ్లు ఐనప్పటికీ 8500 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థులను ఇబ్బంది పెట్టడం దేనికి నిదర్శనం.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే కలెక్షన్లు, కమిషన్లు. ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలంటే యాజమాన్యాలు ముడుపుతు చెల్లించాల్సిందే , రేవంత్ రెడ్డి వాటా , బట్టి విక్రమార్క వాటా తేలినకే రీయంబర్స్మెంట్ విడుదల చేస్తున్నట్లు ఆరోపించారు. మీ వాటాల కోసం విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు. వెంటనే మొత్తం ఫీజు రేయింబర్స్ మెంట్ ను విడుదల చేయాలి లేనిపక్షం లో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను, యువతను ఏకం చేసి ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.




## సీఎం సహాయ నిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

## రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ..

**నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 15(పల్లె వెలుగు) :**
ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం వెల్దండ గ్రామ పంచాయతీకి చెందిన జంగిలి సునీత కు మంజూరైన రూ. 17 వేల చెక్కు ను రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి వెల్దండలో నిర్వహించిన కార్యక్రమంలో జంగిలి ఆనంద్ కు అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. సీఎం సహాయ నిధి పథకాన్ని పేదలందరూ వినియోగం చేసుకోవాలని అన్నారు..

ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు శేఖర్, నాగులు నాయక్,మాజీ ఎంపిటిసి జ్యోతి నిరంజన్, మాజీ ఉపసర్పంచ్లు జంగిలి నిరంజన్, నరసింహ, బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి ,జోగయ్య, ఈదుదులపల్లి శ్రీనివాస్, జోగు రవి, ఎంఎస్ గౌడ్ , భీమయ్య గౌడ్, రమేష్ , రాజు, వెంకట్ శ్రీను తదితరులు పాల్గొన్నారు..



## రొల్ల కొండ రామకృష్ణకు ఘన సన్మానం



అమరాపురంపల్లె వెలుగు న్యూస్ సెప్టెంబర్ 15: తెలుగుదేశం పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందనే మాటకు నిదర్శనంగా మడకశిర నియోజకవర్గంలోని రైతు కుటుంబానికి చెందిన రొల్ల మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ యువ నాయకుడు, నూతనంగా రాష్ట్ర ఏపీఐఐసి డైరెక్టర్గా ఎంపికైన రొల్ల కొండ రామకృష?కు అమరాపురం మండలం మాజీ మండల కన్వీనర్, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, అగలి మండలం మాజీ మండల కన్వీనర్, సింగల్ విండో అధ్యక్షుడు కుమారస్వామి, కామరాజు వారి సన్నిహితులతో కలిసి ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని తెలియజేస్తూ, ముందు ముందు ఇంకా ఉన్నత శిఖరాలను అవరోధించాలని ఆకాంక్షిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## అవోపా వారిచే అమ్మవారిశాలలో ఉచిత హోమియోపతి క్యాంప్



బద్వేల్, సెప్టెంబర్ 15 పల్లె వెలుగు బద్వేల్ పట్టణంలోనీ అవోపా వారిచే అమ్మవారిశాలలో ఉచిత హోమియోక్యాంప్, పెన్షన్లు పంపిణీ,దసరా వస్త్రాల పంపిణీ,పెన్షన్ దారులకు అల్పాహారం ఇవ్వడంయినదిఈ ప్రోగ్రాము అవోపా ప్రెసిడెంట్ రెడ్డయ్య, ట్రెజరర్ తులసి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కనుమరళ్ళపుటి ప్రసాద్ విచ్చేసి వారి చేతుల మీదుగా ఓల్డ్ ఏజెన్షన్ పంపిణీ చేశారుపేదవారికి దసరా బట్టల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు రిసెర్ ఫార్మసీ అధినేత మదళ్లపల్లిసూర్యమోహన్ హైదరాబాద్ వారి మందులు ఉచితముగా పంపిణీ చేశారని తెలిపారు డాక్టర్ నాగ శివాని అక్కడికి విచ్చేసిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి తగినటువంటి మందులను ఉచితముగాఅందజేశారు ఈ అవోప ద్వారా ఎంతో మంది పేదవారికి ఉచిత హోమియోపతి మందులను మరియు వారికి దుస్తులను పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని వారు తెలిపారు మన బద్వేల్ అవోప వారి ద్వారా స్టేట్ అవోప ఎద్యుకేషన్ వారిచే రూ25000 వేల రూపాయలు పొందిన చీతిరాల.శివ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో తులసి వెంకట శివ నారాయణ, విశ్వనాధులశ్రీరాములు, యల్లనూరువెంకటరమణ మహిళా విభాగ్ వారు సుధారాణి,సునీత,స్వర? , ధనలక్ష్మి, డాక్టర్ నాగ శివాని తదుపరులు పాల్గొన్నారు.

## నంద్యాల కొండారెడ్డిని కలిసిన రూరల్ సీఐ



ప్రొద్దుటూరు సెప్టెంబర్ 15 పల్లె వెలుగు ఇటీవల బదిలీలో భాగంగా ప్రొద్దుటూరు రూరల్ సీఐగా నాగభూషణం బదిలీ అయ్యారు. ఆయన సోమవారం నాడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డిని మర్యాదపూర్వకంగా ఆయన కార్యాలయంలో కలిశారు. సీఐ వెంట ఎస్సై తదితరులు పాల్గొన్నారు.

## ట్రైనింగ్ సెంటర్ ను ప్రారంభించిన భూపేష్ రెడ్డి



జమ్మలమడుగు సెప్టెంబర్ 15 పల్లె వెలుగు జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని సిఎస్ఐ టౌన్ చర్చి ఎదురుగా కోడ్ వర్స్ ఎడ్యుటెక్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ ట్రైనింగ్ సెంటర్ ను ప్రారంభించిన జమ్మలమడుగు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి. ఆయన మాట్లాడుతూ యువతకు సాఫ్ట్వేర్ ట్రైనింగ్ శిక్షణ ఇచ్చి, ప్లేస్మెంట్ కూడా ఇవ్వడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి , ట్రైనింగ్ సెంటర్ నిర్వాహకుడు కొర్రపాటి రవి, కొర్రపాటి పవన్ కుమార్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటి స్థలం పై ఘర్షణ కేసు నమోదు

బనగానపల్లె సెప్టెంబర్ 15 పల్లె వెలుగు మండల పరిధిలోని కైప గ్రామములో ఇంటి స్థలం విషం పై ఇరువురు ఘర్షణ పడడంతో గాయపడిన ఆరోగ్యమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు గ్రామానికి చెందిన చిన్న మద్దిలేటి అతని అత్త అయిన గౌరీ మాణిక్యమ్మ మరియు అతని భార్య శంషాద్ అను ముగ్గురి పై కేసు నమోదు చేసినట్లు నందివర్గం ఎసై తెలిపారు. కేసు కు సంబదించిన వివరాలను ఆయన వెల్లడిస్తూ చిన్న మద్దిలేటి కి మేనత్త అయిన దాసరి ఆరోగ్యమ్మ వయసు 72 సంవత్సరాలు, %ఃష/శీ% లేటు మాదన్న, కైప గ్రామం ను ఆదివారం సాయంత్రం సుమారు 05.30 గంటల సమయంలో ఇంటి స్థలం విషయంలో గొడవ పెట్టుకుని చిన్న మద్దిలేటీ, మాణిక్యమ్మ, శంషాద్ నోటికి వచ్చినట్టు తిట్టి కాళ్లతో చేతులతో కొట్టి గాయపరచడమైనది. ఆరోగ్యమ్మ తలకు రక్త గాయమై ఆదివారం బనగానపల్లె ఆసుపత్రి నందు చికిత్స తీసుకొని, సోమవారం నందివర్గం పోలీస్ స్టేషన్కు వచ్చి పై తెలిపిన ముగ్గురిపై ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు..

## డీఎస్సీ ఎస్ ఏ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయునిగా ఎంపికైన పాణ్యం చక్రధర్



మహానంది సెప్టెంబర్ 15 పల్లె వెలుగు– మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామానికి చెందిన పాణ్యం కొండన్న కుమారుడు పాణ్యం చక్రధర్ ఈడబ్ల్యూఎస్ కేటగిరిలో డీఎస్సీ 2025లో ఎస్ ఏ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. సోమవారం విడుదల చేసిన డీఎస్సీ 2025 తుది జాబితాలో అర్హత సాధించారు.ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తూ ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే తపనతో కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించారు.ఈయనను మహానందీశ్వర స్కూల్ ప్రధానోపాధ్యాయుడు వై.హరిబాబు,గ్రామ ప్రజలు,బంధుమిత్రులు పలువురు అభినందించారు.

## ఇరాన్‌లో భారతీయుడి కిడ్నాప్.. చిత్రహింసలు

ఆస్ట్రేలియాలో ఉద్యోగం వస్తుందనే ఆశతో వెళ్లిన ఒక వ్యక్తిని ఇరాన్‌లో ఒక ముఠా కిడ్నాప్ చేసింది. ఆ ముఠాకు రూ. 20 లక్షలు చెల్లించి అతడిని విడిపించుకున్నామని బాధితుడి కుటుంబం మీడియాకు తెలిపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కేరళకు చెందిన బాధితుడు హిమాన్షు మాథుర్ ఉద్యోగం కోసం మొదట అమన్ అనే వ్యక్తిని కలిశాడు. హర్యానాలోని కర్నాల్‌లో ఇమిగ్రేషన్ సేవలు అందిస్తున్నట్లు అమన్ తనను తాను పరిచయం చేసుకున్నాడు. కంటిన్యూస్ డిశ్చార్జ్ సర్టిఫికెట్ కోర్సు చేస్తే షిప్పింగ్ జాబ్ వస్తుందని హిమాన్షును నమ్మించాడు. అంతేకాదు ఆస్ట్రేలియాలో వర్క్ వీసాకు మార్గం సుగమం అవుతుందని చెప్పాడు. దీంతో హిమాన్షు నోయిడాలో కోర్సు పూర్తి చేశాడు. ఆగస్టు ప్రారంభంలో మళ్లీ అమన్.. హిమాన్షును సంప్రదించాడు. తాను ఇండోనేషియాలో ఉన్నానని, రూ. 19 లక్షలకు వీసా ఇవ్వడానికి ఒక ఏజెంట్ సిద్ధంగా ఉన్నట్లు తెలిపాడు. దీంతో హిమాన్షు ఢిల్లీ నుంచి జకార్తాకు వెళ్లాడు.

## రాయలసీమ సాగునీటి సాధన సమితి, ప్రజా సంఘాల ఆద్వర్యంలో బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ కాంప్లెక్స్ సందర్శన



నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 15 . పల్లె వెలుగు శ్రీశైలం ప్రాజెక్టుకు వరద ఉన్న రోజులలో రోజుకు 4 టిఎంసీ ల కృషా? జలాలను తీసుకునే విధంగా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులెటర్ సామర్థ్యాన్ని 44,000 క్యూసెక్కులకు పెంచారు.. ఈ నీటిని రాయలసీమ ప్రాజెక్టులైన ఎస్ఆర్బిసి తెలుగుగంగ, గాలేరునగరి మరియు మద్రాసు త్రాగు నీరు అందించే కాలువలకు నీటిని మళ్లించే నిర్మాణమే బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ కాంప్లెక్స్ అనీ..ఈ బానకచర్ల క్రాస్ రెగ్యులెటర్ కాంప్లెక్స్ నుండి పై ప్రాజెక్టుల ద్వారా నీరందించడానికి గోరుకల్లు, ఔక్, గండికోట, వామికొండ, సర్వరాయసాగర్, మైలవరం, చిత్రావతి, పైడిపాలెం, వెలుగోడు, బ్రహ్మసాగర్ రిజర్వాయర్లు సుమారు120 టీఎంసీ ల సామర్థ్యంతో నిర్మాణాలు జరిగాయని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి తెలిపారు.సోమవారం నంద్యాల సమితి కార్యాలయంలో బొజ్జా మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టుకు సాధారణంగా వరద 30 రోజులకు మించి ఉండని నేపథ్యంలో పెంచిన పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ సామర్థ్యంతో పై రిజర్వాయర్లు 30 రోజులలో నిండి పై ప్రాజెక్టుల, రిజర్వాయర్ల ద్వారా సుమారు 7,50,000 ఎకరాల ఆయకట్టుకు నీరు అందాలన్నారు. అయితే శ్రీశైలం ప్రాజెక్టుకు వరద ఉన్న 30 రోజులలో 40 టిఎంసీ ల నీటిని కూడా తరలించలేని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎదైనా అతి కొద్ది సంవత్సరాలలో అత్యధిక వర్షాలు పడి శ్రీశైలం ప్రాజెక్టుకు వరద 100 రోజులు కొనసాగడం వలన, రిజర్వాయర్ల నిండా నీరు నింపగలిగినా ప్రభుత్వం, జలవనరుల శాఖ నిర్లక్ష్యం వలన 3,00,000 ఎకరాల ఆయకట్టుకు కూడా నీరందించలేని పరిస్థితి ఉందనీ దీనివలన రాయలసీమ సాగునీటి రంగం లక్ష్యాలను చేరలేకపోయిందన్నారు.రాయలసీమ హక్కుగా ఉన్న నీటిని 30 రోజులలో తరలించడానికి సాగునీటి వ్యవస్థలోఉన్న ఇబ్బందులను తొలగించాల్సిన పాలకులు, రెగ్యులేటర్ల నీటి ప్రవాహాన్నే మార్చి కృషా?జలాలను నెల్లూరు వైపు తరలించే కార్యక్రమం చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విధంగా కృషా?జలాలను తరలించే తరణంలో రాయలసీమలో మరింత బలవంతపు భూసేకరణ మరియు కుందూ, గాలేరు, తదితర నదులను కాలువగా మార్చే క్రమంలో మరింత పర్యావరణ నాశనానికి పాలకులు శ్రీకారం చేపట్టబోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీశైలం ప్రాజెక్టు వెనుక జలాలను రాయలసీమకు అందించడానికి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ తో పాటు ఉన్న మరొక్క నిర్మాణం హంద్రీనీవా ఎత్తిపోతల పథకం.ఈ పథకం ద్వారా మల్యాల నుండి కృషా? జలాలను ఎత్తిపోసి 6,00,000 లక్షల ఎకరాలకు నీరందించాల్సి ఉంది.. కానీ ఇందులో 15శాతం ఆయకట్టుకు నీరందకున్నా, పాలకులు పూర్తి స్థాయిలో ఆయకట్టుకు నీరు అందుతున్నదని బాకా ఊదేస్తున్నారని బొజ్జా ఎద్దేవా చేసారు.ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి, చెరుకూరి వెంకటేశ్వర నాయుడు, మహేశ్వరరెడ్డి, నిట్టూరు సుధాకర్ రావు, భాస్కర్ రెడ్డి, మహమ్మద్ ఫర్వేజ్, కొమ్మా శ్రీహరి, పట్నం రాముడు, న్యాయవాది అసదుల్లా, రాఘవేంద్ర గౌడ్, జానో జాగో మహబూబ్ భాష పాల్గొన్నారు.

## వక్ఫ్ చట్టంపై " సుప్రీమ్ " తీర్పును స్వాగతించిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్

### -చంద్రబాబు కృషితోనే జేపీసీ దృష్టికి వక్ఫ్‌చట్ట సవరణలు



అమరావతి . సెప్టెంబర్ 15 . పల్లె వెలుగు:వక్ఫ్ చట్టంపై సుప్రీంకోర్టు మధ్యంతర తీర్పును స్వాగతిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అమరావతిలో విడుదల చేసిన ప్రకటనలో సోమవారం పేర్కొన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన వక్ౌ చట్టం సవరణలపై ముస్లిం వర్గాలలో నెలకొన్న ఆందోళనను దృష్టిలో పెట్టుకొని, వారి మనోభావాలకు అనుగుణంగా వక్ౌ చట్టంను జేపీసీ దృష్టికి వెళ్లేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేశారని ఫరూక్ పేర్కొన్నారు. అపుడు జేపీసి కొన్ని అసమంజస సవరణలను తొలగించగా, నేడు సుప్రీం కోర్టు మధ్యంతర తీర్పులో మిగిలిన అసమంజస సవరణలపై స్టే విధించిందన్నారు.లి వక్ౌ చట్ట సవరణల అమలుపై సుప్రీం కోర్టు మధ్యంతర తీర్పును వెల్లడించి రాజ్యంగపరంగా కల్పించిన హక్కులను కాపాడి, తన ఔన్నత్యాన్ని చాటి చెప్పడంతో ప్రజల విశ్వాసాన్ని గెలిచిందన్నారు.వివాదస్పద అస్థిని కలెక్టర్ విచారణ చేసి అనుమతిస్తే తప్ప అది వక్ౌఆస్తిగా పరిగణించబడదన్న సవరణ, అయిదేళ్ళుగా ఇస్లాం పాటిస్తున్న వ్యక్తి మాత్రమే వక్ౌకి దానం చేయగలడు అనే సవరణపై స్టే విధించడం జరిగిందన్నారు. సెంట్రల్ వక్ౌ కౌన్సిల్‌లో, ముస్లిమేతర సభ్యులు నలుగురు కంటే ఎక్కువ ఉండకూడదని, అలాగే రాష్ట్ర వక్ౌబోర్డులలో ముస్లిమేతర సభ్యులు ముగ్గురు కంటే ఎక్కువ ఉండకూడదని, వీలయినంతవరకు ముస్లింనే రాష్ట్ర వక్ౌబోర్డు సీఈవో గా నియమించాలని సుప్రీంకోర్టు చెప్పిందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి ఫరూక్ తెలిపారు.

## సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం సెప్టెంబర్15( పల్లె వెలుగు దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (15.09.2025) కె. సౌందర్య మరియు వారి బృందం, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యకార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమములో మూషికవాహన, శ్రీ విఘ్నరాజం భజే, శివాష్టకం, లింగాష్టకం, భో... శంభో, శివ తాండవ స్తోత్రం తదితర గీతాలకు మాధురి, లాస్యభారతి, స్నిగ్ధశ్రావణి, షణ్ముకి, సహస్ర, ధార్మిక యమున, సిరి, సింధు, శైలజ కాత్యాయని, కీర్తన, గాయత్రి తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు.కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన నిత్యకళారాధన కార్యక్రమాలు సంప్రదాయ కళల



## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సమస్యలపై ఫిర్యాదు చేసిన రైతులు



సిద్ధవటం పల్లె వెలుగు సెప్టెంబర్ 15 మండల కేంద్రమైన సిద్ధవటం మండల తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మందపల్లి గ్రామ రైతులు ఉద్ది మడుగు ముంపు కు గురైన రైతుల భూములకు నష్ట పరిహారం చెల్లింపు అందక ముందే ఆన్లైన్లో రైతుల పేర్లు తొలగించడం వల్ల ప్రభుత్వ పథకాలకు సంబంధించి రైతు భరోసా అందడం లేదని రైతులు మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు దృష్టికి తీసుకొచ్చారు.ఉద్ది మడుగు ప్రాజెక్టు క్రింద సర్వం కోల్పోయిన రైతులకు న్యాయం జరగలేదని ధనవంతులకు న్యాయం జరిగిందని రైతులు తెలిపారు నేషనల్ హైవే రోడ్డు విస్తరణలో భాగంగా సర్వే నెంబర్ 349/1 నందు రేకుల షెడ్డు తన సొంత పొలంలో ఉన్న నష్టపరిహారం చెల్లింపులో రేకుల షెడ్డు నిర్మాణం లేనట్టుగా చూపించడంపై రైతు నరసింహారెడ్డి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు 2020 సంవత్సరం నేషనల్ హైవే అధికారులు డ్రోన్ సిస్టం ద్వారా చిత్రీకరించిన వాటికే నష్టపరిహారం అందుతుందని తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు తెలిపారు గతంలో ఉన్న ఎమ్మార్వోలు రేకుల షెడ్డు ఉన్నట్లుగా మ్యాప్ లో గుర్తించి మార్కింగ్ కూడా ఇచ్చారని రైతు వాపోయారు ఏమైనా సమస్య ఉంటే కడప ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించుకుంటే పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ తెలిపారుఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొన్నారు

## మన డబ్బులు, మన లెక్కల పై అవగాహన ర్యాలీ ఏపీఎం సుజాత



సిద్ధవటం పల్లె వెలుగు సెప్టెంబర్ 15 మండల కేంద్రమైన సిద్ధవటం లోని పాత డ్వాక్రా భవనం నుండి బ్రాహ్మణ వీధి, బస్టాండ్ కూడలి వరకు సోమవారం డ్వాక్రా సంఘ సభ్యులు మన డబ్బులు మన లెక్కల పై అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ సందరరేగా ఏపిఎం సుజాత మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎండిఎంఎల్ యాప్ విజయవాడలో ప్రారంభోత్సవం సందరరేగా ఉన్నత అధికారుల ఆదేశాలతో డ్వాక్రా సంఘ సభ్యులకు అవగాహన ర్యాలీ నిర్వహించామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి డ్వాక్రా సంఘ సభ్యులు మహిళలు లక్షాధికారి కావాలని ఉద్దేశంతో సభ్యులు చెల్లించే నగదును ఎండి ఎం. ఎల్ యాప్ ప్లే స్టోర్ ద్వారా ప్రతి ఒక్కరు డౌన్లోడ్ చేసుకొని సంఘ సభ్యులు చెల్లించే నగదును వివరాలను తెలుసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిందని నగదును చెల్లింపు కార్యక్రమాలు మరియు ఇతర విషయాలు క్షణ?ంగా తెలుసుకోవడానికి సరికొత్త పద్ధతిలో యాప్ తీసుకొని వచ్చారని ప్రతి ఒక్కరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని నగదు చెల్లింపులు మరియు శ్రీ శక్తి ద్వారా తీసుకున్న రుణాలు ప్రతి ఒక్కటి ఆన్లైన్ పద్ధతిలో తెలుసుకోవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఫణి రాజకుమారి, డ్వాక్రా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## జీవో నెంబర్ 77 ను రద్దు చేయాలి

### ఆర్వీపిఎస్ రాష్ట్ర కార్యదర్శి కేసీ పాములేటి



జమ్మలమడుగు సెప్టెంబర్ 15 పల్లె వెలుగు జమ్మలమడుగు పట్టణం లోని ఆర్ అండ్ బి భవనం లో %=ఎూా% రాష్ట్ర కార్యదర్శి కేసీ పాములేటి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశంలో %=ఎూా% రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డిగ్రీ, యం బి ఏ, యం సి ఏ, బి ఈ డి, ఇంజినిరింగ్ వంటి ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులందరికి గత రెండు సంవత్సరం రాల నుండి పెండింగ్ లో ఉన్న 6400 కోట్ల రుపాయలు ఫీజు రియంబర్స్ మెంట్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు.జీవో నెంబర్ 77 రద్దు చేసి ఉన్నత విద్యను ప్రోత్సహించే విధంగా ప్రతి ఒక్క విద్యార్థికి స్కాలర్షిప్, ఫీజు రియాంబర్స్ మెంట్ అందించాలని కోరారు విద్యా సంవత్సరం పూర్తి చేసున్న వేలాది మంది విద్యార్థులు సర్టిఫికెట్ కోసం కాలేజీ వద్ద కు వెళితే ఫీజు లు కట్టాలని విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్న బకయాలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలనీ సూచించారు లేని పక్షం లో విద్యార్థుల పక్షాన ఉద్యమం చేయవలిసి వస్తుందాని చెప్పారు ఈ కార్యక్రమం లో నాయకులు చెన్నయ్య, ఓబులేసు పాల్గొన్నారు.

## కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజినీర్ల దినోత్సవ వేడుకలు



చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు , సెప్టెంబర్ 15, కుప్పం : దేశ నిర్మాణంలో ఇంజినీర్ల పాత్ర అపారమని, నూతన ఆవిష్కరణలతో సాంకేతిక రంగాన్ని ముందుకు నడిపించగల శక్తి ఇంజినీర్లలోనే వుందని ప్రతిపాదిస్తూ కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజినీర్ల దినోత్సవ వేడుకలు ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందరరేగా జరిగిన ఈ వేడుకలో ప్రఖ్యాతుల జ్ఞాపకాలను స్మరించుకున్నారు. ఈ సందరరేగా డా. బి.సి. నాగరాజ్ ( కళాశాల చైర్మన్), డా. ఎన్. సునీల్ రాజ్ ( వైస్ చైర్మన్), సాగర రాజ్ ( సెక్రటరీ ), డా. ఎస్. సుధాకర్ బాబు ప్రిన్సిపల్ , డా. ఎస్. బాస్కరన్ వైస్ ప్రిన్సిపల్ పాల్గొని అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగించారు. డా. బి.సి. నాగరాజ్ మాట్లాడుతూ %--% "సర్ ఎం. విశ్వేశ్వరయ్య త్యాగాలు, కృషి, దేశాభివృద్ధికి ఆయన చేసిన నిరంతర ప్రయత్నాలు ప్రతి ఇంజినీరింగ్ విద్యార్థికి సూర్తిదాయకం కావాలి. విజ్ఞానం, శ్రద్ధ, అంకితభావమే విజయం సాధించడానికి మూలాధారాలు" అని పేర్కొన్నారు. డా. ఎన్. సునీల్ రాజ్ మాట్లాడుతూ "ఈ తరానికి అత్యవసరం ఆవిష్కరణా దృక్పథం. ప్రతీ విద్యార్థి పరిశోధన, ప్రాజెక్టులు, స్టార్టప్‌ల వైపు అడుగులు వేస్తే సమాజానికి ఉపయోగకరమైన పరిష్కారాలు లభిస్తాయి" అన్నారు.డా. ఎస్. సుధాకర్ బాబు మాట్లాడుతూ "కళాశాల అధ్యాపకుల నిరంతర కృషి వల్లే విద్యార్థులు జాతీయ స్థాయిలో గౌరవప్రద ఫలితాలు సాధిస్తున్నారు. అధ్యాపకులు పరిశోధనలో మరింత ముందుకు సాగి, విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలి" అని అభిలషించారు. కళాశాల యాజమాన్యం విశిష్ట బోధన, శాస్త్రీయ పత్రాలు, పేటెంట్లు రంగంలో సాధించిన విజయాలకు గుర్తింపుగా అధ్యాపకులను ఘనంగా సన్మానించింది. ఇంజనీర్స్ దినోత్సవం సందరరేగా, కుప్పం ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం విద్యా, పరిశోధన రంగాలలో ప్రతిభ కనబరిచిన అధ్యాపకులను రూ.2 లక్షల విలువైన నగదు ప్రోత్సాహకాలు, ప్రశంసా పత్రాలు మరియు శాలువాలతో ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ డి డైరెక్టర్ డా. కోదండరామయ్య, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొని విజయవంతం చేశారు.

# డి.ఎన్.ఆర్. ఇంజనీరింగ్ కళాశాలలో అట్టహాసంగా ఇంజనీర్స్ డే వేడుకలు

## సర్ విశ్వేశ్వరయ్య దేశానికి చేసిన సేవలు చిరస్మనీయం జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 15 పల్లె వెలుగు** డి.ఎన్.ఆర్. ఇంజనీరింగ్ కళాశాలలో, సెప్టెంబర్ 15 న, భారత రత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఇంజనీర్స్ డే వేడుకలను కళాశాల అట్టహాసంగా నిర్వహించింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా పశ్చిమ గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమాన్ని ప్రారంభించే ముందు, కళాశాల కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణరాజు (బాబు) ముఖ్య అతిథి టి. రాహుల్ కుమార్ రెడ్డి కలిసి సర్ విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథి, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి తమ ప్రసంగంలో మాట్లాడుతూ, నేటి ఇంజనీరింగ్ రంగంలో జరుగుతున్న తాజా మార్పులు, సాంకేతిక ఆవిష్కరణల గురించి వివరించారు. కృత్రిమ మేధస్సు (ఎఐ), మెషిన్ లెర్నింగ్, బ్లాక్చెయిన్ వంటి టెక్నాలజీలు భవిష్యత్తును ఎలా మార్చబోతున్నాయో విద్యార్థులకు ఉదాహరణలతో వివరించారు. ట్రాన్స్ఫార్మర్స్ పనితీరు, సోలార్ టెక్నాలజీ మరియు పర్యావరణ అనుకూల ప్రాజెక్టుల ప్రాధాన్యత గురించి విద్యార్థులకు తెలియజేశారు. సమాజ నిర్మాణంలో యువ ఇంజనీర్ల పాత్ర చాలా కీలకమని, వారు నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా డి.ఎన్.ఆర్. కళాశాల అస్సోసియేషన్ కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణరాజు (బాబు) మాట్లాడుతూ, సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యను 'అపర భగీరథుడు'గా అభివరి?ంచారు. ఆయన చేసిన కృషి భావితరాల ఇంజనీర్లకు ఎప్పటికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ రంగంలో ఆయన అందించిన సేవలు అమోఘమని, ఆయన పుట్టినరోజును జరుపుకోవడం మనందరికీ గర్వకారణమని అన్నారు. నేటి ఇంజనీర్లు సమాజ సమస్యలకు తమ నైపుణ్యంతో వినూత్న పరిష్కారాలను అందించాలని పిలుపునిచ్చారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. అంజన్ కుమార్ మాట్లాడుతూ, సర్ విశ్వేశ్వరయ్య ఆధునిక భారతదేశ నిర్మాణంలో కట్టడాలు, రిజర్వాయర్లు, జల విద్యుత్ ప్రాజెక్ట్స్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఆయన భారతదేశ ఆర్థిక ప్రణాళికా పితామహుడిగా గౌరవించబడ్డారని, ఆయన సేవలకు నివాళిగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 15న ఇంజనీర్స్ డేగా జరుపుకుంటారని గుర్తుచేశారు. కృష?రాజసాగర్ డ్యామ్ వంటి నిర్మాణాలలో ఆయన నైపుణ్యం ఎంత గొప్పదో




వివరించారు. ఇంజనీరింగ్ విద్య కేవలం డిగ్రీ పొందడం మాత్రమే కాదని, అది భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని సమస్యలను పరిష్కరించేలా ఆలోచనా శక్తిని పెంపొందించుకోవడమని అన్నారు. సర్ విశ్వేశ్వరయ్య దేశానికి చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకుని, ప్రతి విద్యార్థి తమ రంగంలో రాణించాలని కోరారు.మెకానికల్ హెచ్.ఓ.డి. డా. ఐ. హరీష్ మాట్లాడుతూ, నేటి ఇంజనీర్లు కేవలం సాంకేతిక నైపుణ్యాలతో పాటు సృజనాత్మకత, సామాజిక బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఇంజనీర్లకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం, ముఖ్య అతిథి జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డిని కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ టెక్నికల్ ఈవెంట్స్ లో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆచరణలో మంత్రి ఆదేశాలు

## రంగంలో దిగిన మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్

### సాంఘిక సంక్షేమ శాఖ, కెజిబివి, మోడల్ స్కూల్ హాస్టల్ల ను తనిఖీ చేసిన తహసిల్దార్..... అనిల్ కుమార్ యాదవ్



**మర్రిపాడు సెప్టెంబర్ 15పల్లె వెలుగు** మర్రిపాడు మండల పరిధిలోని పలు సంక్షేమ వసతి గృహాలను సోమవారం స్థానిక మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అనిల్ కుమార్ యాదవ్ యంఈఓ ధనలక్ష్మి,ఎ.ఎస్.ఓ రాంకిశోర్, ఆర్ డబ్యూఎస్ ఎఈ తో కలిసి ఆకస్మిక తనిఖీ చెసారు.ఈనెల 13న ఆత్మకూరు గురుకుల పాఠశాలలో విష జ్వరాలు ప్రబలిన విషయమై జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాలతో రంగం లోకి దిగిన తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ యంఈఓ ధనలక్ష్మి తో కలిసి మండల పరిధిలోని స్థానిక ఎస్సీ బాలుర మరియు బాలికల వసతిగృహాలు,కేజీబీవీ, మోడల్ స్కూల్లోని వసతి గృహాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. వసతి గృహాల్లోని సమస్యలు, చేపట్టా ల్సిన పనులు, కావాల్సిన సామగ్రి తదితర వివరాలను తెలుసుకొన్నారు. వసతి గృహాల పర్యవేక్షణ సక్రమంగా ఉందా? లేదా,మెనూ ప్రకారం వడ్డన జరుగుతుందా ప్రశ్నిస్తున్నారు .తనిఖీల్లో భాగంగా మూడు కీలక అంశాలపై దృష్టి సారిస్తున్నారు. భోజనం నాణ్యత, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ అమలుతో పాటు ఆహార పదార్థాలనిల్వలు, వంట గది పరిశుభ్రత, వంట సిబ్బంది పరిశుభ్రత తదితర అంశాలను క్షుణ?ంగా పరిశీలిస్తున్నారు. అంతేకాకఅవినీతిని అరికట్టేందుకు రేషన్ స్టాకు రిజిస్టర్లతో పోల్చిచూస్తున్నారు. విద్యార్థులు నివసించే గదులు, పడకలు,మరుగుదొడ్లు, స్నానాల గదుల పారిశుద్ధ్యంపైనా ప్రత్యేక దృష్టి పెట్టారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, భద్రతాఏర్పాట్లు వంటి మౌలిక వసతులు సరిగా ఉన్నాయా, లేదా అని పరిశీలించి విద్యార్థుల హాజరును సైతం తనిఖీ చేసినట్లు తెలుస్తోంది. తనిఖీల్లో హాజరునమోదు, వసతిగృహంలో ఉన్న విద్యార్థుల సంఖ్యను సరిపోలుస్తున్నారు.వాటి నివేదికలను ఉన్న తాధికారు లకు పంపుతామని తెలిపారు తనిఖీ నిర్వాహించిన ప్రతి చోట నీటిని శాంపిల్ తీసుకొని పరీక్షల నిమిత్తం పంపుతున్నట్లు ఆర్ డబ్యూఎస్ ఎఈ తెలియజేసారు.మర్రిపాడు ఎస్సీ బాలురు మరియు బాలికల హాస్టల్ పరిస్థితులు పర్యవేక్షించిన తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ అసంత ృప్తి ని వ్యక్తం చేశారు. బాలుర హాస్టల్ సంక్షేమ అధికారి విధులలో నిర్లక్ష్య ధోరణి అభద్రతా స్వభావంపై అసహనం వ్యక్తం చేశారు.కార్యక్రమం లో మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అనిల్ కుమార్ యాదవ్,ఎ. ఎస్. ఓ రాంకిశోర్, యంఈఓ ధనలక్ష్మి,ఆర్ డబ్యూఎస్ ఎఈ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు జరగబోయే "స్వస్త్ నారీ సశక్తి పరివార్ అభియాన్''కార్యక్రమం ను విజయవంతంగా నిర్వహించండి...

## మహిళల ఆరోగ్య పరిరక్షణకు వరం''స్వస్త్ నారీ సశక్తి పరివార్ అభియాన్'' జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్...

**వై ఎస్ ఆర్ కడప చీఫ్ బ్యూరో, సెప్టెంబరు 15:పల్లె వెలుగు** ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు జరగబోయే "స్వస్త్ నారీ సశక్తి పరివార్ అభియాన్" కార్యక్రమం ను విజయవంతం గా నిర్వహించేందుకు సంబంధిత శాఖలు సమ న్వయం తో పని చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని బోర్డ్ రూమ్ నందు ఈ నెల 17 వ తేదీ నుండి అక్టోబర్ 2 తేదీ వరకు జరిగే స్వస్త్ నారీ సశక్తి పరివార్ అభియాన్ పథకం అమలు కు సంబంధించి సంబంధిత శాఖల అధికారులతో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీ సమా వేశం జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ...మహిళల ఆరోగ్య పరిరక్షణకు స్వస్త్ నారీ




సశక్తి పరివార్ అభియాన్ పథకం ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. మహిళలు మరియు పిల్లల ఆరోగ్యసంరక్షణ సేవలను బలోపేతం చేయుటకు "స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమము ఈ నెల ఈ నెల 17 తేదీ నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు జరగబోయే కార్యక్రమంలో మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఇల్లు, సమాజము మరియు సాధికారత మెరుగు పడుతుందని ఈ దిశ గా ఈ కార్యక్రమమునుప్రారంభిస్తున్నారన్నారు.జిల్లా లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో,పట్టణ ఆరోగ్య కేంద్రాలలో, విలేజ్ హెల్త్ క్లినిక్ లో మరియు సామాజిక ఆరోగ్య కేంద్రాలలో 474 వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగినదని శిబిరాలలో స్పెషలిస్ట్ డాక్టర్ల తో మహిళలకు మరియు పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగు తుందని,సీడీ స్క్రీనింగ్,క్యాన్సర్ స్క్రీనింగ్, మాతా శిశు సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాలు, రక్తహీనత స్క్రీనింగ్, టిబి స్క్రీనింగ్ మరియు ఎళీళీతు శుభ్రత, అబా కార్డులు, ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన (పీఎంజె వై), ప్రధాన మంత్రి వందన యోజన ( పీఎం వి వి వై ) పథకాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమము ను విజయవంతం చేయడంలో సంబంధిత శాఖలైన డిఆర్డిఏ, మెప్మా, ఐ సి డి ఎస్, విద్యా శాఖలు సమన్వయంతో పని చేయాలని తద్వారా ప్రజలందరికి అవగాహన కల్పించి ఈ ప్రత్యేక వైద్య శిబిరాలలో పాల్గొని ఆరోగ్య పరీక్షలుచేయించాలనన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా "స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమము నకు సంబంధించిన గోడ పత్రికల ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ డా.నాగరాజు,డి ఆర్ డి ఏ పిడి డా.రాజ్యలక్ష్మి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు..

# మద్దతు ధరల అమలుకై రైతాంగం పోరాడాలి.

## రైతులకు నష్టం కలిగించే కార్పొరే ట్ విధానాలను వ్యతిరేకించండి.

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం.- ఎఐ కె ఎస్.




**బనగాన పల్లె సెప్టెంబర్15 ( పల్లె వెలుగు** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం బనగానపల్లె మండలం మహాసభ నందవరం వద్ద మహేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ మహాసభలో రైతులను ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ.రాజశేఖర్, ఉపాధ్యక్షుడు వి సుబ్బరాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి టి రామ చంద్రుడు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న స్తున్న కార్పొరేట్ విధానాల వల్ల వ్యవసాయ రంగం లో రైతులుతీవ్ర నష్టాల పాలవుతున్నారు. అమెరికా, బ్రిటన్ లాంటి దేశాలతో స్వేఛావాణిజ్య ఒప్పందాలు, ఎగుమతుల సుంకాలు పెంచడం, దిగుమతుల సుంకాలు తగ్గించడం మూలంగా దేశంలోని రైతాంగం తీవ్రంగా నష్టపోతారు. ఇప్పటికే డాక్టర్ స్వామినాథన్ కమిషనర్ సూచించిన విధంగా పంటల మద్దతు ధరలు అమలు జరగకపోవటం వల్ల రైతు లు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర లేక రైతాంగం తీవ్రంగా నష్టపోయి, అప్పుల పాలవుతున్నారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. లక్షల కోట్ల రూపాయలు కార్పొరేటు కంపెనీలరుణాలను మాఫీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ,అప్పుల భారంతో చనిపోతున్నరైతులకు ఒక పైసా కూడా రుణమాఫీ చేయడం లేదు. మన రాష్ట్రంలో రైతులకు అవసరమైన యూరియా కూడా సకాలంలో అందించలేని పరిస్థితి ప్రభుత్వాలు ఉన్నవి. బలవంతంగా రైతులకు ఉన్న భూములను సోలార్, పవర్, పరిశ్రమల పేరు లాక్కొని కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తున్నదిఅందువల్ల రైతులందరూ రాజకీయాలకు అతీతంగా ఐక్యమై మద్దతు ధరల సాధనకై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కమిటీ ఏర్పాటు చేశారు. మండల కమిటీ గౌరవాధ్యక్షులుగా ఆర్. శేషారెడ్డి, అధ్యక్షుడుగా విఎస్ . వద్ది రాజు, ప్రధాన కార్యదర్శిగా కె. శ్రీనివాసులు, ఉపాధ్యక్షు లుగా మహేశ్వర్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, సహాయ కార్యదర్శులుగా శివ కృష?, రంగారెడ్డి, చింతా మణి రజాక్, కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పాణ్యం మండల కార్యదర్శి ప్రసాద్, వడ్డెర సంఘం అఖిల భారత నాయకులు శిల్పి సుబ్బరాయుడు గారు మాట్లాడారు. మండలంలోని వివిధ గ్రామాల రైతులు ఈ మహాసభలో పాల్గొన్నారు.

# మోక్షగుండం విశ్వేశ్వరయ్య చేసిన సేవలు అపారమైనవి.



**కేసముద్రం, సెప్టెంబర్ 15 పల్లె వెలుగు** మండల కేంద్రంలోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్ లో సోమవారం ఇంజినీర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత ఇంజనీరింగ్ రంగానికి మోక్షగుండం విశ్వేశ్వరయ్య చేసిన సేవలు అపారమైనవి. ఆయన కృషి వల్లే అనేక జలవనరుల ప్రాజెక్టులు ఆవిష్కృతమయ్యాయన్నారు. దేశాన్ని సాంకేతికంగా అభివృద్ధి పథంలో నడిపించిన విశిష్ట వ్యక్తిత్వం ఆయనదని, విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని కృషి, క్రమశిక్షణ, నిబద్ధతతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విశ్వేశ్వరయ్య సేవలను స్మరించుకున్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆటోమోటివ్,ఎలక్ట్రానిక్స్ ల్యాబ్ల ప్రారంభించిన: జిసిడిఓ నాగ సువర్చల





**శిరివెళ్ళ :(పల్లె వెలుగు )** మండల కేంద్రము లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆటోమోటివ్ మరియు ఎలక్ట్రానిక్స్ ల్యాబ్లు సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్య క్రమానికి ప్రధాన అతిథులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు యన్. గోవింద రాజ మరియు జిల్లా జి సి డి ఓ నాగ సువర్చ ల ల్యాబ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గోవిందరాజు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ప్రాయోజిక జ్ఞానం, సృజనా త్మకత, మరియు నైపుణ్యాభి వృద్ధి అందించడానికి ప్రత్యేక సదుపాయాలు కల్పించ బడ్డాయి అని తెలిపారు.అలానే జి సి డి ఓ తమ ఉపన్యాసంలో మాట్లాడుతూ ఈ ల్యాబ్లు విద్యార్థుల్లో ఆవిష్కరణ, అభ్యాసం, మరియు సాంకేతిక పరిజ్ఞానం పట్ల ఆసక్తిని పెంచడమే కాకుండా భవిష్యత్తు కోసం బలమైన పునాదులు వేస్తాయి అని తెలుపారు.ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆటోమోటివ్ మరియు ఎలక్ట్రానిక్స్ వొకేషనల్ ట్రైనర్స్ విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన, అభ్యాసక సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్ఎండి ఫిరోజ్ కు ఆహ్వాన పత్రిక అందజేసిన గాంధీ చౌక్ ఉరుసు కమిటి



**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 15 . పల్లె వెలుగు** నంద్యాల గాంధీ చౌక్ లో గల హజరత్ సయ్యద్ ఇమదుద్దీన్ మహమ్మద్ బాఖర్ అల్ – రాఫాయి అహ్మది వారి ఉరుసు మహోత్సవ కార్యక్రమం సందర్భంగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ని వారి కార్యాలయం నందు ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 19వ తేదీ శుక్రవారం గంధం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అలాగే 20 వ తేదీ శనివారం ఉరుసు మహోత్సవం జరుగుతుందని అలాగే 20వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని , 21వ తేదీ ఆదివారం గొప్ప ఖావ్వలి నిర్వహించడం జరుగుతుందని వీటిని జయప్రదం చేయాలని అలాగే ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొనాలని వారికి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని అలాగే ఉరుసు మహోత్సవ కార్యక్రమం కరపత్రాలను కూడా విడుదల చేయడం జరిగిందని కమిటీ సభ్యులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్ అహ్మద్, సయ్యద్ గులాబ్ సాహెబ్ , సయ్యద్ సయ్యద్ సాహెబ్ , సయ్యద్ మబ్బుల్ సాహెబ్ , మౌళి సాహెబ్ , ఖాదర్ భాష , సయ్యద్ షా , షఫీవుల , సయ్యద్ ఉస్మాన్ , సయ్యద్ వసీం , సయ్యద్ మాలి , సయ్యద్ హసన్ , షాధిక్ , షఫీ , అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు



# సహకార సంఘం జిల్లా చైర్మన్ ను కలసి పూల బొకేను అందజేస్తున్న: సొసైటీ చైర్మన్ కొండమడుగుల శ్రీనివాస్ రెడ్డి:

**శిరివెళ్ళ:-(పల్లె వెలుగు** కర్నూలు నంద్యాల ఉమ్మడి జిల్లాల సహకార సంఘ జిల్లా చైర్మన్ విష?వర్ధన్ రెడ్డి ని నంద్యాల జిల్లా శిరివెళ్ళ సహకార సంఘ సొసైటీ చైర్మన్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి కర్నూలు పట్టణంలో కలిశారు.శిరివెళ్ళ సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మొదటిసారి జిల్లా చైర్మన్ ను కలిసి పుష్పగుచ్చం అందించి పట్టు శాలువ కప్పి సన్మానం చేశారు. అనంతరం పరిచయం చేసుకొని కార్పొరేట్ బ్యాంకులకు దీటుగా కొనసాగుతున్న సహకార సంఘం బ్యాంక్ మరియు సొసైటీల గురించి కొండమ డుగుల చర్చించారు.అనంతరం ఉమ్మడి జిల్లాల సహకార సంఘ చైర్మన్ల ఈ సమావేశంలో శిరివెళ్ళ సొసైటీ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో కొండమడు గుల శ్రీనివాసరెడ్డి మాట్లాడు తూ ఆళ్లగడ్డ శాసన సభ్యురా లు భూమా అఖిలప్రియ సారధ్యంలో సహకార సంఘ జిల్లా చైర్మన్ విష?వర్ధన్ రెడ్డి సహకారంతో సొసైటీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.సొసైటీ పరిధిలోని రైతులకు పంట రుణాలే కాకుండా పాడి పరిశ్రమ అభివృద్ధికి ఇతర ఉపాధి మార్గాలు చూపించి సొసైటీ పరిధిలోని రైతుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. సొసైటీ పరిధిలోని రైతులకు అవసరమైన వనరులను ఉపాధి అవకాశాలను పంట రుణాలను సమగ్రంగా సొసైటీ సీఈఓ లు సహకార బ్యాంక్ అధికారులతో పరిశీలించి చర్చించి ఆర్థిక అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక ద్వారా రైతుల అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తామని కొండమడుగుల శ్రీనివాసరెడ్డిఅన్నారు.



# పిహెచ్సి పరిధిలోని గ్రామాల ప్రజలకు దూర భారంతో అందని వైద్యం.

## దూర భారం తగ్గించాలంటూ జిల్లా వైద్యాధికారికి వినతి పత్రం అందజేత.




**కేసముద్రం, సెప్టెంబర్ 15(పల్లె వెలుగు :** ఇనుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల ప్రజలు చికిత్స కోసం నానా ఇబ్బందులు పడుతున్నారని, పి హెచ్ సి పరిధిలోని గ్రామాలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మధ్య దూరభారం వల్ల ప్రజలకు చికిత్స అందడంలేదని, అధికారులు ఆలోచించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల మధ్య దూర భారాన్ని తగ్గించాలని కోరుతూ సోమవారం జిల్లా వైద్యాధికారికి కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. కేసముద్రం మండలం లోని కొన్ని గ్రామాలు కల్వల, సప్పిడిగుట్ట, మహమూద్ పట్నం, తావుర్యాతండ, భూక్యారాం తండ, మున్సిపాలిటి పరిధిలో కలిసిన అమీనాపురం గ్రామాలకు పిహెచ్సికి మధ్య చాలా దూరం ఉందని, నెల్లికుదురు మండలం నుండి కేసముద్రం మండలంలో కలిసిన నారాయణపురం, పీక్లా తండ, క్యాంపుతండ లలోని ప్రజలకు ప్రాథమిక చికిత్స కోసం నెల్లికుదురు మండలానికి వెళ్లాల్సిన వస్తుందని డిఎంహెచ్ఓ కు వివరించారు. ప్రజల దూర భారాన్ని దృష్టిలో ఉంచుకొని కేసముద్రం మున్సిపాలిటి పరిధిలోని కేసముద్రం పిహెచ్సి పరిధిలోనికి మార్చి పేద ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఎంజాయ్ మెంట్ సర్వే ప్రకారం యూరియా పంపిణీ చేపట్టాలి.



**కేసముద్రం, సెప్టెంబర్ 15 పల్లె వెలుగు** నారాయణ పురం గ్రామ రైతులకు ఎంజాయ్ మెంట్ సర్వే ప్రకారం యూరియా పంపిణీ చేయాలని కోరుతూ సోమవారం అదనపు కలెక్టర్ కు నారాయణపురం గ్రామ మాజీ ఎంపీటీసి ధారావత్ రవి ఆధ్వర్యంలో జాటోత్ వెంకన్న, గుగులోతు మంగీలాల్, ధరావత్ భీమా, ధరావత్ రమేష్, గుగులోతు రాజేష్ లు కలిసి వినతిపత్రం అందజేశారు. వెంటనే స్పందించిన అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు ఫోన్ చేసి నారాయణపురం రెవిన్యూ పరిధిలో సాగులో ఉన్న రైతులకు యూరియా అందేలా చొరవ తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారని రవి తెలిపారు.

పల్లె వెలుగు

మంగళవారం 16-09 -2025

# ఆదివాసీల ఆచారాలు దెబ్బతినకుండా గుడి ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తాం.





## యుద్ధ ప్రాతిపదికన గుడి నిర్మాణం అమ్మవార్ల చరిత్ర తెలిసేలా చర్యలు తీసుకుంటాం.

## రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.

**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 15(పల్లె వెలుగు** వనదేవతలైన సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల ఆచారాలు దెబ్బ తినకుండా మేడారంలోని అమ్మవార్ల గద్దెలను సుందరంగా తీర్చిదిద్దుతామని, యుద్ధ ప్రాతిపదిక పై గుడి నిర్మాణ ఏర్పాట్లు చేసి భక్తులకు అందుబాటులో తేస్తామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కఅన్నారు. గిరిజనుల ఆచారాలు సాంప్రదాయాలు పూజార్ల అభిప్రాయం మేరకే నూతన గుడి నిర్మాణ ఏర్పాట్లు జరుగుతాయని ఆమె స్పష్టం చేశారు. సోమవారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారం లోని శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం ప్రాంగణం లో గిరిజన పూజారులు, ఆర్కిటిక్, దేవాదాయ అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. , ఎస్పీ డాక్టర్ శబరీష్ , పూజార్ల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు లతో కలిసి మంత్రి సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుందిన సమ్మక్క సారలమ్మ జాతరలో సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని, గుడి ప్రాంగణాన్ని మార్పులు చేర్పులు చేయడంలో గత కొద్ది రోజులుగా పూజారులతో సమావేశం అవుతున్నామని అన్నారు. సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు, గోవిందరాజు గోత్రాల ప్రకారం గుడి నిర్మాణ ఏర్పాట్లు జరుగుతాయని, దీనిపై గతంలోనే ముఖ్యమంత్రి సమక్షంలో సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఆ సందరరేలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంత డబ్బు ఖర్చయినా వెయ్యి సంవత్సరాలు పాటు నిలిచిపోయేలా నిర్మాణం ఏర్పాట్లు జరగాలని ఆదేశించారని, గుడి గొప్పతనం తో పాటు భక్తుల విశ్వాసం పెరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారని తెలిపారు. చిన్న గద్దెల మార్పిడి వలన అపచారం జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని ఆయా పూజారుల అభిప్రాయం మేరకే పనులతో కొనసాగుతాయని, గద్దెల ప్రాంతాన్ని 20 ఫీట్ల వెడల్పుతో 80 ఫీట్ల పొడుగుతో ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. సమ్మక్క సారలమ్మ పై అపారమైన నమ్మకం ఉన్న రేవంత్ రెడ్డి మా ప్రభుత్వం అధికారం రావడానికి పాదయాత్ర అమ్మవారి సన్నిధి నుండే ప్రారంభించారని, తల్లుల దీవెనల కోసం జాతరకు ముందు జాతర సమయంలో అమ్మవార్ల ఆశీస్సుల కోసం మేడారం రానున్నారని అన్నారు. రానున్న మేడారం మహా జాతర సందరరేగా భక్తులు అవలీలంగా తల్లులు దర్శించుకోవడానికి ఏర్పాట్లు చేయబోతున్నామని, భక్తుల విశ్వాసం దెబ్బతినకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వనదేవతల చరిత్ర 7 వందల రూపాలను పూజారులు గుర్తించి ప్రతిపాదించారని, పరిశీలించి గుడి చుట్టూ ఏర్పాటు చేయ బోతున్నామని, నూతన గుడి నిర్మాణం భక్తులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. యజ్ఞం కంటే ఎక్కువగా నిర్మాణ పనులు చేపట్టడమే కాకుండా భక్తుల విశ్వాసం పెరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందరరేగా పూజార్ల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు మాట్లాడుతూ గుడి నిర్మాణం చేస్తామని పాలకులు హామీ ఇవ్వడంతోనే తాము అనుమతి ఇస్తున్నామని, నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిర్మాణ పనులు పూర్తి చేయడానికి సహకరిస్తామని అన్నారు. నూతన గుడి నిర్మాణం ఏర్పాట్లపై పలు సంఘాల నాయకుల ఆరోపణలు చేయడం సమంజసం కాదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీవో వెంకటేష్, ఈ ఓ వీరస్వామి, గిరిజన పూజారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన కమిషనర్ ఎస్ బేబీ.



**నందికొట్కూరు సెప్టెంబర్ 15( పల్లె వెలుగు** 0ంతంతంతంతపట్టణంలోనే పగిడాల రోడ్డు రోడ్డు ఇరువైపులా ఉన్న చెత్తచెదారాలను, డ్రైనేజ్ కాలువలోనే వ్యర్థపదార్థాలను తొలగింపు కార్య క్రమాన్ని సోమవారం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ స్వఛతేపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ రోడ్డును శుభ్రం చేస్తూ మరియు రోడ్డుకి ఇరువైపులా ఉన్న గడ్డి మొక్కలను తొలగించే పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందరరేగా కమిషనర్ ఎస్ బేబీ మాట్లాడుతూ డ్రైనేజీ కాలువలలో ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను వేయరాదని, విచ్చలవిధిగా రోడ్ల వెంట చెత్తాచెదారం వేయరాదని ఆమె పట్టణ ప్రజలను కోరారు. డ్రైనేజ్ కాలువల్లో చెత్తాచెదారం వ్యర్థ పదార్థాలు వేయడం వల్ల మురుగునీరు కదలక పారుదలకు ఆటంకం ఏర్పడి దోమలు విపరీతంగా వ్యాప్తి చెందుతాయని దీంతో ప్రజలు వ్యాధుల బారిన పడతారని, ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను వేయరాదని తగు జాగ్రత్తలు పాటించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# రాష్టానికి 41,170 మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించిన కేంద్రం

## వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి



**అమరావతిచీఫ్ బ్యూరో, సెప్టెంబర్ 15:పల్లె వెలుగు** రాష్ట్రానికి 41,170 మెట్రిక్ టన్నుల యూరియా వివిధ పోర్టుల ద్వారా చేరుకోనుందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. సోమవారం కేంద్రం పలు రాష్ట్రాలకు యూరియాను కేటాయించిన సందరరేగా రాష్ట్రానికి అధిక ప్రాముఖ్యతను ఇస్తూ 41,170 మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించిందని మంత్రి అన్నారు. అందులో భాగంగా క ృష?పట్నం పోర్ట్ ద్వారా 11,605, కాకినాడ పోర్ట్ ద్వారా 18,765 , మ్యాంగళూరు పోర్ట్ ద్వారా 2700, జైగడ్ పోర్ట్ ద్వారా 8100 మెట్రిక్ టన్నుల యూరియా ఈ నెల 16 నుండి 18 వ తేదీలోపు రవాణా జరుగుతుందని వెల్లడించారు. ఈ కేటాయింపుతో రైతులకు వెసులుబాటు లభిస్తుందని , రైతులకు ఎరువుల కొరత లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని, రాష్ట్రంలో ఇప్పటికే సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి భరోసా ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ రాష్ట్రానికి అధిక మొత్తంలో యూరియాను కేటాయించేలా చర్యలు చేపడుతున్న సీఎం చంద్రబాబునాయుడు కి క ృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి అచ్చెన్న అన్నారు. వైసీపీ కావాలనే యూరియా సరఫరాపై అబద్ధాలు ప్రచారం చేస్తోందని మంత్రి తీవ్రంగా విమర్శించారు. రైతులను భయపెట్టి రాజకీయ లాభాలు పొందాలన్న ప్రయత్నం విజయవంతం కాదని ఆయన హితవు పలికారు. రైతు సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం అన్ని విధాల కట్టుబడి ఉందని ఆయన పునరుదాటించారు. వైసీపీ నేతలు రైతుల సమస్యలపై కన్నెత్తి చూడరని, నేడు తప్పుడు ప్రచారాలతో రైతాంగాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రైతులు నమ్మకం కోల్పోయిన పార్టీగా వైసీపీ మిగిలిపోయిందని, వారి నాటకాలకు రైతాంగం మోసపోరని స్పష్టం చేశారు.

# రైతులకు నష్టపరిహారం అందజేత.





## - పూజారుల అంగీకారం మేరకే గద్దెల ప్రాంతంలో మార్పిడి.
## - డీ పీ ఆర్ పూర్తి కాగానే ముఖ్యమంత్రి ముందు నిర?యం.
## - దేవుని పేరు చెప్పి రాజకీయాలు చేయవద్దు.

## రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.

**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 15 ( పల్లె వెలుగు )** గిరిజన గోత్రాలు, పూజ ఆచారాల ప్రకారం అమ్మవార్ల పూజారుల అంగీకారం పూర్తి అయిన అనంతరమే గద్దెల ప్రాంతంలో నూతన టెక్నాలజీతో పనులను ప్రారంభించడం జరుగుతుందని, పూర్తిస్థాయిలో డీ పీ ఆర్ పూర్తికాగానే ముఖ్యమంత్రి ముందు సమావేశమై పూర్తి నిర?యాలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ములుగు మండలం ఇంచర్ల గ్రామంలో ఆయిల్ పామ్ పరిశ్రమ నిర్మాణం కోసం భూములు అప్పగించిన 41 మంది కి ఇంచర్లలోని ఏకో పార్క్ వద్ద ప్రభుత్వ భూమి కేటాయిస్తూ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి పట్టాలను అందచేశారు.

**రైతులకు నష్టపరిహారం అందజేత**

ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం మండలంలోని ఇంచర్ల గ్రామ శివారులో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందజేశారు.అనంతరం విలేకరుల సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ మహా మేడారం జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా పలు గ్రామాల గుండా రోడ్డు విస్తరణ పనులు చేయడమే కాకుండా డైవర్షన్ రోడ్లను ఏర్పాటు చేయబోతున్నామని, దీనికి సంబంధించిన నివేదికలను సంబంధిత అధికారులు తయారు చేస్తున్నారని తెలిపారు. జాతర సందరరేగా రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని, గత జాతర సందరరేగా రైతులకు నష్టపరిహారం అందించడం జరిగిందని అన్నారు. గత కొద్ది రోజులుగా గిరిజన పూజారులు, దేవాదాయశాఖ అధికారులత, ఆర్కేటిలాజి అధికారుల తో పలు దాఫాలుగా సమావేశం నిర్వహించడం జరిగిందని, ఈ సందరరేలో పలు రకాల నిర?యాలు తీసుకున్నామని అన్నారు. పూర్తిస్థాయిలో డిపిఆర్ తయారు అయిన అనంతరమే పనులను వేగవంతం చేసి జాతరకు పక్షం రోజుల ముందే పనుల్లో ముగిస్తామని తెలిపారు. గిరిజన పూజారులు, భక్తుల విశ్వాసం దెబ్బ తినకుండా ఆలోచనలు చేస్తున్నామని, వెయ్యి సంవత్సరాలు నిలిచిపోయేలా మంచి నిర్మాణ పనులను పూర్తి చేస్తామని, పనులు ప్రారంభం ప్రారంభించక ముందే పలువులు పలు రకాల ఆరోపణ చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ములుగు జిల్లా ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా పర్యాటక ప్రాంతంగా తెరకెక్కిందని, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప, దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క సారలమ్మ, దట్టమైన అడవి ప్రాంతం తో పాటు పలు రకాల పర్యాటక ప్రాంతాలు పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని అన్నారు. గద్దెల ప్రాంతంలో చిన్న గద్దెలను మాత్రమే కొంత మార్పిడి చేసే అవకాశం ఉందని, గద్దెలపై రాజకీయం చేయడం మానుకోవాలని హితవు పలికారు. దేవుని దగ్గర రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారని , ప్రపంచవ్యాప్తంగా అమ్మవార్ల ప్రాముఖ్యత సంతరించుకున్నదని అన్నారు. ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసుకునే పనులను ప్రారంభించడం జరుగుతుందని, మేడారం ప్రాంతంలో 30 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ను కోరారు. ములుగు జిల్లా అభివృద్ధి కోసం తనవంతు క ృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ కోసం భూములు ఇచ్చిన రైతులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని, ఫ్యాక్టరీ ఏర్పాటుతో పాటు ఇంటిగ్రేటెడ్ పాఠశాల, అటవీ శాఖ వారు ఏకో పార్కును ఏర్పాటు చేయడంతో ఇక్కడి ప్రాంతం రానున్న రోజులలో అందనంత అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, ఇంచర్ల గ్రామంలో ఆయిల్ పామ్ పరిశ్రమ నిర్మాణం కోసం భూములు అప్పగించిన 41 మంది రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సురక్షిత ప్రాంతాల్లోనే ఇందిర ఇండ్ల నిర్మించుకోవాలి.

## విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు.

## రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.

**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 15(పల్లె వెలుగు )** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదల కోసం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను విడతల వారీగా అర్హులందరికీ మంజూరు చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునే లబ్ధిదారులు సురక్షిత ప్రాంతాల్లోనే నిర్మించుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం గోవిందరావుపేట మండలం మొట్లగూడెం, ఎస్.ఎస్.తాడ్వాయి మండలం వెంగలపూర్ గ్రామంలో పలు గ్రామాలకు చెందిన అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులకు నిర్మాణ పట్టాలను జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్. తో కలిసి అందజేశారు. ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని లక్ష్యంతో రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలు చేపట్టిందని, మొదటి దఫలో చేపట్టిన ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలు పూర్తి కావస్తున్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ప్రతి ఒక్క లబ్ధిదారుడు నిరీ?త సమయంలో ఇండ్లను నిర్మించుకోవాలని, నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడానికి ముందు రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల మహిళలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం చేయడానికి ముందుకు వచ్చిందని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు రాని అర్హులైన లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని, దశలవారీగా ఇండ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ జిల్లాలో పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యం లో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్నాయని అన్నారు. జిల్లాలో ఇప్పటికే బేస్మెంట్ లెవల్ కు చేరిన ఇండ్లకు సంబంధించి సొమ్ము ఖాతాలో జమ చేసామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో డి పి ఓ దేవ్ రాజ్, ఎం పి డి ఓ లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సనాతన ధర్మం కోసం..

## భగవద్గీత పై దేశవ్యాప్త ప్రచారం ఏడవసారి పాదయాత్ర చేపట్టిన ఇస్కాన్ బృందం

## సనాతన ధర్మంపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకే పాదయాత్ర

**ఆళ్లగడ్డ ప్రతి నిధి సెప్టెంబర్ 15 పల్లె వెలుగు** ^సనాతన వేదిక ధర్మంపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ఇస్కాన్ చేపట్టిన పాదయాత్ర సోమవారం అహోబిలం చేరుకున్నది. సనాతన ధర్మం కోసం ఎద్దుల బండితో చేపడుతున్న పాదయాత్ర ఇప్పటికే ఆరుసార్లు పూర్తికాగా, ప్రస్తుతం ఏడవ సారి దేశవ్యాప్తంగా కొనసాగుతోంది. ఈ సందరరేగా అహోబిలం ఇస్కాన్ ప్రతినిధి చంద్ర కేశవ దాస్ పలు ఆసక్తికరమైన విషయాలు చెప్పడం జరిగింది. సనాతన హిందూ ధర్మం ఎంతో గొప్పదని దాన్ని కాపాడాలి అంటే ప్రజల్లో చైతన్యం చేస్తూ తాము ఈ పాదయాత్రకు శ్రీకారం చుట్టామని చెప్పారు. కేదార్నాథ్, బద్రీనాథ్, ద్వారక, పూరి, శ్రీ కూర్మం క్షేత్రాలను తిరగడం జరిగిందని అన్నారు. అక్కడి నుండి మంగళగిరి, గుంటూరు, మార్కాపురం, గిద్దలూరు మీదుగా నంద్యాల, రుద్రవరం మీదుగా అహోబిలం క్షేత్రం చేరుకోవడం జరిగిందని అన్నారు. పుణ్యక్షేత్రాలను సందర్శిస్తూ ప్రతి గ్రామములో ప్రజలతో మమేకమై హిందూ సంస్కృతి గురించి తెలియజేయడం జరిగిందన్నారు. అహోబిలం తర్వాత తిరుపతి ,రామేశ్వరం వరకు పాదయాత్ర కొనసాగుతుందని అన్నారు. ప్రతిరోజు ఎద్దుల బండి తోపాటు 10 కిలోమీటర్లు యాత్ర సాగుతుందన్నారు.



1964 లో తొలిసారి ద్వారకలో మొదలైన యాత్ర ఆరుసార్లు పూర్తి చేసుకోవడం జరిగిం దన్నారు. ఏడవ యాత్ర 2021 లో ప్రారంభించామన్నారు. ఇస్కాన్ ప్రతినిధులు మహారాష్ట్రకు చెందిన ఆచార్య దాస్, మోహన గోపాల్, భద్ర బలరామదాస్ ఆంధ్రప్రదేశ్ కు చెందిన అమలవి మైదాస్ తదితరులు సనాతన ధర్మంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అంతకు ముందు అహోబిలంలోని ఇస్కాన్ టెంపుల్ లో ఇస్కాన్ బ ృందం వారు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com